WWW.ninadam.co.in
# నినాదం
తెలుగు దినపత్రిక

ఆదివారం మే 4, 2025 | సంపుటి - 21 | సంచిక 227 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

నిర్ణీత సమయంలో అభివృద్ధి
## పనులు పూర్తి చేయాలి

- రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు
- పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలి
- ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి
- జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి
- అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల, ఎంపీ



వివరాలు 11లో..

# నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి

- పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం
- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

గృహ నిర్మాణ శాఖకు మంచి పేరు తేవాలని ఇంజినీర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎక్కడ తప్పు జరగకుండా చూసే బాధ్యత ఇంజినీర్లదే అన్నారు. న్యాక్‌లో 390 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతి పొందిన వారికి మంత్రి ఆర్డర్ కాపీలు అందజేసి మాట్లాడారు. తప్పు జరిగిందని చెబితే చాలు.. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. టోల్‌ఫ్రీ నెంబర్ ఇస్తాం.. దానికి ఫోన్ చేసి వివరాలు చెప్పవచ్చు. నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.. దీనిలో మరో మాట లేదు.



**హైదరాబాద్, (నినాదం):**
పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్దిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడిరచారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్‌లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు– అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ –2లో పని చేస్తున్న10 మంది సబ్ ▸▸తరువాయి2లో

## ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్



- రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హనుమకొండ,(నినాదం):**
ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ ▸▸తరువాయి2లో

## రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

- తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి
- రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, (నినాదం):**
రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ▸▸తరువాయి2లో



# ఉగ్రవాదుల్ని వదిలిపెట్టం



### మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోసారి ఘాటు హెచ్చరికలు చేసిన మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం

*ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు.*



**న్యూఢిల్లీ, (నినాదం):**
మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోడీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్య క్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యా రు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొ న్నారు. ఈసందర్భంగా పహ ల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలి పారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక



వివరాలు 2లో..

**హైదరాబాద్, (నినాదం):**
తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నా యి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది.

## 42సార్లు ఢిల్లీ వెళ్లినా ఏం లాభం



- ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది
- సిఎం రేవంత్‌పై మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు

2

ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు.

## ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

వరుసగా రెండోసారి ఎన్నిక...మోడీ అభినందన



2లో..

## మోడీతో కాశ్మీర్ సిఎం ఒమర్ భేటీ



## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

- సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
- హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి



2

హామీలను విస్మరించిన
## కాంగ్రెస్ ప్రభుత్వం

- కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం
- మండిపడ్డ ఎంపి డికె అరుణ



**మహబూబ్‌నగర్, (నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే ▸▸తరువాయి2లో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో చెరువును తలపిస్తున్న వరిధాన్యం కొనుగోలు కేంద్రం

## కేంద్రాలు ప్రారంభం
# కాంటాలు ఆలస్యం
### వడ్ల కొనుగోళ్లపై ముందుచూపేదీ....?

- ధాన్యం రాశులు వర్షార్పణం
- అకాల వర్షాలతో అన్నదాత ఆగమాగం
- సెంటర్ల నిబంధనలపై అవగాహనేది ?

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో అధికారులకు ముందుచూపులేమి కొట్టచ్చినట్లుగా కన్పిస్తోంది. కొనుగోలు కేంద్రాల నిర్వహనలో అమలు చేయాల్సిన నిబందనలపై రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నా రు. కేంద్రాలు ప్రారంభించిన అధికారులు తేమశాతం పేరుతో నెలల తరబడి కేంద్రాలను నడిపిస్తుండటంతో అనేక సమస్యలు తలెత్తుతున్నా యి. అకాల వర్షాలతో ప్రతి ఏటా కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దవుతున్నా మరో సీజన్లో అలాంటి నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవడంపై అధికారులు శ్రద్ధ చూపడంలేదు. దీంతో రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడాల్సి వస్తోంది. ▸▸తరువాయి2లో



ప్రతి సీజన్ లో తడుస్తున్న ధాన్యం...

ఖరీఫ్, రబీ సీజన్లలో పంట చేతికందే సమయంలో ఆయా గ్రామాల్లో పీఏసీఎస్, డీసీఎంఎస్, ఐకేపీల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో కొనుగోలు కేంద్రాలు

అమరావతి పునర్నిర్మాణం
## ఓ పెద్ద మైలురాయి

- రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు
- ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు
- మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి

**విజయవాడ, (నినాదం):**
ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో



వివరాలు 2లో..

అమరావతి నిర్మాణం
## బాధ్యత కేంద్రానిదే

- ఐదేళ్లుగా ఎందుకు ఆలస్యం చేశారో మోడీ చెప్పాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్



**తిరుపతి, (నినాదం):**
గత ఐదు సంవత్సరాలుగా అమరావతి పనులు ఆగిపోయినందుకు ప్రధాని నరేంద్ర మోడీయే బాధ్యత వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ ▸▸తరువాయి2లో




## జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు



2

- హంతకుడు ప్రసన్నకుమార్ మిశ్రా అరెస్ట్
- డబ్బుకోసమే హత్యచేసినట్లు సిపి వెల్లడి

**విశాఖపట్టణం, (నినాదం):**
విశాఖలో కలకలం రేపిన దువ్వాడ జంట హత్యల కేసును పోలీసులు ఛేదించారు.. దువ్వాడ పీఎస్ పరిధిలో జరిగిన వృద్ధ దంపతుల డబుల్ మర్డర్ కేసులో నిందితుడ్ని అరెస్ట్ చేశారు. అప్పు తీర్చాలని అడిగినందుకు యోగేంద్ర బాబు, లక్ష్మీల హత్య చేసినట్లు విచారణలో తేల్చారు ఆర్థిక లావాదేవీలతో పాటు వివాహేతర సంబంధం కూడా కారణమని గుర్తించారు. నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రా.. హత్యకుగురైన లక్ష్మీతో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నట్లు తెలిపారు.

## అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ



- ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- ఎపి అభివృద్దిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం

**అమరావతి (నినాదం):**
ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, ▸▸తరువాయి2లో

# కేంద్రాలు ప్రారంభం.. కాంటాలు ఆలస్యం

ఏర్పాటు చేసిన సమయం శీతాకాలం కావడంతో ధాన్యంలో తేమశాతం తగ్గే అవకాశాలు తక్కువగానే ఉంటాయి. అలాగే రబీ సీజన్లో అకాల వర్షాలు వస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో రెండు సీజన్లలో తేమశాతం రాకపోవడంతో కొనుగోళ్లు మందకొండిగా సాగి అకా ల వర్షాలకు దాన్యం రాశులు తడిసి ముద్దవుతున్నాయి.

**కేంద్రాలకు ముందుగానే ధాన్యం...**

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకముందే రైతులు తమ ధాన్యం కేంద్రాలకు తీసుకువస్తున్నారు. గతంలో పంటను కల్లాల్లో ఆరబోసుకుని కేంద్రాలు ప్రారంభమైన తర్వాత తీసుకువచ్చేవారు. కానీ ప్రస్తుతం మిషన్ల ద్వారా పంటను కోసిన వెనువెంటనే నేరుగా కేంద్రాలకే ధాన్యం తరలించి అక్కడే ఆరబోసుకుంటున్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో కేంద్రాలు ప్రారం భం కాకముందే పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలతో నిండిపోతున్నాయి. ఈ క్రమంలో అకాల వర్షాలు కురిస్తే దాన్యం రాశులు తడిసి ముద్దవుతున్నాయి.

**తేమశాతం వచ్చిన తర్వాతనే...**

కేంద్రాల నిబంధనల ప్రకారం రైతులు తమ పంటకు తేమశాతం వచ్చిన తర్వాతనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి. పంట చేతికచ్చిన తర్వాత కల్లాలు, ఇంటి ఆవరణలో ధాన్యం ఆరబోసుకుని తేమశాతం తగ్గిన తర్వాత కేంద్రాలకు తీసుకు వస్తే కేంద్రాల వద్ద నిర్వాహకులు రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి తేమశాతం తీసుకుని లోనికి అనుమతి ఇవ్వాలి. కానీ అలా జరుగకుండా ఎవరి అనుమతి లేకుండానే నేరుగా కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ఆరబోసుకుంటున్నారు.

**అవగాహన లోపంతో అనర్థాలు...**

కేంద్రాలకు ధాన్యం ఎలా తీసుకురావాలన్న విషయంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించడంలో విఫలం అవుతున్నారనే చెప్పవచ్చు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా అకాల వర్షాల తో కేంద్రాల్లో తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ఆందోళనలు చేస్తే తప్పని సరి పరిస్థితుల్లో కొనుగోలు చేసి ప్రభుత్వానికి నష్టం తెస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి కొంచెం కఠినంగా అధికారులు వ్యవహరిస్తే కేంద్రాల్లో ధాన్యం తడిసి నష్టం జరిగే అవకాశాలు తక్కువనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

**కాంటాలు పెట్టడంతో ఆలస్యం...**

యాసంగి సీజన్ ప్రారంభం కాగానే అధికారులు శరవేగంగా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. కేంద్రాలు ప్రారంభించి నాలుగు ఐదు రోజులు గడిచినా కాంటాలు పెట్టడంతో ఆలస్యం జరుగుతోంది. ఇప్పటికే అనేక గ్రామాల్లో మాయిశ్చర్ పేరుతో ఆలస్యం చేస్తున్నారు. తూకం వేయకపోవడంతో రోజుల తరబడి రైతులకు కేంద్రాల్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోంది. 17 తేమశాతం వస్తేనే ధాన్యం



కొనుగోలు చేయాలని ఆదేశాలు ఉండటంతో కేంద్రాలకు తీసుకువచ్చిన ఏ ధాన్యం తేమశాతం రాకపోవడంతో కాంటాలు ఆలస్యం అవుతున్నాయని నిర్వాహకులు చెబుతున్నారు.

**టార్పాలిన్ల కొరతతో...**

అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ప్రభుత్వం టార్పాలిన్ కవర్లు అందిస్తుంది. ఒక్కో కేంద్రానికి కొంతమేర మాత్రమే టార్పాలిన్ కవర్లు అందిస్తుంది. అయితే అనేక కేంద్రాల్లో అంచనాకు మించి ధాన్యం నిల్వలు చేస్తున్నారు. దీంతో అకాల వర్షాలు కురియడంతో ప్రతి రైతుకు టార్పిలిన్ కవర్లు అందక తడిసి ముద్దయిపోతున్నాయి. ప్రభుత్వం కొంతమేర టార్పాలిన్ అందించడం అవి రైతులు అందరికి పంపిణీ చేయడం కూడా అధికారులకు తలనొప్పిగా మారుతోందని చెప్పకనే చెప్పవచ్చు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

**హైదరాబాద్, (నినాదం):** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌర సరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధన వంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి

రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్దశ

రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి..

మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడిరచారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ- సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిరదని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండిరచారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు.

సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రం తో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండిరగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరం దించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండిరచారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

# 42సార్లు ఢిల్లీవెళ్లినా ఏం లాభం

**హైదరాబాద్, (నినాదం):** సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండిరగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీశ్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు-ందని హరీశ్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రాని్‌కి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీశ్‌రావు కోరారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తు చేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటు-ంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటు-గా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడిరచారు.

# విశాఖ జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు

ఈ కేసుకు సంబంధించి విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి విస్తు పోయే నిజాలు వెల్లడిరచారు.. ఈ కేసులో అంతర్జాతీయ స్థాయిలో నేరాలకు పాల్పడ్డ వ్యక్తి నిందితుడిగా గుర్తించాం అన్నారు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణమని తేల్చిన పోలీసులు... నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రాకు యోగి బాబు దంపతులతో కొన్ని ఏళ్లుగా పరిచయం.. మిశ్రా భార్యకు లక్ష్మితో స్నేహం ఉండేది.. అయితే, కోవిడ్ సమయంలో మిశ్రా భార్య మృతి చెందడంతో.. అనంతరం లక్ష్మితో సన్నిహితంగా మెలిగాడు మిశ్రా.. నిందితుడు ఒడిశా రాష్ట్రం పూరీకి చెందినవాడిగా గుర్తించారు.. 2012లో దుబాయిలో ఓ జ్యువెలరీ షాప్ లో పని చేస్తూ దొంగతనం చేస్తూ పట్టుబడ్డ మిశ్రా.. 5 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించి.. ఇండియాకు తిరిగి వచ్చాడు.. అయితే, అప్పులు పెరిగిపోవడంతో.. ఐదు లక్షల రూపాయల అప్పు తీర్చటానికి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు నిందితుడు.. లక్ష్మి మృతదేహం నుండి 4.5 తులాల బంగార ఆభరణాలు, స్కూటీ- దొంగలించాడు.. దొంగలించిన సొత్తును పూరీలో అమ్మి సొమ్ము చేసుకున్నాడని.. నిందితుడు వద్ద నుండి నాలుగు లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని.. ఈ కేసు ఛేదించటానికి 10 బృందాలు నియమించినట్టు విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడిరచారు..

## అమరావతి నిర్మాణం
# బాధ్యత కేంద్రానిదే

చేశారు.. పనులు ఆగిపోవడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతి రీలాంచ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పది సంవత్సరాలకు రాజధాని నిర్మాణానికి పునాదిరాయి వేశారు.. అయితే, దేశంలో కొత్త రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాల్సింది.. అలా ఇవ్వకుండా అప్పు ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.. అమరావతి పునఃనిర్మాణం సభలో ప్రధాని మోడీ ప్రత్యేక హోదా మాట ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు నారాయణ.. మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందన్నారు నారాయణ.. 2029 కల్లా కుల గణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.. రాష్ట్రంలో కోడికత్తి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు అలానే ఉన్నాయి.. ఆ కేసులను కూడి నిగ్గు తేల్చాలి అని సూచించారు. ఏపీ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియాకి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తులిపారు.

## అమరావతి పునర్నిర్మాణం
# ఓ పెద్ద మైలురాయి

మీడి యాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్షియాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాల కులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటికైనా గుర్తించాలని సూచించారు.. ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు.. గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు.. అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ-కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్- విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిరదని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు-, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.

# తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటనచేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్త నున్నట్లుపేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్త గూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండిరచిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర్ణణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

# ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్

సిడ్నీ: ఆస్ట్రే(లి)యా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ వరుసగా రెండోసారి విజయం సాధించారు. ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు (76) దాటేసింది. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో ఆల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదల వంటి సమస్యలే ప్రధాన అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. ఆల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు- ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రే(లి)యన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని తన విజయ ప్రసంగంలో ఆల్బనీస్ తెలిపారు. వరుసగా రెండోసారి ఎన్నికైన ఆల్బనీస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అఖండ విజయం సాధించి ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి ఎన్నికైనందుకు అభినందనలు. ఈ తీర్పు మీ నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని సూచిస్తోందన్నారు. ఇండో- పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వం కోసం మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేలా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# ఉగ్రవాదుల్ని వదిలిపెట్టం

ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్ర్య కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

# మోడీతో కాశ్మీర్ సిఎం ఒమర్ భేటీ

జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా శనివారం ఢల్లీలో ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. పహల్గామ్ ఉగ్రవాద ఘటన జరిగిన తర్వాత ఈ సమావేశం జరగడం ఆసక్తికరంగా మారింది. ఉగ్రదాడిపై ఇరువురు నేతలు చర్చించినట్లు- అధికారులు తెలిపారు. ప్రధాని మోదీ నివాసంలో దాదాపు 30 నిమిషాల పాటు భేటీ కొనసాగింది. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తొలిసారిగా ఇరువురు నేతలు కలుసుకున్నారు. భారత్, పాకిస్తాన్‌పై దాడి చేస్తుందని, పీఓకేని స్వాధీనం చేసుకుంటు-ందనే ఊహాగానాల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యతన ఏర్పడిరది. ఇటీవల, జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లోని బైసరన్ లోయలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించారు. పాకిస్తాన్‌కి చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థకు అనుబంధంగా ఉన్న 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి బాధ్యత ప్రకటించింది. ఈ దాడిలో పాకిస్తాన్ ఆర్మీ, ఐఎస్ఐ ప్రమేయం ఉన్నట్లు- స్పష్టంగా తెలుస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడిరది.

Union Bank of India
కొండమల్లేపల్లి బ్రాంచ్ (SOL ID: 21411) - మహబూబ్‌నగర్ రీజియన్,
మొబైల్ నెం. 9494675667;
ఇ-మెయిల్ ఐడి: ubin0821411@unionbankofindia.bank

Ref: 21411/SARFAESIA/POSSESSION NOTICE/901377092-2/2025-26 Date: 28.04.2025

**స్వాధీనతా ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1))
(స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (రెండవ) యాక్ట్, 2002 (చట్టం నెం. 2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొండమల్లేపల్లి బ్రాంచ్, (SOL ID-21411)** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది: 03.02.2025** ప్రకారము **రుణగ్రహీత/లు/దరఖాస్తుదారు: మెస్సర్స్ తిరుమల ట్రేడర్స్** ప్రతినిధిగా **దాని ప్రొప్రైటర్ శ్రీమతి దొడ్డి నాగ ప్రసన్న భర్త దొడ్డి రమేష్,** చిరునామా-1: ఇం.నెం. 2-15,1,2,3, సాగర్ రోడ్డు, కొండమల్లేపల్లి, నల్గొండ జిల్లా, తెలంగాణ-508247, చిరునామా-2: ఇం.నెం. 18-54, గాంధీనగర్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9948489429 & 9063894471, ఇ-మెయిల్: NAGAPRASANNADODDI@GMAIL.COM, **ప్రొప్రైటర్: శ్రీమతి దొడ్డి నాగ ప్రసన్న భర్త దొడ్డి రమేష్,** చిరునామా-1: ఇం.నెం. 2-15,1,2,3, సాగర్ రోడ్డు, కొండమల్లేపల్లి, నల్గొండ జిల్లా, తెలంగాణ-508247, చిరునామా-2: ఇం.నెం. 18-54, గాంధీనగర్, దేవరకొండ, నల్గొండ జిల్లా, తెలంగాణ-508248, మొబైల్ నెం. 9948489429 & 9063894471, ఇ-మెయిల్: NAGAPRASANNADODDI@GMAIL.COM వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 30,23,431/- (రూపాయలు ముప్పై లక్షల ఇరవై మూడు వేల నాలుగు వందల ముప్పై ఒక్కటి మాత్రమే)** + వడ్డీ + ఇప్పటి వరకు ఉన్న ఇతర చార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **28 ఏప్రిల్, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొండమల్లేపల్లి బ్రాంచ్ (SOL ID-21411)** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 30,23,431/- (రూపాయలు ముప్పై లక్షల ఇరవై మూడు వేల నాలుగు వందల ముప్పై ఒక్కటి మాత్రమే)** + వడ్డీ + ఇప్పటి వరకు ఉన్న ఇతర చార్జీల క్రింద వర్తించును. రుణగ్రహీత సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యత కొరకు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**ఆస్తి యొక్క షెడ్యూల్**
**శ్రీమతి దొడ్డి నాగ ప్రసన్న భర్త దొడ్డి రమేష్** కు చెందియుండి తెలంగాణ రాష్ట్రం-508243, నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి గ్రా॥, నాగార్జునసాగర్ రోడ్డు వద్ద సర్వే నెం. 66, బ్లాక్ నెం. 2లో 73.33 చ॥గ॥లు లేదా 61.32 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 8 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 7, **పడమర:** ప్లాట్ నెం. 9, **ఉత్తరం:** 18'-0" అడుగుల ఇంటర్నల్ రోడ్డు, **దక్షిణం:** కొండమల్లేపల్లి నుండి నాగార్జున సాగర్ పిడబ్ల్యుడి రోడ్డు.

తేది: 28.04.2025 — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: కొండమల్లేపల్లి — కొండమల్లేపల్లి బ్రాంచ్ (SOL ID: 21411), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



## ముఖ్యమంత్రి సహాయ నిధి.. పేదల ఆరోగ్య పెన్నిధి

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ముఖ్య మంత్రి సహాయ నిధి పేదల ఆరోగ్య భరోసాకు పెన్నిధిగా ఉంటుందని, ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక భద్రతనిస్తోందని, ఆపదలో భరోసానిస్తోందని సీఎం సహాయనిధి అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శనివారం వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కూకట్‌పల్లి మండలం పరిధిలోని వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ , కూకట్‌పల్లి (పార్ట్) డివిజన్ల పరిధిలోని పలువురికి కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన 71 మంది లబ్దిదారులకు 71,08,236 (డెబ్బై ఒక లక్ష ఎనిమిది వేల రెండు వందల ముప్పై ఆరు రూపాయలు) ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 71 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు అందజేయడం చాలా సంతోష కరమైన విషయం అని అన్నారు. పేద సంక్షేమ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి, పేదింటి ఆడ బిడ్డకు పెద్ద అన్న లాగా నిలుస్తారని కొనియాడారు. నిరుపేదల ఆడ బిడ్డల పెళ్లికి దేశంలో ఎక్కడా లేని విధంగా, మానవతా దృక్పథంతో కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం ప్రవేశపెట్టడం జరిగినదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదింటి వారి ఇండ్లలో సంతోషంతో ఆడ పిల్లల పెండ్లి జరగాలని సదుద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, నాయకులు సంజీవ రెడ్డి, ప్రసాద్, దొడ్ల రామకృష్ణ గౌడ్, శ్రీధర్ రెడ్డి, అష్రఫ్, బాలనర్సయ్య, అక్కిరెడ్డి, నిఖిల్, లబ్ధిదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

SBI
**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్ (కోడ్-05172))
2వ అంతస్తు, టిఎస్ఆర్‌టిసి కమ్యూటర్ అమినిటీ సెంటర్, బస్ టెర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095, టి.ఎస్., ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

**స్వాధీనతా ప్రకటన** రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)
SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద ఆస్తి స్వాధీనతకు సంబంధించి ప్రకటన ప్రచురణ

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, బకాయి మొత్తంను సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరుతూ ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.
సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 9తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు ఒక్కొక్క ఖాతాకు ఎదురుగా తెలిపిన తేదీన స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒకవేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెందవలిసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| ఖాతా పేరు/ రుణగ్రహీత & హామీదారుల పేరు & చిరునామా | తనఖా పెట్టిన/చార్జ్ యందున్న ఆస్తి వివరణ | డిమాండ్ నోటీస్ తేది | స్వాధీనత తేది | రావల్సిన బకాయి మొత్తం |
|---|---|---|---|---|
| శ్రీ సిద్దగాని తరుణ్ కుమార్ గౌడ్ తండ్రి శ్రీ ప్రకాష్ గౌడ్ ఇం.నెం. 1-9-18/5, రామ్ నగర్, ఇండియన్ బ్యాంక్ దగ్గర, హైదరాబాద్ - 505 481. మరియు ఇం.నెం. 2-2-18/41/ఎ/6, ప్లాట్ నెం. బి39, ఆహోబిల్‌మత్ ఆలయం దగ్గర, డి డి కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్ - 500 013 | సబ్ రిజిస్ట్రార్ చిక్కడపల్లి వద్ద నమోదైన రెక్టిఫికేషన్ డీడ్ నెం. 3389/2018 తేది: 23.07.2018 ప్రకారం మరియు గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2317/2018 ప్రకారం శ్రీ సి.తరుణ్ కుమార్ గౌడ్ తండ్రి సి. ప్రకాష్ గౌడ్‌కు చెంది ఉండి తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జమిస్తాన్‌పూర్, రాంనగర్‌లో ఉన్న సర్వే నెం. 137లో, 200 చ.గ.లు లేదా 167.20 చ.మీ.లలోని 80.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు 1800 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో మొదటి అంతస్తు మరియు 1800 చ.అ.ల కట్టుబడి ప్రదేశముతో రెండవ అంతస్తు కలిగిన మున్సిపల్ నంబర్ 1-9-18/5, (పిటిఐఎన్: 1090141900) గల మొదటి అంతస్తు & రెండవ అంతస్తుతో కూడిన ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: అడిక్‌మెట్‌కు వెళ్లే రహదారి, దక్షిణం: శ్రీ ఆరోగ్యం యొక్క ఇం.నెం. 1-9-18/6/2, తూర్పు: ఇం. నెం. 1-9-18/6/1, పశ్చిమం: పోరుగువారి భూమి. | 18-01-2025 | 03-05-2025 | రూ. 65,41,240 (రూపాయలు అరవై ఐదు లక్షల నలభై ఒక్క వేల రెండు వందల నలభై మాత్రమే) |

తేది: 03-05-2025, ప్రదేశం: హైదరాబాద్, — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-1, హైదరాబాద్

## వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



**మల్లాపూర్, మే 03 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం వేసవి శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కొత్త దారాజ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జకుపుల సుధాకర్ అన్నారు. పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, రోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు గొప్ప లక్ష్యాన్ని ఏర్పచుకోవాలని, క్రీడలు, నీతి కథలు, చదువు ప్రాముఖ్యత తెలుసుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను సమ్మర్ క్యాంపులను పంపాలని కోరారు.

## ఉత్తమ విద్యార్థులకు నగదు బహూకరణ

- విద్యార్థులను ఘనంగా సన్మానించిన
- కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు



**మల్లాపూర్, మే 03 (నినాదం న్యూస్):** ఇటీవల వెలువడిన 10వ తరగతి ఫలితాల్లో మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సంతోష్ (551 మార్కులు), లాస్య శ్రీ (532 మార్కులు) విద్యార్థులను కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఘనంగా సన్మానించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన యూత్ కార్యదర్శి సుద్దు అమృత సురేందర్, ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి విద్యార్థులకు బహుమతిగా నగదు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని తమ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. రానున్న కాలంలో ఉన్నత విద్య ఉత్తమ ఫలితాలు సాధించుటకు క్రమశిక్షణతో లక్ష్యాల వైపు ప్రయాణించాలని సూచించారు. సిర్పూర్, మొగిలిపేట, కొత్త దాం రాజ్ పల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, లక్ష్మన్న, శ్రీనివాస్, నత్తి రాము, ఉపాధ్యాయులు జగదీశ్వర్, పురుషోత్తం, మధు, ఉదయ కుమార్,శిరీష, శేఖర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బీజేపీ ది అప్రజాస్వామిక పాలన

- స్థానిక సంస్థలను బలహీనపరుస్తున్నది
- జై బాపు జై భీమ్ జై సంవిధాన్ యాత్రలో ఎమ్మెల్యే శ్రీగణేష్




**మేడ్చల్ మల్కాజిగిరి, మే3 (నినాదం న్యూస్):** బిజెపి రాజ్యాంగ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు నిరసనగా కంటోన్మెంట్ లోని వార్డు 2, రసూల్ పుర లో కాంగ్రెస్ నాయకులు చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. రసూల్ పుర గాంధీ విగ్రహం నుంచి మొదలై కంగల్ చౌరస్తా, జగదీష్ నగర్ కాలనీ, నారాయణ జోపిడి, ఇందిరమ్మ నగర్, బీరప్ప టెంపుల్, అర్జున్ నగర్ మీదుగా అన్నా నగర్ అంబేద్కర్ విగ్రహం వరకూ యాత్ర కొనసాగింది. బిజెపి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని స్థానిక సంస్థలను బలహీనపరుస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. కంటోన్మెంట్ బోర్డ్ ఎన్నికలు ప్రతి ఐదేళ్లకోసారి జరగాల్సి ఉన్నా, కేంద్రం ఎన్నికలు జరపకుండా నామినేటెడ్ మెంబర్స్ తో అప్రజాస్వామికంగా పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్ల క్రితం 2015 లో చివరిసారిగా కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరిగాయని 2020లో మళ్లీ కంటోన్మెంట్ ఎన్నికలు జరగాల్సివున్నా, ఐదేళ్లు గడిచిపోయినా ఇంకా ఎన్నికలు జరపలేదని ప్రజాప్రతినిధులు లేక ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి తమ తరపున ప్రతినిధులు లేక ఇబ్బంది పడుతున్నారని, ప్రజల సమస్యల గురించి ఆలోచించే నాయకుడు లేక అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ పాదయాత్ర ద్వారా బిజెపి అనుసరిస్తున్న విధానాలను బస్తీలలో ప్రజలకు వివరిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఒప్పందాలు లేకుండా చర్చ జరగాలి

- ప్రతి ఒక్కరికి జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది
- శాంతి చర్చల కమిటీ చైర్మన్ జస్టిస్ చంద్రకుమార్





**జమ్మికుంట, మే3 (నినాదం న్యూస్) :** హింస ద్వారా శాంతి స్థాపన జరగదని, రాజీ మార్గము ద్వారా శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పాలని శాంతి చర్చల కమిటీ చైర్మన్ విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శనివారం జమ్మికుంట పట్టణంలో కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల మధ్య శాంతి చర్చల ఆవశ్యకతపై మానవ హక్కుల వేదిక రాష్ట్ర బాధ్యులు డాక్టర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన శాంతి చర్చల కమిటీ చైర్మన్ విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 ద్వారా ప్రతి ఒక్కరికి జీవించే హక్కును కల్పించడం జరిగిందని, అలాంటి హక్కు నేడు ఆదివాసీ ప్రాంతాలలో ఉన్నవారికి ఉపయోగపడడం లేదని అన్నారు. స్వాతంత్రం వచ్చిన అనంతరం రాజ్యాంగ లక్ష్యాలను ప్రతి ఒక్కరు ఏ మేరకు సాధించారో తెలుసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు ల మధ్య శాంతి చర్చలు జరిగి ఆదివాసి ప్రాంతాలలో శాంతి నెలకొల్పాలని, ఇరు వర్గాల మధ్య యుద్ధ వాతావరణం నివారింపబడాలని కోరారు. ఒక సమస్యను రాజకీయంగా, శాంతియుత మార్గంలో పరిష్కరించు కోవడంలో ఎప్పుడైనా ఎప్పుడైనా ఒక గొప్ప ఆదర్శం అన్నారు. ఆ బాధ్యత రాజ్యాంగానికి లోబడి పాలించవలసిన ప్రభుత్వాలపై ఎక్కువగా ఉంటుందని వెల్లడించారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన నాయకులు ప్రతి ఒక్కరికి జీవించే హక్కు కల్పిస్తామని రాజ్యాంగంలో ఉన్నప్పుడు వారికి ఎందుకు ఆ హక్కును కల్పించడం లేదని ప్రశ్నించారు. పాలకులలో నిజాయితీ లోపించిం దని, ప్రభుత్వాలు నడిపేది కేవలం పాలకులకు కాంట్రాక్టర్లకు డబ్బుల సంపాదన కోసమే జరుగుతుందని ధ్వజమెత్తారు. మావోయిస్టులు గత నెల రోజుల క్రితం శాంతి చర్చల కోసం ఒప్పందం కుదిరించుకున్నప్పటికీ పాలిస్తున్న ప్రభుత్వం మాత్రం వారిని పూర్తిగా నిర్మూలించేందుకు పన్నాగాలు పన్నుతుందని అది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. మావోయిస్టులకు పోలీసులకు జరుగుతున్న రణరంగంలో అమాయకులైన గిరిజనులు, ఆదివాసీలు, దళిత బిడ్డలు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులకు శాంతి చర్చల గురించి లేఖలు రాయడం జరిగిందని ఇప్పటివరకు వారి వద్ద నుండి ఎలాంటి సమాచారం అందలేదన్నా రు. భూమి మీద పుట్టిన ప్రతి వ్యక్తి జీవించి ఉండాలని లక్ష్యంతో పాలకులు పనిచేయవలసిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు జరుపుతూ ఈ హింసాయుత ఘర్షణ వాతావరణానికి రాజకీయంగా తెరవేయాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల మధ్య శాంతి చర్చల ఆవశ్యకతపై ప్రతి గ్రామంలో, ప్రతి జిల్లాలో, ప్రతి చోట అవగాహన సదస్సును ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని, భావితరాల వారికి ఉజ్వలమైన భవిష్యత్తును అందజేసేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కరీంనగర్ మాజీ జెడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయ, అమాలి కార్మిక సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం, సిపిఎం నాయకులు మిల్కూరి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ నేత దేశిని కోటి, పోడేటి రామస్వామి, ఉపాధ్యాయ సంఘ నాయకుడు ఆవాల నరహరి, సదయ్య, ట్రస్మ అధ్యక్షుడు పుల్లూరి సంపత్ రావు, ఆకినపల్లి శిరీష, పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ తోపాటు వివిధ పార్టీల చెందిన నాయకులు మేధావులు ఉద్యమకారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాదులను త్వరలో పూర్తి చేస్తాం

- దశల వారీగా కంప్లీట్ చేసేందుకు సర్కారు సిద్ధం
- రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రి పొంగులేటితో కలిసి దేవన్నపేట పంప్ హౌస్ సందర్శన
- సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష




**వరంగల్ బ్యూరో, (నినాదం న్యూస్):** దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. మొదట హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుంచి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటిపారుదల శాఖ ఈఎన్సీ అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనగణన కులగణన పట్ల హర్షం వ్యక్తం చేసిన బీజేపీ శ్రేణులు

**నేరేడుచర్ల మే03(నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జనగణన కులగనన నిర్ణయాన్ని స్వాగతిస్తూ నేరేడుచర్ల భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొనతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నేరేడుచర్ల లోని ప్రధాన కూడలిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ జనగణన కులగణన విషయంలో కీలక నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని, భారతదేశంలో ప్రతి పది సంవత్సరాలకి ఒకసారి జనగణన నిర్వహించబడుతుందని,కానీ 2021లో కోవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడిందని,కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో జనగణనతో పాటు కుల గణన కూడా చేయడం వల్ల సామాజిక ఆర్థిక స్థితిని లెక్కించి,దానికి అనుగుణంగా రిజర్వేషన్లు విద్యా,ఉద్యోగ అవకాశాల కేటాయింపుల్లో సమన్యాయం సాధించడానికి సహాయపడుతుందని అన్నారు.స్వాతంత్ర్యం తరువాత దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూడా సమగ్ర కులగణన చేయలేదని,1931లో



బ్రిటిష్ హయాంలో మాత్రమే చివరిసారి సమగ్ర కులగణన జరిగిందని అన్నారు.కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి,నర్రి నాయక్,మెట్టు శ్రీనివాసరెడ్డి,తాళ్లూరి రమేష్ నాయుడు,మెట్టు మధు,తాళ్ల నరేందర్ రెడ్డి,కాలం నాగయ్య,జూలూరి అశోక్,కడారి ఎల్లయ్య ,దేవి రెడ్డి నాగిరెడ్డి,ఎడవెల్లి సైదిరెడ్డి,వాసు గంధం శావయ్య,నారద మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IndusInd Bank
**ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
PNA హౌస్, 1వ అంతస్తు, ప్లాట్ నెం. 57 మరియు 57/1, స్ట్రీట్ నెం. 17, ESIC ఆఫీస్ దగ్గర, MIDC, అంధేరి (ఈ), ముంబయి-400093

**బంగారు ఇ.-వేలం గురించి బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ నుండి బంగారు రుణ సదుపాయం పొందినారు. రుణం తిరిగి చెల్లించుటలో విఫలమై మరియు ఒప్పందంలోని నియమ నిబంధనలు ఉల్లంఘించినారు. సదరు రుణముకు సంబంధించి తనఖాపెట్టిన బంగారమును క్రింద తెలిపిన షెడ్యూల్ బహిరంగ వేలం వేయబడును. సంబంధిత వేలం ప్రొసీడ్/ బిడ్డు మొత్తమును వారి/రుణగ్రహీతల సంబంధిత రుణ ఖాతా(లు)లకు జమ చేయబడును మరియు రుణ ఖాతాకు అనుసంధానం చేయబడును.
**సదరు తనఖాపెట్టిన బంగారమును "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన వేలం వేయబడును.** ఆమోదిత వేలం సర్వీస్ ప్రొవైడర్ ద్వారా మరియు వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల బిడ్డర్లు ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ www.indusind.com పై పొందుపరచిన నియమ నిబంధనలకు కట్టుబడి ఉండవలెను.
సదరు వేలమును ఇండస్‌ఇండ్ బ్యాంక్‌వారి ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com ద్వారా నిర్వహించబడును.
బిడ్డు పత్రములు, డిక్లరేషన్, సాధారణ నియమ నిబంధనలు, రెఫరెన్స్ కొరకు ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ అనగా https://www.indusind.com మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com పై లభించును.
అమ్మకం యొక్క నియమ నిబంధనలలో ఏవైనా మార్పులు మరియు సవరణలు అధీకృత అధికారి యొక్క పూర్తి విచక్షణ మేరకు హక్కులు కలిగియున్నారు.

| GL ఖాతా నెం. | ఖాతాదారు పేరు | బ్రాంచ్ | బ్రాంచ్ సంప్రదించు నెం | బంగారం బరువు గ్రా॥లలో |
|---|---|---|---|---|
| 704001057512 | Sln రామ్ రెడ్డి ఫ్రెష్ చికెన్ | హైదరాబాద్ | 9849156846 | 24.87 |
| 705000289373 | అయిత శ్రవణ్ కుమార్ | వరంగల్ | 9948790850 | 15.88 |
| 704001073475 | మోహన్‌రాజ్ సంపత్ | హైదరాబాద్ | 9959617542 | 22.34 |
| 704001123439 | మర్జియా ఫాతిమా | హైదరాబాద్ | 9642587070 | 11.07 |

బిడ్డు దాఖలుకు ఆఖరి తేది ఈ నోటీసు తేది నుండి **07.05.2025 సా॥ 5.00 గం॥ల** వరకు
వేలం తేది: **08.05.2025న ఉ॥ 11.00 గం॥లకు.**
వేలం ప్రారంభమునకు ముందే రుణగ్రహీతలు రావలసిన రుణబకాయి మొత్తం పూర్తిగా తిరిగి చెల్లించు అవకాశం కలదు. అదే జరిగినచో ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క నియమ నిబంధనల ప్రకారం తనఖాపెట్టి బంగారంపై వారు తిరిగి క్లయిమ్ చేసుకొనవచ్చును.
తేది: 04.05.2025 — అధీకృత అధికారి
ప్రదేశము: తెలంగాణ — ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

Union Bank of India
మిర్యాలగూడ-1 బ్రాంచ్ (SOL Id: 56690) - మహబూబ్‌నగర్ రీజియన్, డోర్ నెం. 18-704, అశోక్ నగర్, మిర్యాలగూడ-508207, ఫోన్: 9885020290

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 6(2)/8(6)**

Ref: 56690/SARFAESIA/Sale Notice/205463867-4/2025-26 Date: 24-04-2025

**దిగువవారికి: రుణగ్రహీత: శ్రీ పందిరి రామకృష్ణ తండ్రి మల్లయ్య,** ఇం.నెం. 18-230, సర్వే నెం. 882, బ్లాక్ నెం. 18, శాంతి నగర్, మిర్యాలగూడ టౌన్-508207, నల్గొండ జిల్లా, తెలంగాణ. **హామీదారు: శ్రీ దేసి రెడ్డి కృష్ణా రెడ్డి తండ్రి సుబ్బా రెడ్డి,** పంచంగడ్డ గ్రా॥, తడకమల్ల మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ-508207.

**సర్/మేడమ్,**

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు **శ్రీ పందిరి రామకృష్ణ తండ్రి మల్లయ్య**కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 56690-మిర్యాలగూడ-1 బ్రాంచ్, అశోక్‌నగర్, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా- 508207** వారు **తేది: 05.02.2011తో డిమాండ్ నోటీస్** జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 01.10.2022న** లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనది. తేది: 07-10-2023న నెం. సి2/5840/2023 ద్వారా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్, నల్గొండ ప్రొసీడింగ్స్ ప్రకారం 01-11-2023న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి షెడ్యూల్:**
**శ్రీ పందిరి రామకృష్ణ యాజమానిగా** ఉండి మిర్యాలగూడ టౌన్-508207, శాంతి నగర్, బ్లాక్ నెం. 18 & సర్వే నెం. 882లో 574 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 18-230 గల భూమి మరియు భవనము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** లచ్చయ్య యొక్క ప్లాటు, **పడమర:** 24 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** వీరయ్య యొక్క స్థలం, **దక్షిణం:** 18 అడుగుల వెడల్పు రోడ్డు.

ప్రదేశం: మిర్యాలగూడ — చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
తేది: 24.04.2025 — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మిర్యాలగూడ-1

## సర్వే నెంబర్ 79/1లో రెండు ఇళ్ళను కూల్చివేసిన అధికారులు



**కుత్బుల్లాపూర్, మే3 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ సర్వే నెంబర్ 79 బై ఒకటి లో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. అందులో భాగంగా శనివారం పోలీసుల పహారాలో జెసిపిల సహాయంతో రెండు ఇళ్ళను కూల్చివేశారు. గాజులరామారం పరిధి, రాజీవ్ గృహకల్ప పక్కన సర్వే నెంబర్ 79/1 లో వెలిసిన అక్రమ ఇళ్లను అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలం అని తెలిపే రెవెన్యూ అధికారులు ఏర్పాటుచేసిన ప్రభుత్వ సర్వేనెంబర్ సూచిక బోర్డును కబ్జాదారులు అధికారుల ముందే తొలగించారు. బాధితులు ఆందోళనకు దిగారు. ఏళ్ల తరబడి ఉంటున్నా ఎవరు పట్టించుకోలేదని అన్నారు. లంచాలకు మొరిగిన మున్సిపల్ అధికారులు ట్యాక్స్ విధించగా, విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా చేసే మీటర్లను మంజూరు చేయడంతో ప్రతినెల విద్యుత్ బిల్లులు సైతం చెల్లిస్తున్నామని రెవిన్యూ అధికారుల తీరుపై స్థానికులు మండిపడ్డారు. ఖాళీ చేసే సమయం ఇవ్వకుండా కట్టుకున్న గూడును నేలమట్టం చేయడం వల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

- **మే 4 అంతర్జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా**

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు. ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చుకోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి



మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి.అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి.దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**9440595494**

# ధైర్యం, అంకితభావాలకు ప్రతిరూపం అగ్నిమాపక దళాలు

**4 మే "అంతర్జాతీయ అగ్నిమాపక దళాల దినోత్సవం" సందర్భంగా**



అగ్నిమాపక దళాలు నిత్యం 'అగ్ని' అనబడే ఏకైక శత్రువుతో ప్రాణాలకు తెగించి పోరాడుతూ పోరాడుతూ అంకితభావం, ధైర్యం, తెగువ లాంటి విలక్షణ గుణాలతో ప్రమాదకర పరిస్థితుల్లో విధులను నిర్వహిస్తున్నారు. అగ్నికి ప్రాంతం, భాష, దేశం, ఆస్తి లాంటి విభేదాలు ఉండవు. ఆధునిక పరిస్థితుల్లో పట్టణాలు, గ్రామాలు, కార్చిచ్చులు, ప్రకృతి, మోటార్ క్రీడలు, ఏవియేషన్, రక్షణ బలగాలు లాంటి పలు రంగాల్లో అగ్ని ప్రమాదాలు జరగడం వల్ల అగ్నిమాపక సిబ్బంది ప్రాణాలకు తెగించి ఆస్తి, ప్రాణాలను కాపాడడం జరుగుతుంది. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో అంకితభావం, త్యాగం ప్రదర్శిస్తున్న అగ్నిమాపక దళాలకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ప్రతి ఏటా 04 మే రోజున "అంతర్జాతీయ అగ్నిమాపక దళాల దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫైర్ ఫైటర్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది.


**అంతర్జాతీయ అగ్నిమాపక దళ దినోత్సవం:**

అగ్నిమాపక దళాల త్యాగాలు, అంకితభావం లాంటివి గుర్తించి పౌర సమాజం వారికి కృతజ్ఞతలు తెలుపడం, సిబ్బందిని సన్మానించడం జరుగుతుంది. మే మాసంలో తొలి ఆదివారం అనగా 04 మే 2025న ప్రపంచ దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం 1998 నుంచి ప్రారంభం అయ్యింది. అగ్నిమాపక వీరుడు జె జె ఎడ్మాండ్‌సన్ చొరవతో ప్రారంభమైన అంతర్జాతీయ అంగ్నిమాపక దళాల దినోత్సవం పాటించనట జరుగుతుంది. అగ్నిమాపక సిబ్బందిలో కొందరు విధి నిర్వహణలో ప్రాణాలు సహితం కోల్పోవడం దురదృష్టకరం. అగ్నిమాపక సిబ్బంది మనకు, అగ్నికి మధ్య నిలిచి ఆస్తి ప్రాణ నష్టాలను తగ్గిస్తారు. అగ్నిమాపక దళ వీరులు చూపే తెగువ, అంకితభావం, ధైర్యసాహసాలు, త్యాగం అనన్య సామాన్యం. ఎల్లవేళల సంసిద్ధంగా ఉంటూ అంగిని ప్రమాద సమాచారం రాగానే ప్రాణాలకు తెగించి అగ్నిలోకి దూకి ఆర్పే అసాధారణ విధులను నిర్వహిస్తున్నారు. అగ్నిమాపక సిబ్బంది ఎరుపు (అగ్ని), నీలం (వాటర్) రిబ్బన్లను వాడతారు. ఈ రోజున స్మారక కార్యక్రమాలు, పరెడ్లు, మార్చెస్, శిక్షణ కార్యశాలలు, చారిటీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# ఆంధ్రదేశ చరిత్రకు సమగ్ర నిఘంటువు అక్కిరాజు

- **తెలుగు సాహిత్యానికి అక్కిరాజు ఎనలేని సేవలు**
- **మే 4 అక్కిరాజు రమాపతిరావు జన్మదినం**



ఆధునిక తెలుగు సాహిత్యంలో కథ, నవల, వ్యాసం అలా... వివిధ ప్రక్రియలలో తమ దైన శైలిలో విశిష్ట స్థానాన్ని పొందిన రచనా దురందరులు అక్కిరాజు రమాపతిరావు. ఆంధ్రదేశ చరిత్రకకు ఆయన ఒక పరిపూర్ణ నిఘంటువు. ఆయన చేసిన సారస్వత కృషి బహుముఖీన మైనది. గొప్ప రచయిత, కవి, పరిశోధనకర్త, ఎన్నో ప్రక్రియల్లో రచనలని ఆవిష్కరించిన సాహితీవేత్త. మంజుశ్రీ పేరుతో సుపరిచితులైన అక్కిరాజు రమాపతిరావు తెలుగులో ఒక గొప్ప రచయిత. మొదట్లో సృజనాత్మక రచనలు కొన్ని చేసినా, క్రమేపీ పరిశోధనా రచనలు, జీవిత చరిత్రలు, సంపాదక వ్యాసాలు, సాహితీ విమర్శ మొదలైన ప్రక్రియలలో – దరిదాపుగా 60 పుస్తకాలవరకూ రచించారు. డా. రమాపతిరావు గుంటూరు జిల్లాలోని వేమవరంలో 1936 మే నెల 4వ తేదీన పండితవంశజులైన అక్కిరాజు రామయ్య, అన్నపూర్ణ లకు జన్మించారు. ఉన్నత పాఠశాల చదువులు నరసరావు పేటలో పూర్తిచేసి ఎస్. ఎస్. ఎన్. కళా శాలలో బి.ఏ వరకు చదివారు. 1964 లోనే "వీరేశలింగం పంతులు – సమగ్ర పరిశీలన" థీసిస్ కోసం ఉస్మానియా విశ్వవిద్యాలయం వీరికి డాక్టరేట్ పట్టా ఇచ్చింది. ఆయన మొట్టమొదటి రచనే గొప్ప పరిశోధనా గ్రంథం అయ్యింది. రమాపతిరావు హైదరాబాదు న్యాసైన్సు కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా, తెలుగు అకాడమీలో పరిశోధనాకారిగా, ఉపసంచాలకులుగా పనిచేశారు. 34 సంవత్సరాలు పనిచేసి 1994లో పదవీ విరమణ పొందారు.2008 నించీ 2012 దాకా 5 సంవత్సరాలు సాహిత్య అకాడెమీ తెలుగు సమన్వయ కర్తగా పని చేశారు. నేషనల్ బుక్ ట్రస్టు కార్యనిర్వాహక మండలి సభ్యులుగా ఉన్నారు. ఎనభై ఏళ్ల పైబడిన జీవితంలో రెండు వందల పైచిలుకు చిన్న, పెద్ద గ్రంథాలు రచించారు. ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదం చేసిన కవుల, చరిత్ర కారుల, సాంఘిక సంస్కర్తల, భాషావేత్తల జీవిత విశేషాలు తెలుసుకోవాలన్నా, ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవన సమగ్ర స్వరూపాన్ని దర్శించాలన్నా అక్కిరాజు రమాపతిరావు గ్రంథాలు సమగ్ర సమాచారాన్ని అందిస్థాయి. వీరేశలింగం సారస్వతాన్ని పరిశీలించిన వారిలో ప్రథములు రమాపతిరావు. ఆయన రచించిన 'సారస్వత ప్రబంధం 'దేశ, విదేశ విద్వా%శీ%సుల ప్రశంసలు పొందింది. ఆయన రచనలు సారస్వత, ఆధ్యాత్మిక రచనలు. జారుడు మెట్లు, ఋణాను బంధం ... మొదలైన పది నవలలు, మైథిలి, మంచు కురిసిన రాత్రి ... మొదలైన ఆరు కథా సంపుటాలు రచించారు.పాల్కురికి సోమనాథుడి పండితారాధ్య చరిత్ర లోని దీక్ష, పురాతన ప్రకరణాలను 2003 సంవత్సరంలో తెలుగు వచనంలోకి అనువదించారు. సాహిత్య సామాజిక వార పత్రిక– 'తెలుగు స్వతంత్ర' లో 1953లో మొదలై, సుమారు 65 ఏళ్ల సాహిత్య కృషిలో వివిధ దైనిక, వార,మాస పత్రికల్లో నాలుగు వేల పైచిలుకు ప్రచురింపబడ్డాయి.. వ్యావహారిక భాషా వికాసం – చరిత్ర" అనే పరిశోధవా గ్రంథానికి 1971లో ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ బహుమతి లభించింది. వివిధ ప్రక్రియలకు సంబంధించి 140 (నూట నలభై) గ్రంథాలు వీరివి ప్రచురితమయ్యాయి. ప్రతిభా మూర్తులు' అనే పేరుతో 150 మంది తెలుగు సాహిత్య సామాజిక మూర్తులను చిత్రించారు. 200 పైగా రేడియో కార్యక్రమాలు చేశారు. వీరి రెండు నవలలు ఆకాశవాణి విజయవాడ, హైదరాబాదు, చెన్నై కేంద్రాలనుంచి ధారావాహికంగా ప్రసారమయ్యాయి. అక్కిరాజు సాహిత్యంలో చేసిన అవిరళ కృషిని గుర్తించి ఎన్నో సంస్థలు అవార్డు లిచ్చి సత్కరించాయి. కలకత్తాలోని భారతీయ భాషా పరిషత్తువారి సమగ్ర రచనా పురస్కారం, అమెరికా వంగూరి ఫౌండేషన్ వారి పురస్కారాలు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డ్, తెలుగు విశ్వవిద్యాలయం ఇచ్చిన మూడు పురస్కారాలు (మూడుసార్లు) వంటివి పేర్కొనదగినవి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# సర్వోత్తమం దానం


**మే 4 వరల్డ్ గివ్ డే సందర్భంగా**




భారతీయ సనాతన సంస్కృతి సాంప్రదాయ ధర్మాలలో దానానికి చాలా గొప్పతనం ఉంది. తపస్సు, జపము, ఇతర అనుష్టానాలు చేయడం వల్ల వచ్చే ఫలితం ఒక్క ఈ దానం చేయడం వల్ల వస్తుందని పెద్దల ఉవాచ. అంతటి సత్కర్మల కన్నా దానము యొక్క విశిష్టతను మన శాస్త్రాలలో వర్ణించ బడింది. ఇంకా దానధర్మములే మోక్ష సాధనాలని ఉపనిషత్తులు ఉపదేశిస్తున్నాయి. ఉపనిషత్తుల ప్రకారము, దానము చేయుట వలన మనిషిలో ఉండే లోభత్వమనే దుర్గుణము నశించి పోతుంది. కృతయుగంలో తపస్సు, త్రేతాయుగంలో యజ్ఞం, ద్వాపరయుగంలో దానం, కలియుగంలో ధ్యానం యుగధర్మాలుగా పేర్కొన్నారు. అయితే దానం అన్ని కాలాల్లోనూ ఉత్తమమేననేది స్పష్టం. శిబి, బలి చక్రవతులు ఈ లోకంలో నిత్య స్మరణకు పాత్రులైనారు. కర్ణుడు అధర్మ పక్షపాతిగా ఉన్నా, తన శరీరంలో అంతర్భాంగా ఉన్న సహజ కవచ కుండలాలను ఇస్తే చావు తప్పదని తెలిసి, ఇంద్రుడు కొరిదే తడవుగా అర్పించిన కర్ణుడు దానకర్ణుడుగా ప్రసిద్ధుడైనాడు. శిబి చక్రవర్తి పావురం రూపంలో వచ్చిన వారు మానవమాత్రులు కాదని గ్రహించి, పరీక్షార్థుడు అయి, తన శరీరాన్ని కోసి దానం ఇచ్చిన ఉత్తముడు శిబి చక్రవర్తి. వచ్చింది మహా విష్ణువు అని తెలిసీ మూడడుగుల నేల దానం ఇవ్వడంవల్ల నాశనమవుతావని గురువు శుక్రాచార్యుడు చెప్పినా వినని సత్యసంధుడు బలిచక్రవర్తి దానగుణం సర్వకాలాలకూ ఆదర్శం. భూమికి పర్వతాలు, సముద్రాలు భారం కాదు. దానగుణం లేనివారే భారమవు తున్నారు అని పేర్కొన్నాడు శ్రీనాథుడు. దానమనేవి అవి నిత్యకర్మ కావచ్చు, లేదా నైమిత్తిక దానమో, కామ్యక దానమో, విమల దానమో అయిన కర్మ కార్యాలు కావచ్చు. అంటే ఆకలి గొన్నవారికి ఆహారమును ఇవ్వడాన్ని అన్నదానము అంటారు. అలాకాకుండా ప్రతిరోజూ చేసే అన్నదానాన్ని నిత్యాన్న దానము అంటారు. ఈ నిత్యాన్న దానాన్ని అనేక దేవస్థానాలలోను, ధార్మిక సంస్థలలోనూ చూస్తూనే ఉంటాము. ఇలాంటి అన్నదానాలకు తమ వంతు సహాయాన్ని తప్పకుండా అందించాలి. అలాగే ఇలాంటి అన్నదానాలకు తయారు చేయించే పదార్థాలను తయారు చేయించేవారు, తయారు చేసేవారు కూడా ఆ పదార్థాలను భగవంతుడికి సమర్పించే పవిత్ర నైవేద్యాలు అనే పరమ పవిత్రమైన భక్తి భావనతో అంతే పవిత్రంగా తయారు చేస్తే పుణ్యం లభిస్తుంది. దానం అనే పవిత్ర కార్యాన్ని మొక్కుబడిగా చేయడం కూడా పాపమే. నైమిత్తిక దానమంటే ప్రత్యేక దినాలలో చేసే దానాలు. గ్రహణాలు, సంక్రమణాల వంటి రోజుల్లో చేసేవి. చాలా మంది తమ పుట్టినరోజు నాడో, పెళ్ళిరోజు నాడో, ఇతర ప్రత్యేకమైన దినాలలోనో చేస్తుంటారు. ఉగ్రరథ, భీమరథ శాంతులలో భాగంగా కూడా ఈ దానాలు చేస్తారు. ఎవరైనా మరణిస్తే, వారి కర్మలు అయ్యాక, పదవ రోజున దశ దానాలు చేస్తారు. ఇవన్నీ నైమిత్తికమైన దానాలు అనబడతాయి. కామ్యక దానాలంటే, ఏదైనా తమ కోరిక తీరడం కోసమో, లేక తనవారి, ఊరి వారందరి క్షేమం కోసమో చేసే పూజలు లేదా యజ్ఞ యాగాదులలో భాగముగా చేసే దానాలనే కామ్యక దానాలంటారు. అందులో బంగారము, వెండి గోవులను దానంగా ఇస్తారు. నాలుగోది, యతులు, గురువులకు, సన్యాసులకు ఇచ్చే దానములు విమల దానములు. దాతకు యే కోరికా, అవసరమూ ఉండవచ్చు, ఉండక పోనూవచ్చు. వీటిని భయంతో కాకుండా కేవలము భక్తితోనో, దైవ చింతతోనో చెయ్యాలి. ఈ దానాలు అన్నీ కూడా, మూడో కంటికి తెలియకుండా, తమ గొప్పకోసమో, ఇతరుల మెప్పు కోసమో కాకుండా చేసినపుడే, ఫలితాలు సఫలవంతము అవుతాయి. ఈ మధ్య మనం ఎక్కువగా చూస్తున్నవి రెండు రకాలు... ప్రతిష్టాత్మక దానాలు, ప్రేరక దానాలు. ఎదుటి వారు ఎంత ఇచ్చారు అని తెలుసుకొని, తన పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు పెంచు కోవడం, తద్వారా ప్రచారం కోసం వారు ఇచ్చిన దానికంటే తాను ఎక్కువ దానం చేయడాన్నే ప్రతిష్టాత్మక దానాలు అంటారు. నేను దానం చేస్తున్నాను, నేను చేసే ఈ దానాన్ని పదిమందికి తెలిసే విధంగా బోర్డులు పెట్టించండి. ప్రచారం చేయండి. అది చూసి ఇతరులు కూడా దానం చేస్తారు అని అంటూ దానం చేసేవారి దానాన్ని ప్రేరక దానాలు అంటారు. నిజానికి దాన ధర్మాలు ఆచరించడానికి పూర్వం కొన్ని నియమాలు, కట్టుబాట్లు ఏర్పరచారు. దానము చేసే దాత, తనకు ఏ విధమైన నివారింపలేని రోగాలు లేనప్పుడు, పాప సంచితుడు కానపుడు, పాతకాలు చుట్టుకొని లేనపుడు, తాను అనేక పుణ్యాలు చేసి, సద్గుణ సంపన్నుడై ఉన్నపుడు, ధనాన్ని నీతి, న్యాయ, ధర్మ మార్గములలో సంపాదించి నప్పుడు మాత్రమే దానము చేయుటకు అర్హుడు. దానము మీద శ్రద్ధ, భక్తి కలిగి ఉండటము, దానమనేది పుణ్య కార్యము అనే ఉద్దేశము కలిగి ఉండి దానం చేయుట ముఖ్యము. అంతే కాదు, గ్రహీత కూడా ఆ దానమును స్వీకరించుటకు అర్హుడై ఉండాలి. గ్రహీత చెడు అలవాట్లు, చెడు శీలము కలిగి ఉండరాదు. అయితే తాము ఇచ్చే వస్తువులు, పదార్థములు ఉపయోగ యోగ్యములుగా ఉండాలి. పాచిపోయిన, నిరుపయోగ వస్తువులు, పాడైపోయిన పదార్థాలు, పాలివ్వక వట్టిపోయిన ఆవులు, ఇతర లోహములను కలిపిన మిశ్రమ బంగారము వంటివి దానంగా ఇవ్వరాదు. తనకు చెందని వస్తువులు పదార్థములను ఎన్నటికీ దానము చేయరాదు, తాము స్వీకరించేవి అటువంటివే అని తెలిస్తే, తీసుకొనే వారు కూడా వాటిని తీసుకోరాదు. ఇవి రెండూ పాపమే. దాత, గ్రహీత కూడా, అక్రమ మార్గాల ద్వారా సంపాదించిన ధనమును దానములో విసర్జించాలి. అట్టి వాటిని ఇవ్వరాదు, తీసుకొనరాదు. అలాచేస్తే జీవితంలో విపరీత పరిణామాలు కలుగుతాయి. ఒక గృహస్తు, తన శక్తికి మించిన దానాలు ఎన్నటికీ చేయరాదు. గురువులు పుణ్యము వస్తుందని చెప్పారు కదా అని అప్పులు చేసి దానములు ఇవ్వరాదు. తాను ఇచ్చే దానము వలన తన కుటుంబ సభ్యులు కష్టాలను, నష్టాలను అనుభవించరాదు. సాధారణంగా, గృహస్తులు తమ ఆదాయములో కనీసము పది శాతము వరకూ దానంగా ఇవ్వవచ్చు. అంటే కనీసము పదిశాతం మాత్రమే అనికాదు. తమ స్తోమతను బట్టి కూడా దానం చెయ్యవచ్చు. ఎదుటి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని దానం చేయాలి. ఇతరుల నుండీ అరువు తెచ్చుకున్నవీ, ఇతరులు తమవద్ద రక్షణకోసము ఉంచినవీ దానాలు ఇవ్వరాదు. ఇక గ్రహీతలు కూడా, స్వధర్మానికి సంబంధించని వాటిని దానాలుగా స్వీకరించరాదు. దానం ఇస్తానని వాగ్దానం చేసి ఇవ్వక పోవడం, ఒకసారి దానము ఇచ్చిన తరువాత దాని గురించి ప్రశ్నించడం లేదా తిరిగి వెనుకకు తీసుకోవడం వల్ల పాపానికి లోనౌతారు. దానము ఇస్తానని మాట ఇచ్చిఉంటే, ఆమాట తిరిగి తీసుకోరాదు. తప్పకుండా దానము ఇచ్చే తీరవలెను. సాకులు చెప్పి తిప్పుకొని తిరగడం కూడా పాపమే. దానములు అన్నిటిలోకి గోదానము, సువర్ణ దానము, తులాపురుష దానములు గొప్పవిగా చెపుతారు. కానీ వాటికన్నా జ్ఞానదానము, విద్యాదానము, ధర్మమునకు సంబంధించిన విషయ దానము చేయండం అతిగొప్పవని శాస్త్రాలు చెబుతున్నాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# స్త్రీ స్వేచ్ఛకు ప్రతిబింబం గుడిపాటి వెంకట చలం



తెలుగు సాహిత్యంలో సాంప్రదాయానికి మించిన ప్రశ్నించే ధోరణి, ఆత్మ పరిశీలనతో కూడిన తాత్వికతకు ప్రతీకగా నిలిచిన రచయిత గుడిపాటి వెంకట చలం. ఆయన రచనలు నాటి తెలుగు సమాజాన్ని గణనీయంగా కదిలించాయి. స్త్రీల జీవితాలలోని మౌనాన్ని గొంతెత్తించి మాట్లాడించిన మానవతావాది, భావ చిత్రకారుడు చలం సాహిత్య జీవితం అనేక ధీమతులకి మూల పునాది. ఆత్మవేదన రచయిత అయిన చలం కలం ద్వారా ఆడవారి బాధలకు స్వరం వచ్చిందంటే అతిశయోక్తి కాదు. చలం రాసిన ప్రతి పంక్తిలో ఒక ఆత్మ అన్వేషణ, ఒక్కో వాక్యంలో ఒక తాత్విక యాత్ర దర్శనమిస్తుంది. 1894 మే 18న మద్రాసు ప్రెసిడెన్సీ లోని వల్లూరి పాలెంలో జన్మించిన చలం, సంపన్న బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు. తండ్రి కొమ్మూరి సాంబశివరావు, తల్లి వేంకట సుబ్బమ్మ. కానీ తన తాత గుడిపాటి వెంకట రామయ్య దత్తత తీసుకోవడంతో "గుడిపాటి" ఇంటిపేరు అయింది. బాల్యంలోనే ఇతిహాస, పురాణాలపై ఆసక్తి పెరిగింది. తండ్రి తల్లిపై చూపిన కఠినత, చెల్లెలి బాల్యవివాహం వంటి అనుభవాలు అతని లోపల ఒక ప్రశ్నించే మానసికతకు బీజం వేశాయి. 1911లో పిఠాపురం మహారాజా కళాశాలలో చేరిన చలం, అక్కడి బ్రహ్మ సమాజ ప్రభావిత మేధావి రఘుపతి వెంకటరత్నం నాయుడు ద్వారా బ్రహ్మ వాదానికి ఆకర్షితుడయ్యాడు. తరువాత మద్రాసులో బి.ఎ. చదువుతుండగా, భార్య రంగనాయకమ్మను సెయింట్ థామస్ కాన్వెంట్ స్కూల్‌లో చేర్పించి, ఆమెను స్వయంగా కాలేజీకి తీసుకెళ్లేంత పురోగామి మానసికత ఉన్న వ్యక్తిగా చలం కనిపించారు. ఇది అప్పటి సమాజంలో సాహసమే! కాకినాడ కళాశాల ట్యూటర్‌గా ఉద్యోగం చేస్తున్నప్పుడు చలాన్ని వ్యక్తిగతంగా, సాహిత్యంగా మలచింది. రాజమండ్రిలో ఉండగా ఆలోచనల కోసం అద్దె ఇల్లు దొరకక పోవడం, పశువుల పాకలో నివాసం ఉండడం... ఇవన్నీ అతని నిరాశ, విప్లవాన్ని సంకేతాలుగా నిలిచాయి. ఇటీవలికాలంలో కూడా చలం రచనలు చదివితే "మైదానం", "బ్రాహ్మణీకం", "అమీనా", "సావిత్రి" ప్రతి నవలలో ఒక నిజమైన స్త్రీ క్షోభ, విముక్తి కోసం కొట్టుకుంటున్న హృదయ ధ్వని వినిపిస్తుంది. ఆయన వ్యాసాలు, కథలు, ఆత్మకథ "జీవిత యాత్ర"లో ఆయుధాల్లాంటి పదబలంగా నిలిచాయి. ఆయన శైలి ప్రత్యేకం. అశ్లీలతగా అభ్యంతరాలు వచ్చినా ఆయన రాసినది అసత్యం కాదు. అది అప్పటి నమ్మకాల నరాలను వేధించే నిజం. ఆయన వాక్యాలు సహజమైనా, వాటిలోని భావం ఆలోచన కలిగించేది. తాత్వికత, ప్రేమ, స్వేచ్ఛ ఈ మూడు ఆయన రచనలకు మూలాధారాలు. అప్పటి సమాజం ఆయనను విమర్శించినా, చలం పట్టించు కోలేదు. టాగోర్, వివేకానంద, బ్రహ్మ సమాజ భావజాలంతో మానవతా విలువలు ఆయనకు బలాన్ని ఇచ్చాయి. చలం తన ఆత్మ విచారణను మాత్రమే కాదు, సమాజానికి అవసరమైన ప్రశ్నల్ని కూడా కలం ద్వారా లేఖనం చేశాడు. 1979 మే 4న చలం తిరువన్నామలైలో తాత్వికతలో లీనమై ప్రశాంతంగా మరణించారు. శేషజీవితాన్ని "అహం" ను అంగీకరించకుండా గడిపారు. అదే ఆయన తత్వచింతనకు పరాకాష్ఠ. గుడిపాటి వెంకట చలం జీవితం ఒక విప్లవ సంచిక. ఆయన రచనలు సమాజానికి నీతులు చెప్పే రచనలు కావు. అవి ఆత్మ పరిశీలనకి ప్రేరణలు, స్వేచ్ఛ కోసం పోరాడే కలం పదాలు. స్త్రీలను పునఃపరిశీలించే దృష్టిని తెలుగు పాఠకులకు కల్పించిన ధైర్యవంతుడు చలం. నేటికీ ఆయన రచనలు చదివితే మనలో ఉన్న సంప్రదాయాల మూలాలను ప్రశ్నించే శక్తి కలుగుతుంది. చలం... ఒక రచయిత కాదు, ఒక మానవతా భావం.

**రామ కిష్టయ్య సంగన భట్ల,**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్ 9440595494**

# పలు సవాళ్లను ఎదుర్కొంటున్న బొగ్గు గని కార్మికులు

**04 మే "జాతీయ (భారతీయ) గని కార్మికుల దినోత్సవం" సందర్భంగా**

ప్రపంచంలోనే చైనా తర్వాత రెండవ అతి పెద్ద బొగ్గు ఉత్పత్తి చేస్తున్న దేశంగా భారత్ నిలుస్తున్నది. ఏడాదికి 700 మెట్రిక్ టన్నుల బొగ్గును భారత ఉత్పత్తి చేస్తున్నది. మన దేశంలో విద్యుత్తు రంగం, స్టీల్ పరిశ్రమలు, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు, సిమెంట్ పరిశ్రమలు అధిక మొత్తంలో బొగ్గును వినియోగిస్తున్నాయి. భారత్‌లో ఉత్పత్తి చేసే బొగ్గు నాణ్యత తక్కువగా ఉండడంతో స్టీల్ పరిశ్రమలకు విదేశాల నుంచి నాణ్యమైన బొగ్గును దిగుమతి చేసుకోవడం జరుగుతున్నది. బొగ్గు గనుల్లో అతి ఇరుకైన ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్న గని కార్మికుల తక్కువ వేతనాలకే పని చేయడం, త్యాగం, అంకితభావం, అనారోగ్యాల బారిన పడుతున్న గని కార్మికుల కృషిని అభినందించడం, ఎక్కువ పని గంటలు కేటాయించడం, వారికి పౌర సమాజం సంఘీభావం తెలపడం లాంటి అంశాలను లేదా సవాళ్ళను చర్చించడానికి ప్రతి ఏట 04 మే రోజున "జాతీయ లేదా భారతీయ గని కార్మికుల దినోత్సవం (నేషనల్ లేదా ఇండియన్ కోల్ మైనర్స్ డే" నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

**భారత్‌లో బొగ్గు గని చరిత్ర:**

గని కార్మికపు బొగ్గు గనుల్లో పని చేయడం తొలుత చైనా, రోమన్ సామ్రాజ్యంలో ప్రారంభం అయ్యింది.



పారిశ్రామిక విప్లవ సమయంలో బొగ్గును స్టీమ్ ఇంజన్, విద్యుత్తు ఉత్పత్తి, ఉష్ణ భవనాల్లో బొగ్గు వాడడం ప్రారంభం కావడంతో బొగ్గు గని కార్మికుల అవసరం ఏర్పడింది. 1774లో భారత్‌లో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రారంభించిన బొగ్గు నేటి వరకు కొనసాగుతున్నది. 1850ల్లో సాలీనా ఒక మిలియన్ మెట్రిక్ టన్ను బొగ్గు ఉత్పత్తి చేయడంతో ఇండియాలో బొగ్గు గని కార్మికుల త్యాగాలు ప్రారంభం అయ్యింది. అదే క్రమంలో 1920ల్లో 6 మిలియన్ మెట్రిక్ టన్నులు, 1930ల్లో 18 మిలియన్ మెట్రిక్ టన్నులు, 1946 ప్రాంతంలో 30 మిలియన్ మెట్రిక్ టన్నులు, 1950ల్లో 33 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగేది. 1970ల్లో భారత ప్రభుత్వం ప్రైవేటీకరణను చేపట్టడం, 2015లో డీనేషనలైజేషన్ చేపట్టడం జరిగింది. ఇండియాలో ఝార?ండ్, ఒడిసా, చత్తీస్‌ఘడ్, పశ్చిమ బెంగాల్, ఎంపీ, తెలంగాణ, మహారాష్ట్రల్లో బొగ్గు గనులు అధికంగా ఉన్నాయి.

**బొగ్గు గని కార్మికపు ఎదుర్కొంటున్న సవాళ్ళు:**

బొగ్గు గని కార్మికలు చేసే శ్రమ, అంకితభావం, భారత ఆర్థికాభివృద్ధిలో గని కార్మికులు పాత్రను శ్లాగించడం, శక్తి ఉత్పత్తికి ఊతం ఇవ్వడం జరుగుతోంది. బొగ్గు గని కార్మికలు ప్రమాదకర వాతావరణాల్లో పని చేయడం, వారి చెమటను శక్తిగా మార్చడం, ఇరుకైన ప్రదేశాల్లో పని చేయడంతో శ్వాసకోశ సమస్యలు రావడం, విస్ఫోటనాలు/లాండ్‌స్లైడ్స్/యంత్రాల లోపాలతో ప్రమాదాలు అధికంగా జరగడం, అధిక పని గంటలు కేటాయించడం, వైద్య ఆరోగ్య ఏర్పాట్లు తక్కువగా ఉండడం, భద్రతలో లోపాలు లాంటి సవాళ్ళతో గని కార్మికమగు మరణం అంచున పని చేస్తున్నారు.

గనుల్లో, బొగ్గుతో శరీరం నల్లబడడం, దేశ ప్రగతి రథ చక్రాలు పరుగులెత్తడానికి గని కార్మికులు చేస్తున్న త్యాగాలు అనన్య సామాన్యాలు. యాజమాన్యాలు తగు భద్రత చర్యలు తీసుకోవడం, వారి ఆరోగ్యానికి గొడుగులు పట్టడం కనీస అవసరం అని తెలుసుకోవాలి. అత్యంత ప్రమాదకర పరిశ్రమగా గుర్తించబడిన బొగ్గు గని పరిశ్రమ రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం అవ్వాలి, గని కార్మికుల నల్లటి చేతులను ముద్దాడాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

## ఆరోగ్యాన్నిచ్చే దివ్య ఔషధం

# నవ్వు మాత్రమే !

**- 4 మే "ప్రపంచ నవ్వుల దినోత్సవం" సందర్భంగా**



ఆధునిక సమాజంలో ఒత్తిడి, టెన్షన్‌లను తగ్గించే ఏకైక ఔషధం నవ్వు మాత్రమే. నవ్వడం వల్ల ఇద్దరి ముఖాల్లో ఆనందం వెల్లి విరుస్తుంది. నవ్వులకు సరిహద్దులు, సంస్కృతులు, భేదాభిప్రాయాలు ఉండవు. నవ్వుల ప్రాధాన్యాన్ని గుర్తించిన భారత దేశానికి చెందిన డా: మదన్ కటారియా నవ్వుల యోగాను 1995లో ప్రారంభించి 1998 నుంచి మే మాసం తొలి ఆదివారం, అనగా 04 మే 2025న "ప్రపంచ నవ్వుల దినం(వరల్డ్ లాఫ్టర్ డే)" పాటించుట జరుగుతోంది. నవ్వుకు ఉన్న ప్రాముఖ్యతలో ప్రపంచ శాంతి, సంతోషం, ఆశావహ దృక్పథం, ఆరోగ్యం కలుగుతాయి.

**అద్భుత ఆరోగ్య ఔషధం నవ్వు మాత్రమే:**

అనేక అనారోగ్యాలకు ఓ దివ్య ఔషధంగా నవ్వులు పని చేస్తాయి. నవ్వులతో పౌర సమాజం ఏకం అవుతుంది. సోదర భావాన్ని, మిత్రుత్వాన్ని పటిష్ట పరిచే గుణం నవ్వుకు ఉంటుంది. ఆరోగ్యం బలపడడం, సామాజిక సంబంధాలు పెరగడం, ఒత్తిడి తగ్గడం, సానుకూల వాతావరణం ఏర్పడడం, రోగ నిరోధక శక్తి పెరగడం, నొప్పులు తగ్గడం, ఆరోగ్యకర రసాయనఅలు విడుదల కావడం, మూడ్ పెరగడం, భావోద్వేగ సమతుల్యత, మానవ సంబంధాలు బలపడడం లాంటి ప్రయోజనాలు నవ్వుల వల్ల కలుగుతాయి. నవ్వుల యోగా కార్యక్రమాల్లో పాల్గొందాం, నవ్వులతో ఆరోగ్యాన్ని పొందుదాం. నవ్వని రోజు వ్యర్థం అయినట్లే భావించాలి. నవ్వుల పువ్వులు సుగంధ పరిమళాలను విస్తరిస్తాయి. విభేదాలు తగ్గించడానికి నవ్వులు పని చేస్తాయి. నవ్వుతూ జీవితాన్ని గడిపితే జీవిత కాలం కూడా పెరుగుతుంది. నవ్వడాన్ని అలవాటు చేసుకున్నట్లయితే డాక్టర్ వద్దకు వెళ్లే పని ఉండదు. నవ్వులు ఎక్కడ ఉంటే అక్కడ ఆరోగ్యం తిష్ట వేస్తుంది. నిత్యం నవ్వుదాం, జీవితాన్ని సుసంపన్నం చేసుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# అమరావతి అభివృద్ధితో ఎపికి మహర్ధశ

**-ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన చంద్రాబు**

**-ఎపి అభివృద్ధిలో బాగస్వామ్యం కావడంపై మోడీ హర్షం**




**అమరావతి,మే3(నినాదం న్యూస్):** ప్రజల సహకారం, కేంద్ర మద్దతు, పక్కా ప్రణాళికతో అమరావతిని నిర్మిస్తామని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా పునర్నిర్మాణ పనులకు ప్రారంభోత్సవం జరిగిందని అన్నారు. పునర్నిర్మాణ పనుల ప్రారంభం విజయవంతంపై ఎక్స్ లో సిఎం స్పందించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా, సోషల్ మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదకశక్తిగా నిలిచేలా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. తమకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతి పునః ప్రారంభంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ లో ప్రధాని ఇలా రాసుకొచ్చారు.. అమరావతి అభివృద్ధిలో నూతన, చారిత్రాత్మక అధ్యాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర, సోదరీమణుల మధ్య ఉండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అమరావతి భవిష్యత్ పట్టణ కేంద్రంగా ఆవిర్భవిస్తుంది.. ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను అని చెప్పుకొచ్చారు. నాకు మంచి మిత్రుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకి అమరావతి పట్ల ఉన్న దార్శనికత, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల ఆయనకున్న నిబద్ధతను నేను అభినందిస్తున్నాను అని ప్రధాని మోడీ రాసుకొచ్చారు. ఇక, ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరిగిన రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నాను అని సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియా వారికి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను అన్నారు. కాగా, ప్రజల సహకారంతో, కేంద్రం మద్దతుతో పక్కా ప్రణాళికతో అందరికీ అవకాశాలు సృష్టించేలా, రాష్ట్రానికి చోదక శక్తిగా నిలిచేలా ఫ్యూచర్ సిటీ-గా రాజధాని అమరావతిని నిర్మిస్తాం అని హామీ ఇచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి సాధించి.. మాకు అండగా ఉన్న ప్రజల నమ్మకాన్ని నిలబెడతామని తెలుపుతూ.. ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని చంద్రబాబు వెల్లడించారు. మరోవైపు, రాజధాని అమరావతి నిర్మాణ పనులను ఏపీ ప్రభుత్వం వేగవంతం చేస్తుంది. ప్రధాని మోడీ చేతుల మీదుగా పునః ప్రారంభోత్సవం కార్యక్రమం పూర్తి కావడంతో పనులు వేగవంతం చేసింది. ఐకానిక్ భవనాల డిజైన్లు ఖరారు చేసేందుకు చర్చలు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే డిజైన్లు రూపొందిస్తున్న సంస్థలతో మంత్రి నారాయణ మాట్లాడుతున్నారు. సీఆర్డీయే కార్యాలయంలో నార్మన్ పోస్టర్, హాఫీజ్ కాంట్రాక్టర్స్, ఎల్ అండ్ టీ- సంస్థల ప్రతినిధులతో మంత్రి సమావేశం అయ్యారు. ఐదు ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హైకోర్టు భవనాల తుది డిజైన్లపై కసరత్తు చేస్తున్నారు. ఆయా భవనాల డిజైన్లను మంత్రి, అధికారులకు ఆర్కిటెక్చర్ సంస్థల ప్రతినిధులు వివరిస్తున్నారు.

## అమరావతి నిర్మాణం
# బాధ్యత కేంద్రానిదే

**-ఐదేళ్లుగా ఎందుకు ఆలస్యం చేశారో మోడీ చెప్పాలి**

**-సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ**



**తిరుపతి,మే3(నినాదం న్యూస్):** గత ఐదు సంవత్సరాలుగా అమరావతి పనులు ఆగిపోయినందుకు ప్రధాని నరేంద్ర మోడీయే బాధ్యత వహించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు.. పనులు ఆగిపోవడంపై ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. అమరావతి రీలాంచ్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.. తిరుపతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పది సంవత్సరాలకు రాజధాని నిర్మాణానికి పునాదిరాయి వేశారు.. అయితే, దేశంలో కొత్త రాజధాని నిర్మాణానికి కేంద్రం నిధులు ఇవ్వాల్సింది.. అలా ఇవ్వకుండా అప్పు ఇప్పించడం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.. అమరావతి పునఃనిర్మాణం సభలో ప్రధాని మోడీ ప్రత్యేక హోదా మాట ప్రస్తావనే లేదని దుయ్యబట్టారు నారాయణ.. మరోవైపు.. కేంద్ర ప్రభుత్వం కుల గణన చేయడాన్ని సీపీఐ స్వాగతిస్తోందన్నారు నారాయణ.. 2029 కల్లా కుల గణన పూర్తిచేసి బీసీ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.. రాష్ట్రంలో కోడికత్తి, వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులు అలానే ఉన్నాయి.. ఆ కేసులను కూడి నిగ్గు తేల్చాలి అని సూచించారు. ఏపీ అభివృద్ధి పథాన్ని మెరుగు పరుస్తుందని నేను విశ్వసిస్తున్నాను. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజలకు, రాజధాని రైతులకు, కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన ప్రభుత్వ యంత్రాంగానికి, అధికారులకు, మంత్రులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లిన మీడియా, సోషల్ మీడియాకి కృతజ్ఞతాపూర్వక నమస్కారాలు తులిపారు.

# భీమవరంలో మతిస్థిమితం లేని వ్యక్తి హల్‌చల్

**కత్తితో పీకకోసుకుని బలవన్మరణం**



**భీమవరం,మే3(నినాదం న్యూస్):** భీమవరంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి రోడ్డుపై హల్‌చల్ చేశాడు. అతడు చేస్తున్న పని చూసి అంతా అవాక్కయ్యారు. ఏం జరుగుతుందో తెలిసే లోపే అతడు రక్తపుమడుగులో పడి ఉన్నాడు. అతడి దగ్గరకు వెళ్లడానికి కూడా ఎవరూ సాహసం చేయలేకపోయారు. ఆ వ్యక్తి చేస్తున్న పనిని చూస్తూ కూడా ప్రజలు, స్థానికులు పట్టించుకోలేదు. చివరకు అందరూ చూస్తుండగానే ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. శనివారం ఉదయం నడిరోడ్డుపై వచ్చిన మతిస్థిమితం లేని వ్యక్తి తనతో పాటు- కత్తిని తెచ్చుకున్నారు. జనాల మధ్యలో నిలబడి తన పీకను తానే కోసుకునేందుకు ప్రయత్నించాడు. ఇదంతా కూడా అక్కడే ఉన్న జనం చూస్తున్నప్పటికీ కూడా దగ్గరకు వెళ్లలేదు. అతడు చేసే పనిని చూస్తూ నిలబడ్డారే తప్ప ఆపే ప్రయత్నమూ చేయలేదు. దీంతో ఆ మతిస్థిమితం లేని వ్యక్తి నడిరోడ్డుపై పీకకోసేసుకున్నాడు. తీవ్ర రక్తస్రావం అవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయాడు. పరిస్థితి విషమించడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఉండికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అయితే ఆ వ్యక్తి తొలుత యనమదుర్రు డ్రైన్‌లోకి దూకగా.. అతడిని పోలీసులు రక్షించారు. ఆ తరువాత మల్లిప్లెక్స్ ఎదుట కత్తితో హల్‌చల్ చేశాడు. కాలు దగ్గర కోసుకున్నాడు కూడా. అనంతరం పీకకోసుకోవడంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అతడి వివరాలు సేకరించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు.

# పెంచలకోన బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన మంత్రి ఆనం**



**నెల్లూరు,మే3(నినాదం న్యూస్):** పెంచలకోన పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశాలు జారీచేశారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాట్లు- చేయాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. 12 రోజుల పాటు- కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు నెలల క్రితం పులి సంచరిస్తోందని సోషల్ మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అర్చకుల సూచనల మేరకు ఆగమ శాస్త్రం ప్రకారం బ్రహోత్సవాలకు ఏర్పాట్లు- చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

# అమరావతి పునర్నిర్మాణం ఓ పెద్ద మైలురాయి

**-రాజధాని రావడం వైకాపాకు ఇష్టం లేదు**

**-ఇప్పటికైన ప్రజలకు క్షమాపణ చెబితే మేలు**


**-మీడియా సమావేశంలో మంత్రి కొలుసు పార్థసారథి**



**విజయవాడ,మే3(నినాదం న్యూస్):** ఏపీ రాజధాని అమరావతి అంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కడుపు మంట అంటూ మంత్రి కొలుసు పార్థసారథి ఫైర్ అయ్యారు.. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆయన.. అమరావతి రీలాంచ్ కార్యక్రమంపై స్పందిస్తూ.. రాజధాని పునఃప్రారంభ పనులు గొప్పగా మొదలయ్యా యన్నారు.. అమరావతిపై విషం చిమ్మిన స్వార్థపరులు ఇప్పటికైనా పశ్చాత్తాపం వ్యక్తం చేయాలని సూచించారు.. అలా చేస్తే.. తెలుగు ప్రజలు క్షమించక పోయినా.. దేవుడు వారిని క్షమిస్తారని వ్యాఖ్యానించారు.. ఇక, అమరావతి రీలాంచ్ సభకు వచ్చేందుకు వాహనాలు సరిపోక వేలమంది గ్రామాల్లో ఉండిపోయారని తెలిపారు.. సభలో సీఎం చంద్రబాబు నాయుడు పనితీరుపై ప్రధాని నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంపై ఆయనకు ఉన్న కమిట్‌మెంట్‌ను తెలియజేస్తాయన్నారు పార్థసారథి.. అమరావతి శక్తిని సాక్ష్యాత్తు ప్రధాని మోడీ గుర్తించి కీర్తించారు.. అమరావతి దేవతల రాజధాని అని మోడీ పేర్కొన్నారని గుర్తుచేశారు.. కానీ, అమరావతి భ్రమరావతి అని గత పాలకులు వ్యాఖ్యానించారని మండిపడ్డారు.. గత పాలకులు అమరావతి ప్రాధాన్యతను అవసరాన్ని ఇప్పటి-కై-నా గుర్తించాలని సూచించారు.. ఇక, అమరావతి సభ సమయంలో అగ్ని ప్రమాదం వెనుక ఎవరైనా ఉంటే దానిపై పోలీసులు విచారణలో గుర్తిస్తారని తెలిపారు. అమరావతిని రాజధానిగా రాష్ట్ర ప్రజలు గుర్తించారు.. వైసీపీ గుర్తించాల్సిన అవసరం లేదు.. గుర్తించాలానే ఆలోచన విధానం వారికి లేదన్నారు.. అమరావతి అంటే వైసీపీకి కడుపు మంట అంటూ ఫైర్ అయ్యారకు.. మరోవైపు.. అమరావతికి చట్ట బద్ధత కల్పించే అంశంపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటు-ందని తెలిపారు మంత్రి కొలుసు పార్థసారథి..

# యువతి హంతకుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**-న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళనతో ఉద్రిక్తత**




**విజయవాడ,మే3(నినాదం న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో ఉద్రిక్తత నెలకొంది.. ఇటీవల ఏ కొండూరు గ్రామానికి చెందిన వెంపాటి మధుమిత (22) అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు.. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామంలో అనుమానాస్పద స్థితిలో ఉరి వేసుకొని ప్రాణాలు వదిలారు.. మృతురాలు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ ఉండేది.. మృతురాలు మధుమిత అమ్మమ్మ గారి ఊరు తెల్లదేవరపల్లి గ్రామం కాగా.. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన బోల్లిపోగు ప్రతాప్ అనే వ్యక్తి తమ కూతురిని తీసుకెళ్లి చంపి ఉరి వేసినాడని ఆమె తల్లిదండ్రులు వెంపాటి పాపారావు, లావణ్య ఆరోపిస్తున్నారు దీంతో, ప్రతాప్‌ని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు..అయితే, ప్రతాప్‌పై సరైన సెక్షన్స్ నమోదు చేయకుండా కేసు పెట్టారని.. ప్రతాప్ పై మర్డర్ కేసు నమోదు చేయాలంటూ తిరువూరు ప్రధాన రహదారిలో ఆందోళనకు దిగారు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు.. మధుమితకు న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించారు.. దీంతో.. రోడ్డుకు ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి.. న్యాయం చేసేవరకు కదిలేదు లేదని పోలీసులకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు మధుమిత కుటుంబ సభ్యులు, బంధువులు.. అయితే, రోడ్డుపై బైఠాయించిన వారిని లాగేయడంతో ఇరువురి మధ్య తోపులాట, వాగ్వా దంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిపోయింది.. ఇక, మధుమిత కుటుంబ సభ్యులను పోలీసు స్టేషన్ కి తరలించారు పోలీసులు.. మరోవైపు.. చనిపోవడానికి మధుమిత సెల్ఫీ వీడియో తీసుకోవడం.. అది బయటకు వచ్చింది.. నన్ను మా నాన్న చాలా బాగా చూసుకున్నాడు.. నా వల్ల ఎవరికీ ఇబ్బంది ఉండకూడదు అంటూ.. సెల్ఫీ వీడియోలో పేర్కొంది.

# విశాఖ జంట హత్యల కేసును ఛేదించిన పోలీసులు

**-హంతకుడు ప్రన్నకుమార్ మిశ్రా అరెస్ట్**


**-డబ్బుకోసమే హత్యచేసినట్లు సిపి వెల్లడి**



**విశాఖపట్టణం,మే3(నినాదం న్యూస్):** విశాఖలో కలకలం రేపిన దువ్వాడ జంట హత్యల కేసును పోలీసులు ఛేదించారు.. దువ్వాడ పీఎస్ పరిధిలో జరిగిన వృద్ధ దంపతుల డబుల్ మర్డర్ కేసులో నిందితుడ్ని అరెస్ట్ చేశారు. అప్పు తీర్చాలని అడిగినందుకు యోగేంద్ర బాబు, లక్ష్మీల హత్య చేసినట్లు విచారణలో తేల్చారు ఆర్థిక లావాదేవీలతో పాటు- వివాహేతర సంబంధం కూడా కారణమని గుర్తించారు.. నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రా.. హత్యకుగురైన లక్ష్మీతో వివాహేతర సంబంధం ఏర్పరుచుకున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి విస్తు పోయే నిజాలు వెల్లడించారు.. ఈ కేసులో అంతర్జాతీయ స్థాయిలో నేరాలకు పాల్పడ్డ వ్యక్తి నిందితుడిగా గుర్తించాం అన్నారు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణమని తేల్చిన పోలీసులు... నిందితుడు ప్రసన్న కుమార్ మిశ్రాకు యోగి బాబు దంపతులతో కొన్ని ఏళ్లుగా పరిచయం.. మిశ్రా భార్యకు లక్ష్మితో స్నేహం ఉండేది.. అయితే, కోవిడ్ సమయంలో మిశ్రా భార్య మృతి చెందడంతో.. అనంతరం లక్ష్మితో సన్నిహితంగా మెలిగాడు మిశ్రా.. నిందితుడు ఒడిశా రాష్ట్రం పూరీకి చెందినవాడిగా గుర్తించారు.. 2012లో దుబాయిలో ఓ జ్యువెలరీ షాప్ లో పని చేస్తూ దొంగతనం చేస్తూ పట్టుబడ్డ మిశ్రా.. 5 ఏళ్ల పాటు జైలు శిక్ష అనుభవించి.. ఇండియాకు తిరిగి వచ్చాడు.. అయితే, అప్పులు పెరిగిపోవడంతో.. ఐదు లక్షల రూపాయల అప్పు తీర్చటానికి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు నిందితుడు.. లక్ష్మి మృతదేహం నుండి 4.5 తులాల బంగార ఆభరణాలు, స్కూటీ- దొంగలించాడు.. దొంగలించిన సొత్తును పూరీలో అమ్మి సొమ్ము చేసుకున్నాడని.. నిందితుడు వద్ద నుండి నాలుగు లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నామని.. ఈ కేసు ఛేదించటానికి 10 బృందాలు నియమించినట్టు విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడించారు..

# వివాహేతర సంబంధంతో హత్య

**విశాఖపట్టణం,మే3(నినాదం న్యూస్):** భీమిలి మండలం దాకమర్రి వివాహిత హత్య కేసును కూడా పోలీసులు ఛేదించారు.. హత్య చేసిన క్రాంతి కుమార్ ను అరెస్టు చేశారు.. మొత్తం 6 బృందాలుగా ఏర్పడి కేసును కొలిక్కి తీసుకొచ్చారు.. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ.. మృతురాలు వెంకటలక్ష్మి కి క్రాంతి కూమార్ కు వివాహేతర సంబంధం ఉన్నట్టు తేలిందన్నారు.. క్రాంతి కూమర్ కు అప్పటికే ఇద్దరు భార్యలు ఉన్నారు.. క్రాంతి కూమార్ రెండో భార్యతో మృతురాలి ఇంటి పక్కన ఉండే వాడు.. కాంత్రికూమార్ కు మృతురాలికి మధ్య స్నేహం కుదిరింది... క్రాంతి కూమార్ మృతురాలు వెంకటలక్ష్మితో వివాహేతర సంబంధం ఏర్పడడంతో రెండో భార్యతో వెంకటలక్ష్మికి గొడవలు జరిగాయి.. ఈ నేపథ్యంలో రెండో భార్యను వేరే బ్లాక్ కు మార్చాడు.. అయినా వెంకటలక్ష్మి తో వివాహేతర సంబంధం కొనసాగించాడు .. ఈ విషయంలో మొదటి భార్య



రెండో భార్యతో తరచు గొడవలు జరిగాయి.. మరో వైపు వెంకటలక్ష్మి తనతోనే ఎక్కువ సేపు గడపలని.. తనతోనే ఉండాలని ఒత్తిడి తీసుకొచ్చింది.. దీనితో ఎలాగైన వెంకటలక్ష్మిని వదిలించుకోవాలని చంపాలని నిర్ణయం తీసుకున్నాడు.. వెంకటలక్ష్మిని బయటకు వెళ్లదామని తీసుకెళ్లాడు.. ఐస్ క్రీమ్ తిని బండిలో పెట్రోల్ కొట్టించాడు.. తర్వాత బాటిల్లో పెట్రోల్ తీసుకున్నాడు.. తనను చంపేందుకు పెట్రోల్ కొట్టించి తన చేతికే ఇచ్చాడు .. ఇంటి వద్ద పెట్రోల్ దొంగలు ఉన్నారని అందుకే బాటిల్లో పెట్రోల్ కొట్టించానని చెప్పాడు.. ఇక, శారీరకంగా కలుద్దామని దాకమర్రి లేవుట్ కి తీసుకెళ్లి కత్తితో గొంతు కోశాడు.. తర్వాత ఆమె ఒంటిపై ఉన్న నగలు తీసుకున్నాడు.. తర్వాత పెట్రోల్ పోసి తగలు పెట్టాడని సిపి వెల్లడించారు.

# పలు ఆస్పత్రులకు సూపరింటెండ్‌ల నియామకం



**అమరావతి,మే3(నినాదం న్యూస్):**రాష్ట్రంలోని పలు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వుల జారీ చేసింది. మొత్తం ఐదు జనరల్ ఆస్పత్రులకు సూపరింటెండెంట్‌లు, ఆరు మెడికల్ కాలేజీలకు ప్రిన్సిపాల్స్ నియమితులయ్యారు. ఒంగోలు జీజీహెచ్, శ్రీకాకుళం జీజీహెచ్, విజయవాడ జీజీహెచ్, తిరుపతి జీజీహెచ్, మచిలీపట్నం జీజీహెచ్‌లకు కొత్తగా సూపరింటెండెంట్‌ల నియామకం జరిగింది. అలాగే విశాఖ ఏఎంసీ, నెల్లూరు ఏసీపీఎస్ఆర్ కాలేజ్, కాకానాడ జీఎంసీ, నంద్యాల జీఎంసీ, కడప గవర్నమెంట్ కాలేజ్, స్విమ్స్ మెడికల్ కాలేజ్‌కు ప్రిపాల్స్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రేషన్‌కార్డు దారులకు శుభవార్త



**అమరావతి,మే3(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ పక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ పక్రియను పూర్తి చేయలేదు. ఈ క్రమంలో కేవైసీనీ చేసుకునేందుకు గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు- రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ పక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేక ఇబ్బందులు పడ్డారు. దీంతో రేషన్ డీలర్లపైనే ఆధారపడాల్సి వచ్చింది. కానీ ఈకేవైసీ చేసేందుకు కొందరు రేషన్ డీలర్లు డబ్బులు డిమాండ్ చేసినట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జూన్ 30 లోపు ఈ కేవైసీని దగ్గరలోని రేషన్ డీలర్ల వద్ద లేదా ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతను అలవర్చుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి**



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 03 (నినాదం న్యూస్):** నిత్యజీవితంలో ఎదురవుతున్న ఆర్థిక సమస్యలను ఎదుర్కొని సమర్థవంతంగా ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతను అలవార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ భూత్పూర్ మండల ప్రెసిడెంట్ కేసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మహబూబ్ నగర్ రూరల్ మండల పరిధి లోని ఇప్పలపల్లి గ్రామంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఎనిఐ ఆడి సంస్థ కొత్తకోట సమిష్టిగా నిర్వహించిన ఆర్థిక అక్షర కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఆర్థిక అక్షరాస్యత పై ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత నిపుణులు శశికళ రెడ్డి , శివుడు కళాజాత బృందం సభ్యులు నారా యణ, రాంబాబు మరియు గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమమునందు బ్యాంక్ సేవలు, బ్యాంకు నందు ప్రారంభించు వివిధ ఖాతాలు, పొదుపు ఖాతాలు, ఆర్డీ ఖాతాలు, ఎఫ్డి ఖాతాలు, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి సామాజిక భద్రత ఇన్సూరెన్స్ పథకాలు, కుటుంబ ఆర్థిక ప్రణాళిక చేయుకోవడం ఖర్చులను ప్రాధాన్యత ప్రకారము గుర్తించడము వంటి వాటిపై వివరించారు. అవసరం లేని ఖర్చులు పోస్ట్ పోన్ చేయడము మరియు ప్రైవేటు బ్యాంకులు వాటి వల్ల వ్యక్తులకు వచ్చే నష్టము, ప్రభుత్వ బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియంత్రణలో పనిచేయడం వల్ల ప్రజలందరికీ మేలు జరుగుతుందని ఈ సమావేశంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపాలిటీ పార్టీ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్ , విజయ్ కుమార్ గౌడ్, ఇప్పలపల్లి గ్రామ పెద్దలు కృష్ణయ్య , బంగారు ఆంజనేయులు, బుచ్చన్న , ఆంజనేయులు, ఆనంద, మధుకర్, బాల్ రెడ్డి, కాశీం తదితరులు ఈ సమావేశంలో పాల్గొని ఆర్థిక అక్షరాస్యత ద్వారా ప్రజలకు జరిగే వివిధ అంశాలను రిసోర్స్ పర్సన్స్ వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని స్థానిక వివో ఏ ఆధ్వర్యంలో విజయవంతంగా చేయడం జరిగింది. ఈ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వాహకులు ప్రాథమిక ఆరోగ్య సంస్థ, కార్యదర్శి కె కురుమయ్య , అరుణ్ మహేశ్వరి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ యాక్టివిటీస్ ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పోలోల శేఖర్ ఎన్నిక

**నియామక ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్**



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, మే 03(నినాదం న్యూస్):** సమాచార హక్కు చట్టం ఆక్టీవిస్ట్ ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షుడుగా పోలోల శేఖర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైనా పోలోల శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని,ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని,సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు.తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సైకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో, మే 03 (నినాదం న్యూస్):** భూత్పూర్ మండల సబ్ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు , మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, ఇతర నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు శనివారం ఎస్సైని శాలువా పూలమాలతో సన్మా సన్మానించారు. ఎస్సై చంద్రశేఖర్ భూత్పూర్ మండలంలో శాంతిభద్రతలు నెలకొల్పడంలో ప్రత్యేక చొరవ చూపుతూ ముందుకు వెళ్లడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ కుమార్ గౌడ్, కేంద్యాల మస్చందర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

**- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, మే03( నినాదం న్యూస్):** నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్‌లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్‌కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు.నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధిలో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్‌లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, స్థానిక నాయకులు ఫరీద్ ఖాద్రి, శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పలపల్లిలో బోర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 03 (నినాదం న్యూస్):** దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు అని గ్రామాల అభివృద్ధియే తమ లక్ష్యం అని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ రూరల్ మండల పరిధిలోని ఇప్పలపల్లి గ్రామంలో బోర్లను ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తమ పార్టీ తోనే సాధ్యమని ఆయన అన్నారు. గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని ఆయన సూచించారు. ఇప్పలపల్లి లో నీటి ఎద్దడి నివారణకు గ్రామస్తులు అడిగిన వెంటనే రెండు బోర్లను వేయించి సమస్యను పరిష్కరించగలిగామని అన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే వెను వెంటనే పరిష్కరిస్తామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూత్పూరు మండల అధ్యక్షులు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భూత్పూర్ పట్టణ అధ్యక్షులు నవీన్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విజయ్ గౌడ్, కౌకుంట్ల మండల నాయకులు కిషన్ రావు, ఇప్పలపల్లి గ్రామస్తులు బుచ్చన్న బంగారు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**నిజామాబాద్ ప్రతినిధి, మే 3 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు వై.ఓమయ్య, యూనియన్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 2025 మే 20వ తేదీన జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు సమ్మె నిర్వహింస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మికులపై పని భారం పెంచే విధంగా 12 గంటల పని విధానంతోపాటు, గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చే ఆలోచనలను విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. మెడికల్ కళాశాలలో బడ్జెట్ ను పెంచి కార్మికులను పెంచాలని, వీటితోపాటు మెడికల్ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 8 జాతీయ, పండుగ, ఆర్జిత సెలవులు ఇవ్వాలని నిజామాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని 1000 పడకలకు పెంచి శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బందిని పెంచడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సిని వెంటనే ప్రకటించి నూతన వేతనాలు అమలు చేయాలని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పి.హనుమండ్లు, కవిత పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి అర్హుల పేర్లలో నిరుపేదలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం

- **ఎన్నో ఏళ్లుగా పూరి గుడిసెలోనే జీవనం కొనసాగిస్తున్నామని లక్ష్మి ఆవేదన**
- **బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తాడికొండ శ్రీనివాసచారి**





**ఆళ్లపల్లి మే 3 నినాదం న్యూస్ :** ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇంటికల నెరవేరుస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు అర్హులైన నిరుపేదలను వదిలేసి తమకు అనుకూలమైన వారిని అర్హుల జాబితాలో చేర్చారంటూ ఆళ్లపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి ఆరోపించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు నిరుపేదలైన పూరి గుడిస ఉన్నటువంటి వారిని ఎంపిక చేసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీ ఇచ్చారాని, తీరా అర్హుల జాబితా పేర్ల లిస్టు చూస్తే మాత్రం కేవలం అరకొరా నిరుపేదలను గుర్తించి ,పూర్తిగా తమకు అనుకూలమైన భవనాలు ఉన్న వారిని ఎంపిక చేయడం, ముఖ్యంగా ఇందిరమ్మ కమిటీ కుటుంబ సభ్యుల పేర్లు రావడం ఏంటి అని వారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎద్దేవా చేశారు. అధికారులు మర్కోడు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి జాబితా లిస్టు ఏ గ్రామ సభ ఏర్పాటు చేయకుండానే ఫైనల్లా తయారు చేయడం ఇది ఎం తవరకు సమంజసమని ప్రశ్నించారు. పెద్దూరు గ్రామానికి చెందిన బైరగోని లక్ష్మి వారి భర్త పూరి గుడిసెలోని జీవనం కొనసాగిస్తున్నామని వారు బిజెపి పార్టీ నాయ కులకు వారి గోడును వినిపించారు. ఇంది రమ్మ ఇంటి జాబితా లిస్టును రద్దుచేసి, అధికా రులు గ్రామసభ ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి ఇల్లు లేని, పేదలను గుర్తించి, నూతన ఇందిరమ్మ ఇంటి జాబితా తయారు చేయాలని డిమాండ్ చేశారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర**



**ఆళ్లపల్లి మే 3 నినాదం న్యూస్ :** వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి వడగాలులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున,ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు.ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు.ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదలవద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పని చేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని,చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని త ద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడి బారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ సంఘమిత్ర కోరారు.

## ఘనంగా ఐఎన్టీయూసీ ఆవిర్భావ దినోత్సవం



**ఖమ్మం మే 3 ( నినాదం న్యూస్):** ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి సంజీవరెడ్డి భవనం వరకు భారీ ర్యాలీని జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర జెండా ఊపి ప్రారంభించారు తదుపరి జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ లో జెండా ఆవిష్కరణ చేసి కేకు కట్ చేసి కార్మి కులందరినీ ఈ పండుగని విజయవంతం గా నిర్వహించారు మే డే సందర్భంగా శ్రామిక్ మరియు శ్రమ శక్తి అవార్డు గ్రహీతలైనా ఖమ్మం జిల్లా నాయకులు పెద్దలు కొత్త సీతారాములుని మిషన్ భగీరథరాష్ట్రఅధ్యక్షులు రాములుని వలాలా ఉపేందర్ (327) యూనియన్ నుం డి మరియు అంగన్వాడీ ఆశా వర్కర్ రాష్ట్ర నాయకురాళ్ళు అయిన విజయ ని కరుణ ని భవాని ని సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమం ముఖ్య అతిథులు గా కొత్త సీతా రాములు జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర చౌదరి పమ్మి వెంకటేశ్వరరావు గారు మహిళా రాష్ట్ర ఐ ఎన్టియుసి ఉపాధ్యక్షురాలు కొండా పద్మ గ పార్లమెం టరీ ఆటో యూనియన్ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జిల్లాలో ఉన్న 26 విభాగాల నాయకులు కార్మికులందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారు

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, మే 3 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 7 నుండి జరగబోయే అందాల పోటీలకు వ్యతిరేకంగా ఐక్యవేదిక ఆధ్వర్యంలో వార్డులలో శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి,ఐద్వా,మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాతఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలు అంజలి, పిడిస్ యు జిల్లా కమిటీ సభ్యుడు మైపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో జరగబోయే అందాల పోటీలను రద్దు చేయాలని, ఇదివరకు ఎప్పుడూ జరగని అందాల పోటీలకు ఇప్పుడు ప్రభుత్వం ప్రోత్సహించడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్నాయని అన్నారు. ఇప్పటికే అనేక రకాల అఘాయిత్యాలు మహిళలపై జరుగుతున్నాయన్నారు. రోజు రోజుకి హింస పెరుగుతున్న క్రమంలో ఈ పోటీలు నిర్వహించడం కరెక్ట్ కాదని.ఈ పోటీ వల్ల ప్రభుత్వానికి ఎలాంటి లాభం లేదని తెలిపారు. పెట్టుబడిదారులకు అమ్మాయిల అర్ధనగ్న ఫోటోలతో బిజినెస్ చేసుకోవడానికి ఉపయోగపడతాయి తప్ప మరి దేనికి ఉపయోగపడవని అన్నారు. దీన్ని రద్దు చేయాలని. అన్ని మహిళా సంఘాలు కోరుకుంటున్నాయన్నారు.లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు నిర్వహిస్తామని. ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సంధ్య,సునంద,పద్మ,ఐద్వా జి ల్లా కమిటీ సభ్యురాలు మాధవి,కళ తదితరులు పాల్గొన్నారు.

## పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ఊపిరిలాంటిది

**అన్నం ప్రవీణ్ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు**



**జమ్మికుంట, మే 3 (నినాదం న్యూస్):** ప్రజాస్వామ్య దేశంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని దేశంలో నాలుగో స్తంభ మైన మీడియా ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవ బడుతుందని నిజాయితీగా నిష్పక్షత పాతంగా ప్రజలకు వార్తలను అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టులం దరికీ పత్రిక స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు అని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు అన్నం ప్రవీణ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రెస్ లేదా ఎలక్ట్రానిక్ మీడియా మాధ్యమాలు ప్రజలకూ, ప్రభుత్వానికీ మధ్య వారధిగా పని చేస్తుంది. ప్రజల సమస్యలు, అభిప్రాయాలు ప్రభుత్వానికి తెలియ జేయడం, ప్రభుత్వ చర్యలను ప్రజలకు వివరించడం బాధ్యతగా చేస్తుంది. మీడియా ప్రజల్లో చైతన్యం కలిగించడంలో, అవినీతిని బయట పెట్టడంలో, ప్రజాస్వామ్యాన్ని బలపర్చడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నదని అభిప్రాయపడ్డారు.జాతీయ చైతన్యం, సమగ్రతకు తోడ్పాటు అందిస్తూ, సామాజిక బాధ్యత వైపు సమాజాన్ని నడిపిస్తుంది. మీడియా ప్రతీ రంగంలో కీలక భూమిక పోషిస్తూ జ్ఞానాన్ని పెంచుతుందని అన్నారు. వివిధ అంశాలపై డాక్యుమెంటరీలు, న్యూస్ స్పెషల్స్ ద్వారా ప్రజలకు విజ్ఞానం అం దుతుంది. ప్రజల మెరుగైన జీవితం కోసం దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పత్రికా స్వేచ్ఛ వర్ధిల్లాలి, ప్రజా స్వామ్య వ్యవస్థలో పత్రికలు ఎటువంటి ఒత్తిడికి గురి కాకుండా నిజాన్ని నిర్భయంగా ప్రజలకు తెలియజేసే స్వేచ్ఛను కలిగి ఉన్నాయి అని అన్నారు. స్వతంత్రంగా పనిచేసే హక్కును కలిగి ఉన్నాయని ప్రజలకు నిజాన్ని నిజాయితీతో అందించి నిజాన్ని నిర్భయంగా ధైర్యంగా చెప్పడమే స్వేచ్ఛా. నిజాయితీ, బాధ్యత, నైతికత మీడియా వ్యవస్థకు పునాది. పత్రికా స్వేచ్ఛను పరిరక్షించటం మన సమాజ బాధ్యత అని తెలిపారు.

# అసత్య ప్రచారాలతో పార్టీని బదనాం చేస్తే సహించేది లేదు

**అర్హులకే ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ నేత మూడెత్తుల మల్లేశం**



**జమ్మికుంట, మే 3 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండలం రాచపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూడెత్తుల మల్లేశం కమిటీ మెంబర్లతో మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇల్లంద కుంట మండలంలో ఒక దినపత్రిక రిపోర్టర్ గా పనిచేస్తున్న మూడెత్తుల శివకుమార్ అనే వ్యక్తి తన సొంత లాభం కోసం అతను పనిచేస్తున్న పేపర్లో రాచపల్లిలోని ఇందిరమ్మ కమిటీని కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడానికి వార్తలు రాస్తున్నాడు అని నిజానికి నిజమైన ఇంద్రమ్మ లబ్ది దాని పేర్లు ఇంకా లిస్టు ఫైనల్ కాలేదనీ అధికారుల పర్యవేక్షణలో ఉందనీ ఒక బూత్ కి తొమ్మిది మంది సభ్యుల పేర్లు నమోదు చేశారనీ తెలిపారు. అలా రాచపల్లిలో రెండు బూతులు ఉన్నవని రెండు బూతులకి 18 మంది ఇంద్రమ్మ లబ్ధిదారులు వాటిని ఇందిరమ్మ కమిటీ ఫైనల్‌గా సెలెక్ట్ చేసి పంపించడం జరిగిందని పేర్కొన్నారు. అధికారులు వచ్చి ఇందిరమ్మ లబ్ధిదారుల ఇంటికెళ్లి వాళ్ళ స్థితి గతులను ఆలోచించి సెలెక్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఏది జరగకుండా ఏదో పాత లిస్టు తీసుకొచ్చి అతనికి ఇందిరమ్మ ఇల్లు రాలేదు అనే ధోరణిలో ఇలా రాస్తు కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నాడు అని ఆరోపించారు. అలాగే క్రిమినల్ కేసు కూడా పెట్టడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మూడెత్తుల మల్లేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అరెల్లి మోహన్, బెల్లం ఐలయ్య,మోత్కూరి రాజు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ నామ పర్యటనలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా, తాటి





**దమ్మపేట, మే 3( నినాదం న్యూస్):** ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, తెలంగాణ తొలి ట్రైకార్ చైర్మన్ మరియు మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుతో కలిసి అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా అబ్బుగూడెం గ్రామంలో పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడి ఇటీవలే జరగగా శనివారం వారి నివాసానికి వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మర్రిగూడెం గ్రామంలో వీరబోయిన వెంకటేశ్వర్లు నాన్న ఇటీవలే మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ క్రమంలోనే బుచన్నగూడెం గ్రామంలో పలగాని పుల్లయ్య మనవడు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి, వగ్గెల పూజ, ములకలపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు, భారత రాంబాబు, కొత్తూరు వెంకటేశ్వరరావు, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, రాఘవులు, గోపాల్, వెంకటేష్, వేణు, చల్ల రాంబాబు, భూపతి శ్రీను, తదితరులు ఉన్నారు.

## ప్రధాని మోదీకి పాలాభిషేకం



**కీసర ప్రతినిధి, ఏప్రిల్ 3, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ బీజేపీ శాఖ అధ్యక్షులు కొండబోయిన నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న జాతీయ జనగణన కులగణన కాస్ట్ సెన్సస్‌ను స్వాగతిస్తూ, భారత ప్రధాని నరేంద్ర మోదీకి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాట్లాడుతూ, జనగణనతో పాటు కులగణన ఆర్డినెన్స్‌ను కేంద్ర కాబినెట్ ఆమోదించిన నేపథ్యంలో ప్రధాన మంత్రి మోదీకి పాలాభిషేకం చేయడం ఒక గర్వకారణమైన విషయం అని అన్నారు. ప్రజల అభిప్రాయాలను, పరిస్థితులను తెలుసుకునే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం అభినందనీయం అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో 60 సంవత్సరాలుగా ఆలస్యం అయిన ఎన్నో పనులను మోదీ ప్రభుత్వం కేవలం పది సంవత్సరాల్లోనే పూర్తి చేసి చూపిందని పేర్కొన్నారు. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్ అనే నినాదంతో దేశ ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న బీజేపీ ప్రభుత్వం పట్ల ప్రజల విశ్వాసం పెరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా, కులగణన అమలుతో ఓబీసీలకు విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో మరింత అవకాశాలు కలుగుతాయని, వారు సమాజంలో మరింత ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, జిల్లా కార్యదర్శి గణపురం శ్యామసుందర్ శర్మ, సీనియర్ నాయకులు జంగారెడ్డి, రవీందర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వర్, వోల్లాల శ్రీనివాస్ గౌడ్, జూపల్లి నరేష్, ఏనుగు మహేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సతీష్ రెడ్డి, టెస్లా శ్రీనివాస్ , రాజశేఖర్, భరత ముదిరాజ్, మధు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, మే 3(నినాదం):** నర్సంపేట పట్టణం ద్వారక పేట కు చెందిన గంధం బిక్షపతి –హేమ దంపతుల కుమారుడు గంధం రాహుల్ – ఐశ్వర్య ల వివాహం హనుమకొండలోశనివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి, వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, చింతల సాంబరెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య,మాజీ ప్రజా ప్రతినిధులు, గట్ల రజిని కుమార్, మోతె వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన సీఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**నర్సంపేట, మే 3(నినాదం):** నర్సంపేట పట్టణ నూతన సీఐగా పదవి బాధ్యతలను చేపట్టిన లేతాకుల రఘుపతి రెడ్డి ని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ బృందం శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మసూద్, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అయూబ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు దూదేల సాంబయ్య, వేముల సారంగం, నర్సంపేట పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి చిప్ప నాగ, నాంపల్లి వెంకటేశ్వర్లు,నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజ్ మురళీ, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, నాగుర్లపల్లి మాజీ సర్పంచ్ రాజహంస తదితరులు పాల్గొన్నారు.

**బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..**



నర్సంపేటకు చెందిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సీఐ లేతాకుల రఘూత్తం రెడ్డి ని జిల్లా అధ్యక్షులు సొల్తి సారయ్య గౌడ్, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ఆనంతుల రమేష్ గౌడ్ శాలువ, బొకే లతో ఘనంగా సన్మానం చేశారు. అలాగే మునిసిపల్ కమీషనర్ గా పదోన్నతి పొందిన నాగరాజు ను తన కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపగాని వెంకట్ గౌడ్, సాంబరాతి మల్లేశం, గండు రవి గౌడ్, చీర వెంకట్ నారాయణ, బైరి నాగరాజు, రామగోని శ్రీనివాస్, అశోక్, కుమారస్వామి గౌడ్ పాల్గొన్నారు.

## అనంతగిరి అయ్యప్ప ఆలయానికి దక్కిన గౌరవం



**కోదాడ(అనంతగిరి),మే 3 నినాదం న్యూస్:** అనంతగిరి మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయానికి అరుదైన గౌరవం దక్కింది. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలోని అయ్యప్ప దేవాలయాలలో సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పడిపూజలు,హోమాల కార్యక్రమాల అమలులో అనంతగిరి దేవాలయం ముందంజలో ఉండడంతో ఆలయానికి మెమొంటో అవార్డులను శనివారం హైదరాబాద్ కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో అందించారు. ఈ అవార్డుల సత్కారంలో జాతీయ అధ్యక్షులు రాజేష్ పాండే గురుస్వామి, కేశవ గురుస్వామి, రాంప్రసాద్ గురుస్వామి, నాయిని వెంకన్న గురుస్వామి, యరసాని కుమార్ ,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పాత గోల్ తండా బంగారు మైసమ్మతల్లి జాతర ఖరారు



**కోదాడ(అనంతగిరి), మే 3 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల పరిధిలోని పాత గోల్ తండా గ్రామ సమీపంలో ఉన్న బంగారు మైసమ్మ తల్లి జాతర ఈనెల 31 జూన్ 1,2వ తారీకు ఖరారు చేసినట్లు కమిటీ సభ్యులు నిర్ణయించుకున్నారు. మూడు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఆలయాన్ని జాతర సమయంలో విద్యుత్ దీపాలతో ముస్తాబు చేస్తున్నట్లు తెలిపారు.వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సర్వం సిద్ధం చేస్తున్నట్లు కమిటీ సభ్యులు అన్నారు. ఈ సమావేశంలో... బానోతు రవిచంద్ర, బానోతు నాగ, సైదులు, సేవ్య, వస్త్రం, హనుమ, వేణు, బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## కిష్టరాయినిపల్లిలో పల్సర్ బైక్ దగ్ధం



**చింతపల్లి, మే3 (నినాదం న్యూస్):** మండలంలోని కిష్టరాయినిపల్లి గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు పల్సర్ బైక్ ను దగ్ధం చేసినట్లు ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు. కిష్టరాయినిపల్లి గ్రామానికి చెందిన మోర శ్రీరాములు తన పల్సర్ బైక్ను తన ఇంటి ముందు ఉన్న గ్రామపంచాయతీ ముందు తన మోటార్ సైకిల్ ను నిలిపి ఇంట్లోకి వెళ్ళాడు. అతని ఇంట్లో నిద్రిస్తుండగా సుమారు రాత్రి ఒంటి గంట సమయంలో అతని తండ్రి మోర రామచంద్రం బహిర్భూమికి వెళ్ళామని బయటకు రాగా గ్రామపంచాయతీ ముందు నిలిపి ఉంచిన అతని పల్సర్ బైక్ మంటల్లో మండుతుండగా చూసి తనకు చెప్పడంతో వెంటనే వెళ్లి మంటలను ఆర్పేశాడు.తన బైకును దగ్ధం చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని శ్రీరాములు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భీమనమోని యాదయ్య తెలిపారు.

## నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### • కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మే 03( నినాదం న్యూస్):** నేడు జరగనున్న నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం దురాజ్ పల్లి తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల ,తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, జి జి ఎస్ డబ్ల్యూ ఆర్ స్కూల్ కళాశాలలను అదనపు ఎస్పి నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు సందర్భంగా మాట్లాడుతూ నాలుగు పరీక్ష కేంద్రాలలో 890 మంది అభ్య ర్థులు హాజరుకానున్నారని మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష ఉంటుందని అభ్యర్థులు ఉదయం 11 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డు తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తెచ్చుకోవాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవరావు, ఎమ్మార్వోలు శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణయ్య, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ జయలత ,సూపర్ ఇంటెండెంట్లు పాల్గొన్నారు.

# మురుగు పారదు... కంపు వదలదు

- ఇబ్బంది పడుతున్న వృద్ధురాలు
- ఎంపీడీవో ఆఫీస్‌లో కంప్లైంట్ ఇచ్చినా ఫలితం శూన్యం.?



**కోదాడ (అనంతగిరి), మే 3 నినాదం న్యూస్:** చిన్న సమస్యకు కూడా ప్రజలు నెలలు తరబడి వేచి చూడాల్సి వస్తుంది.ఇంటి ముందు కాలువ దుర్వాసన వెదజల్లుతున్న అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన లింగం సీతమ్మ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మూడవ వార్డులో నివాసం ఉంటున్నానని ఇంటి ముందు డ్రైనేజీ కాలువ పూడిక తీయకపోవడంతో చెత్తాచెదారం చేరి దుర్వాసన వెదజల్లుతుందని,కాలువ నీరు కూడా ముందుకు పారడం లేదన్నారు. ఈ భయంకరమైన దుర్వాసనకు ఇంట్లోనే ఉండలేకపోతున్నాను అన్నారు. ఇదే విషయమై సంబంధిత కార్యదర్శికి మండల ఎంపీడీవో కార్యాలయంలో సైతం ఫిర్యాదు చేసి నెలలు గడుస్తున్న ఫలితం లేదన్నారు.

ఇప్పటికైనా అధికారుల స్పందించి కాలువ మరమ్మతులు చేపట్టాలని ఆమె కోరారు. ఇదే విషయమై స్థానిక కార్యదర్శి వీర ప్రభాకర్ ను వివరణ అడగగా... సమస్య తమ దృష్టికి వచ్చిందన్నారు. సమస్యను పరిష్కరిస్తామని నూతన కాలువ నిర్మాణం కూడా త్వరలోనే జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## కఠోర సాధనపై దృష్టిసారిస్తే విజయం సొంతం

- మదర్స్ ల్యాప్ విద్యార్థులను సన్మానించిన ఎస్పీ రావుల గిరీధర్



**వనపర్తి ప్రతినిధి, మే3 (నినాదం న్యూస్):** విలువైన సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే మీరు అనుకున్నది సాధించవచ్చని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా శనివారం విద్యార్థులను ఎస్పీ రావుల గిరిధర్ సన్మానించి అభినందించారు. ఈ పాఠశాలకు చెందిన కే.సింధుశ్రీ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. 14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద లాంటి మహాత్ములను ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాప్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ పాల్గొన్నారు.

## బీసీ నేత జక్కని సంజయ్ కుమార్‌కు ఘన స్వాగతం

- 5 నుంచి బీసీల మేల్కొలుపు యాత్రను విజయవంతం చేయాలి
- బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్‌కుమార్
- ఈ నెల 21, 22న వరంగల్‌లో యాత్ర
- బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికల భాస్కర్



**వరంగల్ ప్రతినిధి, మే 3(నినాదం):** బీసీల హక్కుల కోసం గత 12 సంవత్సరాలుగా పోరాడుతూ.. గతంలో కుల గణన సాధన కోసం ఆమరణ నిరహార దీక్షతో రాష్ట్రంలో కులగణన సాధించి. దేశ వ్యాప్తంగా కుల గణన సాధన కోసం ఢిల్లీలో పోరాడి తన స్వగ్రామానికి వెళ్తున్న బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ కు బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికల భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికిన వరంగల్ జిల్లా బీసీ ఆజాద్ ఫెడరేషన్ కమిటీను కాజీపేట ప్రారంభంలో స్వాగతం పలికి కాకతీయ యూనివర్సిటీ వరకు కార్లతో ర్యాలీ నిర్వహించి అనంతరం పూలే దంపతుల విగ్రహాలకు పాలాభిషేకం చేసి పుల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సత్కరించిన బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, ఆయనతో పాటు రజక రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే లకు ఘనంగా సన్మనించారు. ఈ సంజయ్ నేత మాట్లాడుతూ, కుల గణన సాధన కోసం గత 6 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్నామని, పలు మార్లు ఢిల్లీలో దీక్షలు చేశామని, జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేశామని, తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలలో పోరాటాలు చేశామని, దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను కలిసి వినతులు చేసి కుల గణన కోసం ఎన్డీఏ కూటమి, ఇండియా కూటమి పార్టీలను ఒప్పించమని చివరకు 22 రోజుల బీసీ ఆజాది సత్యాగ్రహ దీక్ష చేశామని ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి కుల గణన చేస్తామని ప్రకటించిం దని అన్నారు. ఈ విజయం మరింత బాధ్యతనుపెంచిందని రానున్న రోజుల్లో బీసీలకు విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటా అమలు కోసం పోరాటం చేస్తామని అన్నారు. కులగణన సరియైన పద్దతిలో జరిగేవరకు మా పోరాటాన్ని కొనసాగిస్తామ ని తెలిపారు. పల్లె పల్లెలో బీసీల పోరాటాన్ని బలోపేతం చేయడానికి ఈ నెల5నుంచి బీసీ మేలు కోలుపు యాత్ర చేస్తున్నామని యాత్ర ఈ నెల 21, 22 లలో హన్మకొండ, వరంగల్ జిల్లాలకు చేరుతుందని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదన్ రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి జినుకల లక్ష్మన్ రావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, బీసీ ఆజాది మహిళా సమాఖ్య మహిళా ఉపాధ్యక్షురాలు బూర రమాదేవి, జిల్లా సహాయ కార్యదర్శి చిదురాల సరస్వతి, జిల్లకార్యదర్శి పావుశెట్టి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతుల ఆసక్తి



**కోదాడ(అనంతగిరి),మే 3 (నినాదం న్యూస్):** మొన్న జరిగిన తీవ్రమైన గాలులకు మామిడి రైతులు కన్నీరు మున్నిరవుతున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు మాట్లాడుతూ ఈదురు గాలుల వల్ల తీవ్ర నష్టాన్ని చెవి చూసామని,ప్రతి సంవత్సరం పంట చేతికి వచ్చే సమయానికి గాలి వానలు రావటం వలన మామిడి కాయలు నేలపాలవుతున్నాయని దీనికనుకూలంగా పామాయిల్ సాగు చేయాలని ఆయా రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కోతుల బెడద దొంగల బెడద దళారీ వ్యవస్థలేని సాగు ఏదైనా ఉందంటే అది ఒక్క పామాయిల్ సాగే అని రైతులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.తమ తోటి రైతులు పామాయిల్ సాగు చేసి అధిక లాభాలను అందుకుంటున్నారని వారు కూడా పామాయిల్ సాగు చేయాలని తమ అభిప్రాయాన్ని తెలియపరిచారు.పామాయిల్ సాగువలన లాభాలే కాకుండా అటు పర్యావరణాన్ని కూడా రక్షించవచ్చని సీనియర్ విశ్లేషకులు పేర్కొంటున్నారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు మట్టపల్లి నరేష్,బాలేబోయిన లక్ష్మణ్,రైతులు పాల్గొన్నారు.

## భూభారతి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

### • అదనపు కలెక్టర్ రాంబాబు



**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), మే 03 (నినాదం న్యూస్):** మండలంలోని 5 నుండి 12 వరకు రెవెన్యూ గ్రామాల్లో నిర్వహించే భూభారతి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శనివారం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూభారతి చట్టం అమలు కోసం సూర్యాపేట జిల్లాలో గరిడేపల్లి మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకొని రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తర్వాత జూన్ 2 నుండి జిల్లాలో అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం రెవిన్యూ గ్రామ పరిధిలోని గ్రామాల రైతులు భూమి ఇతర సమస్యలపై పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టా, ఇనాం, లావుని, పోడు, సీలింగ్, భూధాన్, బాగా పంపకాలు, వారసత్వం, సాదా బైనామా కొనుగోలు, బహుమతి, దానం, ఓ ఆర్ సి, అసైన్మెంట్, కోర్టు ఉత్తరాలు తదితర సమస్యలపై రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని సమస్య పరిష్కరించుకోవాలన్నారు. ధరణిలోని పెండింగ్ సమస్యలన్నీ భూభారతిలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు డిఏఓ రాజేందర్ తహసిల్దార్ బండ కవిత, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, తబ్రేజ్, ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రైం డీసీపీని సన్మానించిన టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ రావు







**వరంగల్ మే3 ( నినాదం న్యూస్)** : హన్మకొండ క్రైం డీసీపీ జనార్ధన్ ని టీవైజేఎఫ్ (తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హన్మకొండ క్రైం డీసీపీ జనార్ధన్ కు టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు పూలబొకే అందించి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రైం డీసిపి జనార్ధన్ టీవైజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావును శాలువాతో సత్కరించారు. సమాజంలో పెరుగుతున్న నేరచరితను నిర్మూలించడానికి జర్నలిస్ట్ లు పోలీసులకు సహకరించాలని ఈసందర్భంగా డీసీపీ సూచించారు. ఈకార్యక్రమంలో టీవైజేఎఫ్ (తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ) రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గజ్జెల జీవన్ కుమార్ ,టీవైజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బి.మల్లేష్ , ఎం.రాజేష్ , టీవైజేఎఫ్ రాష్ట్ర కార్యాలయ ఇంఛార్జీ నర్సింహారావు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి

### • ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, మే 3(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ధర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ పథకం దేశవ్యాప్తంగా గిరిజన గ్రామాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం తీసుకువచ్చిన సమగ్ర ప్రణాళికని తెలిపారు. మొత్తం ?79,156 కోట్ల బడ్జెట్‌తో, 17 మంత్రిత్వ శాఖల భాగస్వామ్యంతో 25 రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. దేవరకొండ నియోజకవర్గంలో ఈ పథకం క్రింద చేపట్టాల్సిన గిరిజన గ్రామాలలో రోడ్లు, మినీ వాటర్ సప్లై ప్రాజెక్టులు, విద్యుత్ కనెక్షన్లు వంటి మౌలిక సదుపాయాలను వేగంగా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, మొబైల్ హెల్త్ యూనిట్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడం జరుగుతుందని వివరించారు. గిరిజన విద్యార్థులకు హాస్టళ్ల మెరుగుదల, మోడల్ స్కూళ్లు, డిజిటల్ లెర్నింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన చెంచు తెగల అభివృద్ధికి ప్రణాళికల రూపకల్పన చేయాలని అధికారులను సూచించారు.ఈ పథకం ద్వారా దేవరకొండ నియోజకవర్గంలోని గిరిజన సమాజాన్ని ఆర్థికంగా, సామాజికంగా ముందుకు తీసుకువచ్చేందుకు అనేక అవకాశాలు ఏర్పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజ్ కుమార్, ఆర్డీఓ రమణారెడ్డి, డిటిడిఓ చైత్రు నాయక్, ఏటిడిఓ శ్రీనివాస్,లతో పాటు వివిధ మండల స్థాయి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజా సమస్యల గొంతుకలే....

- తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** పత్రికలు ప్రజా సమస్యల గొంతుకలనీ , ప్రతి సంవత్సరం మే 3న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పత్రికా దినోత్సవం జరుపుకుంటారని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి అన్నారు. పత్రిక స్వేచ్ఛ దినం సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు కొన్ని సమయాల్లో తమ ప్రాణాలు సైతం పోతాయని తెలిసి కూడా నిజాయితీతో వార్తలు రాస్తారని.అయితే చాలా మంది ప్రపంచంలోని వివిధ మూలల నుండి వార్తలను ప్రజల ముందుకి తీసుకురావడానికి కఠినమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. 2025 ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం ఇతివృత్తం “ధైర్యవంతమైన కొత్త ప్రపంచంలో నివేదించడం – పత్రికా స్వేచ్ఛ మీడియాపై కృత్రిమ మేధస్సు ప్రభావం”. ఈ థీమ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు జర్నలిజం, మీడియా కార్యకలాపాలు పత్రికా స్వేచ్ఛను ఎలా పునర్నిర్మిస్తున్నాయో హైలైట్ చేస్తుందని జర్నలిజం భద్రత, స్వాతంత్ర్యానికి ముప్పు వరకు కృత్రిమ మేధ ద్వారా ఎదురయ్యే అవకాశాలు, నష్టాలపై దృష్టి పెడుతుందనీ ఆన్నారు.కృత్రిమ మేధ వల్ల ఉపయోగం ఉన్నప్పటికీ, ఫేక్ న్యూస్ కూడా వీటి ద్వారా వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని అన్నారు వివిధ సమస్యల పట్ల ప్రజల్లో చైతన్యం పెంచడానికి పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా పత్రికలు కీలక పాత్ర పోషించాయని ఇప్పుడు ఆ పాత్రను పత్రికలతో పాటు సోషల్ మీడియా కూడా పోషిస్తుందని పత్రికా స్వేచ్ఛకు అనేక దేశాలలో ముప్పువచ్చిన తరుణంలో 1997లో ఈ అవార్డును ఏర్పాటు చేశారనీ తెలిపారు.కరోనా కాలంలో పత్రికా రంగం బాగా దెబ్బతిందని ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా ఉండాలంటే పత్రికలు స్వతంత్రంగా పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

# పేరుకుపోతున్న చెత్త...

- పట్టించుకోని పంచాయతీ అధికారి.?






**కోదాడ (అనంతగిరి), మే 3 నినాదం న్యూస్:** ఇంట్లోనే రోజుల తరబడి చెత్త నిలువ ఉంటున్న సంబంధిత అధికారి కానీ సిబ్బంది కానీ పట్టించుకోవడంలేదని అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన రెడ్డబోయిన నీరేష్ బాబు ఆరోపించారు. మూడో వార్డులో నివాసం ఉంటున్నానని గత కొన్ని రోజులుగా చెత్త ఇంట్లోనే నిలవ ఉంటుందని అధికారులకు సిబ్బందికి చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ త్రాగునీరు సైతం రావడంలేదని ఇదే విషయమై అధికారులకు చెప్పిన సిబ్బందికి చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం

### • ఎస్పీ నరసింహ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 03 (నినాదం న్యూస్):** ఆదివారం జరగనున్న నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభ్యర్థులు వారికి సూచించిన సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ర్యాలీలు, సభలు, సమావేశాలు, డీజేలు, జిరాక్స్, సెంటర్లను మూసివేయాలని అన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ గుర్తింపు పొందిన కార్డును వెంట తెచ్చుకోవాలని అన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులను ఆభరణాలు, షూస్ ,సాక్స్ ,ఫుల్ హ్యాండ్ డ్రెస్సులు, ధరించకూడదని అన్నారు. పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల దూరంలో గుంపులుగా ఉండరాదని అన్నారు. అధికారులు సమన్వయంతో పరీక్షను విజయవంతం చేయాలని సూచించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

• బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నెమలి అనిల్‌కుమార్



**నాచారం, మే 3 (నినాదం న్యూస్) :** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మల్లాపూర్ డివిజన్ ఎస్వీ నగర్ స్ట్రీట్ నెంబర్ 1 లో నివాసం ఉండే కోటేశ్వరరావు అలియాస్ కోటేశ్ ఇంట్లోని ఎలక్ట్రికల్ పరికరాలు ఫర్నిచర్ వస్తువులు దగ్ధమయ్యాయి. విషయం తెలుసుకున్న మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నెమలి అనిల్ కుమార్ ఘటన స్థలానికి చేరుకుని కోటేశ్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. నిరాశ్రయులైన కోటేశ్ కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా చూస్తానని అనిల్ కుమార్ హామీ ఇచ్చారు.

## జనగణనతో పాటు కులగణన చేపట్టడం అభినందనీయం

• జేఎంసి బిజెపి అధ్యక్షుడు కమల్



**జవహర్‌నగర్, మే 3 (నినాదం న్యూస్):** దేశంలో జన గణనతోపాటు కుల గణన చేపట్టడం అభినందనీయమని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు కమల్ అన్నారు. శనివారం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల ఆనంద గౌడ్ మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్ ఆదేశాల మేరకు జిల్లా ఓబీసీ అధ్యక్షులు మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ మోదీ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా సభ్యులు రంగుల శంకర్ నేత పాల్గొని మాట్లాడుతూ 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ దేశంలో కులగణన చేపట్టలేదని బీసీల హక్కులను కాలరాయడం బీసీల రిజర్వేషన్లను అణిచివేయడమే కాంగ్రెస్ చరిత్ర అని జన గణనలో కులగణన చేర్చడం ద్వారా ప్రధానమంత్రి మోదీ ఈ దేశానికి అభినవ అంబేద్కర్‌లా నిలిచారని తెలిపారు. శాస్త్రీయ పద్ధతిలో అన్ని కులాల వివరాలు సేకరించి వారి సంక్షేమం కోసం ప్రణాళికలు రూపొందించాలని ఉద్దేశంతోనే కులగణన చేపట్టారని తెలిపారు. యావత్ భారతదేశం ప్రస్తుతం మోదీ ప్రభుత్వ సుపరిపాలన వైపే చూస్తుందని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమాల్లో బిజెపి ప్రభుత్వం ముందంజలో ఉందని తెలిపారు. పహల్గాం ఉగ్రగదాడి తర్వాత దేశం యావత్తు ఉగ్రవాదుల ఏరువేత విషయంలో భారతదేశ ప్రజలందరూ మోడీ ప్రభుత్వం వైపు నిలవడం ముదావహమన్నారు. అనంతరం బాలాజీ నగర్ చౌరస్తా వద్ద మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ బిజెపి వివిధ రాష్ట్ర జిల్లాల మోర్చాలతో పాటు వివిధ స్థాయిలో బాధ్యతలు కలిగిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీల పట్ల ప్రేమ వల్లే కులగణన

• రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** బీసీల పట్ల మోడీకి ఉన్న ప్రేమ, చిత్తశుద్ధి వల్లే కులగణన సాధ్యమైందని, కులాల లెక్కలు తీయడం ద్వారా బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు లభించనున్నాయని, ఇది బీసీల విజయం మాత్రమే కాదు.. దేశంలో ఓ కొత్త శకానికి నాంది అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ జనగణనతో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని శనివారం అయన స్వాగతించారు. హఫీజ్ పేట్ డివిజన్, మైత్రీ నగర్ కమాన్ వద్ద డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్ ఆధ్వర్యంలో రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలభీషేకం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. జనగణన, కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారన్నారు. చివరిగా 2011లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు. ఈ వివరాలు సేకరించడం ద్వారా వెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా, ఉద్యోగం ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు. జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు. మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, రమణయ్య, రామరాజు, అజిత్ కుమార్, మనోహర్, గణేష్ ముదిరాజ్, శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టాభిరామ్ రాజేష్ గౌడ్, వరప్రసాద్, ప్రభాకర్, శివరాజ్, శ్రీనివాస్, రాము సత్యనారాయణ రాజు, శ్రీనివాస్ యాదవ్, భాష శివ, అభిషేక్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఛలో ఏర్పుమళ్ళకు తరలిరండి



**కొడంగల్, మే 03 (నినాదం న్యూస్):** రేపు(నేడు) బొంరాస్ పేట్ మండలం లోని ఏర్పుమళ్ళ గ్రామంలో జరగబోయే అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బహుజనులు అధికసంఖ్యలో తరలిరావాలనీ దళిత బహుజన శ్రామిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగం సాయిలు అన్నారు. ఈసందర్భంగా కొడంగల్ మండలం లోని పెద్దనందిగామ గ్రామంలో ఛలో ఏర్పుమళ్ళ పోస్టర్ విడుదల చేశారు. ఈకార్యక్రమంలో శివ, శంకర్, సుధాకర్, కిష్టయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు

• సుందరీకరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**కాప్రా, మే 3 (నినాదం న్యూస్):** ఉప్పల్లోని నల్లచెరువు అభివృద్ధికి భారీగా నిధులు మంజూరైనట్టుగా కార్పొరేటర్ మందుములరజిత పరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో చెరువు అభివృద్ధికి, సుందరీకరణ పనులకు రూ.27 కోట్ల నిధులు మంజూరు చేసినట్టుగా చెప్పారు. శనివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అధికారులతో కలిసి ఉప్పల్ నల్ల చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో హైడ్రా డీఈ నాగరాజు, ఏఈఈ సత్యబాబు, తహశీల్దార్ సత్యబాబు యూనిస్, కాంగ్రెస్ నాయకులు బాకారం లక్ష్మణ్ లింగంపల్లి రామకృష్ణ, తుమ్మల దేవి రెడ్డి పాల్గొన్నారు.

# మంచినీటి సరఫరాకు బంధం కొమ్ము రిజర్వాయర్ సిద్ధం

• అతి త్వరలో మంచినీటి సరఫరా ప్రారంభం
• రూ.10 కోట్లతో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్
• 30 వేల జనాభాకు నీటి సరఫరా
• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**జిన్నారం/పటాన్ చెరు మే 03 (నినాదం న్యూస్):** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము కృష్ణ బృందావన్ కాలనీలో 20 లక్షల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన నూతన రిజర్వాయర్ ను అతి త్వరలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, జలమండలి అధికారులతో కలిసి రిజర్వాయర్ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పదేళ్ల క్రితం వరకు అమీన్‌పూర్ పరిధిలో నిత్యం మంచినీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారిని తెలిపారు. 2014 నుండి నేటి వరకు ప్రణాళికాబద్ధంగా నూతన రిజర్వాయర్లు నిర్మిస్తూ ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుభవంగా నూతన కాలనీలకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళికల సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే బంధం కొమ్ములో 20 లక్షల లీటర్ల సామర్థ్యం తో 10 కోట్ల రూపాయలతో 8 కిలోమీటర్ల పైపు లైన్ సామర్థ్యంతో 30 వేల మంది జనాభాకు మంచినీటిన అందించేందుకు రిజర్వాయర్ నిర్మించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో రిజర్వాయర్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఐదు రిజర్వాయర్ల నిర్మాణాలు చేపట్టగా మూడింటి నీ ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తు అవసరాల అనుగుణంగా రిజర్వాయర్లను నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, జలమండలి జిఎం సుబ్బారాయుడు, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, డీజిఎం చంద్రశేఖర్, మేనేజర్ పూర్ణేశ్వరి, సీనియర్ నాయకులు గోపాల్, ఉపేందర్ రెడ్డి, రాజు, కొల్లూరి మల్లేష్, యూసుఫ్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా ఉండి సమస్యలు పరిష్కరించుకుందాం





• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మే 3 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి, నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానికులకు కావలసిన మౌళిక వసతులు మంజీరా నీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ లీకేజీ, పార్క్ నిర్మాణం, స్మశాన వాటిక, ఆర్టీసీ బస్సు సౌకర్యం, పార్క్ నిర్మాణం, లబ్ధిదారులకు నోటీసులు జారీచేయడం వంటి సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనలో ఇప్పటికే దుండిగల్, బహదూర్ పల్లి తో అనేక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద మౌలిక వసతులను కల్పించడంతో పాటు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులతో పాటు ఇళ్లలోకి రాని వారికి కూడా అధికారులు వివరణ కోరుతూ నోటీసులు జారీచేస్తున్నారని, లబ్ధిదారులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు వివరిస్తూ నోటీసులకు జవాబులు ఇవ్వాలని అన్నారు. అధికారులు కూడా లబ్ధిదారులకు నోటీసులు ఇస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మౌలిక వసతులను పూర్తి స్థాయిలో కల్పించినట్లయితే డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉంటుందని, ఆ దిశగా అధికారులు పనిచేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు మౌలిక వసతుల కల్పించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, రాఘవేందర్ రావు, రజితా రవికాంత్, కొలన్ మీనా సునీల్ రెడ్డి, కో- ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, డబుల్ బెడ్ రూమ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, వాటర్ వర్క్స్ డిజిఎం చంద్ర మోహన్, టీడబ్ల్యూఎస్ ఈఈ రవీందర్, డిఈలు మారుతి, నర్సయ్య, ఏఈలు దుర్గా ప్రసాద్, కరుణాకర్, మున్సిపల్ మేనేజర్ పవన్, ఏఈ ప్రవీణ్, శానిటేషన్ ఇంచార్జ్ సుకృత, నాయకులు, కార్యకర్తలు, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తలారి రాము, ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, మహేష్, ప్రసాద్,భరత్, జ్యోతిక, ప్రవీణ సుల్తానా, కుమార్ బాబు, నందీశ్వర్, జ్యోతి, విద్యా మోహన్, నాసర్ పటేల్, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, ఉపాధ్యక్షులు రవీంద్రబాబు, మరియు కార్యవర్గ సభ్యులు జయరాజ్, మొజాహిద్, రిషి స్వామి, దమయంతి, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షా కేంద్రాల తనిఖీ





• ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ మల్కాజిగిరి, మే03(నినాదం న్యూస్):** నీట్ పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం తెలిపారు. శనివారం కూకట్ పల్లిలోని జెఎన్ టియు కాలేజీలో ఏర్పాటు చేసిన నీట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టరు గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు సులువుగా తెలిసేలా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రతి పరీక్షా హాలులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలించి ఎగ్జామ్ సెంటర్లోకి పంపాలన్నారు. మెడికల్ కిట్లు, అంబులెన్స్ అందుబాటులో ఉంచాలన్నారు.

అవసరమైన ఏర్పాట్లన్ని సజావుగా పూర్తి చేసారా అని కలెక్టరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్ టియు వైస్ ప్రిన్సిపల్ పద్మజ అధికారులు, ఆర్డీవో శ్యాంప్రకాష్ పోలీసు అధికారులు, పరీక్షా కేంద్రాలకు డ్యూటీ మేజిస్ట్రేట్లుగా నియమించిన కూకట్ పల్లి, దుండిగల్, బాలానగర్, మూడుచింతలపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ సర్కిల్ అభివృద్ధికి కృషి చేస్తా..

• ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, మే3 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్: రైల్వే ఉన్నత అధికారులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారుల సమన్వయంతో కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గం లోని రైల్వే సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్ జనప్రియ వద్దగల అదనపు ఆర్‌యుబి నిర్మాణం కొరకు పరిశీలించి మంజూరైన పనులను జూలై లో పనులు ప్రారంభిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.అదేవిధంగా బొల్లారం రైల్వే బజార్ వద్ద గల కొత్త బస్తి సమీపంలో రైల్వే టన్నెల్ నీరు వెళ్లే మార్గం ఇరుకుగా ఉండడంతో వర్షాకాలంలో నీటి ప్రవాహం ఎక్కువ ఉండడంతో లోతట్టు ప్రదేశంలో గల ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానిక పేద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైల్వే టెనల్ మార్గాన్ని వెడల్పు చేయాల్సిందిగా రైల్వే ఉన్నతాధికారులకు ఇక్కడి పరిస్థితిని వివరించగా అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ యొక్క కార్యక్రమంలో హైదరాబాద్ ఏడిఆర్ఎం రెహమాన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుద్ పవర్, శశాంక్ నామ్దేవ్, అరుణ్ శర్మ, కమర్షియల్ ఇన్స్పెక్టర్ లు సురేష్ ,పవన్, నాగలింగబాబు,బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ అనిల్ కిషోర్, లక్ష్మణ్ యాదవ్ శోభన్, పవన్, శరణగిరి, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, సురేష్, రైల్వే అధికారులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారెడ్డిపేటలోని భూమిని కాపాడండి



• అమీన్‌పూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత
• 1వ సర్వేనెంబర్ గల భూమి కబ్జాకు గురి
• కిష్టారెడ్డిపేట్ దళిత వాడ సంఘ నాయకుల ఆరోపణ

**జిన్నారం/పటాన్‌చెరు, మే 03 (నినాదం న్యూస్):** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలోని 1వ సర్వే నెంబరు గల భూమిని కాపాడాలంటూ మండల తహసిల్దార్ కి వినతి పత్రం కిష్టారెడ్డిపేట దళిత వాడ నాయకులు ప్రజా ప్రతినిధులు అందజేయడం జరిగింది. సుమారు 60 సంవత్సరాల నుండి మాల మాదిగ దళితవాడ నాయకుల సమాధులు ఉంటున్న 1వ సర్వే నెంబర్ యొక్క స్థలాన్ని కొందరు మైనార్టీ, కటిక సోదరులు కలిసి ఆ యొక్క స్థలాన్ని అర్ధరాత్రి సమయంలో జెసిబి తో ఆ యొక్క సమాధులను తొలగించడం జరిగింది. దళితవాడ సంఘ నాయకులు వెంటనే చేరుకొని ఆ యొక్క అన్యక్రాంతమైన భూమిని వెంటనే కాపాడాలని గ్రామ పెద్దలను సైతం కోరుతూ మండల అధికారి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి విషయంపై తహసిల్దార్ వెంటనే స్పందించి సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బందిని వెంటనే స్థలం పరిశీలించేందుకు పంపించి హద్దులు నిర్ణయించి వాటి యొక్క రెండు రోజుల్లో స్థలం యొక్క వివాదాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి ఎవరిది వారికి తేల్చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఏర్పుల కృష్ణ, టీ మాణిక్యం, బి రాములు, కృష్ణ, చీమలదారి ముత్యాలు, జంగులు, కే దుర్గయ్య, బి అశోక్, నర్సింగరావు, బిక్షపతి, శివ ప్రకాష్, దుర్గయ్య, దర్శన్, బాబురావు, మురళి, ప్రశాంత్, చిట్టి ప్రవీణ్, చిన్న, బి రాజు, శ్రీకాంత్, రామస్వామి, బి రవి, రాందాస్, ఈ లింగం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడైన పంతులుపై దాడి హేయమైన చర్య

• వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గాప్రసాద్



**జవహర్‌నగర్, మే 3 (నినాదం న్యూస్):** దివ్యాంగుడైన పంతులు పై దాడి హేయమైన చర్య అని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మోనార్ దుర్గ ప్రసాద్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ చౌరస్తాలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత నెల 15 తారీకున జవహర్ నగర్ బాలాజీ నగర్ పాతబస్తీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో దివ్యాంగుడైన పంతులు పై కొందరు వ్యక్తులు దాడి చేసి కుర్చీలో ఉన్న పంతులును కింద పడేసి గాయపరచాలని ఈ విషయంపై దివ్యాంగుడైన పంతులు జితేందర్ శర్మ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కానీ జవహర్ నగర్ పోలీసులు సమస్యను పరిష్కరించలేదని దివ్యాంగుల సంఘాలకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు దివ్యాంగులతో కలిసి మళ్లీ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఎస్సై సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంతవరకు ఏ స్పందన లేకపోవడంతో డిసిపి మల్కాజ్గిరి ఏసిపి కుషాయిగూడఆఫీసుకు వెళ్లి ఫిర్యాదు చేశామన్నారు. వారు సానుకూలంగా స్పందించినప్పటికీ కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో దివ్యాంగుడి పై దాడి చేసిన కేసు జవహర్ నగర్ పోలీసులు నీరుగారిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి గౌరవ అధ్యక్షులు వంగ శ్రీనివాస్ రెడ్డి, వికలాంగుల నేస్తం ప్రధాన కార్యదర్శి మొరిగాడి నరసింహ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బత్తిని బిక్షపతి గౌడ్, ఉపాధ్యక్షులు బి రమేష్, ఎంపీఆర్టి ఇండియా జవహర్ నగర్ అధ్యక్షుడు శ్రీనివాస్, బాబు,ఉపాధ్యక్షులు ధనరాజ్, కోశాధికారి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల మౌలిక వసతులకు కృషి

• కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, మే 3 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్లోని ప్రతి కాలనీ మౌలిక వసతులకు కృషి చేస్తున్నారని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. శనివారంమచ్చ బొల్లారం డివిజన్ లోని లక్ష్మమ్మ ఎన్క్లేవ్ లో 50 లక్షల వ్యయంతో కూడిన సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ జితేంద్రనాథ్ ఆయన మాట్లాడుతూ మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్ది మౌలిక వసతులను కల్పించుట తన కర్తవ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు వంశీకృష్ణ, ఉమామహేశ్వర, కిషన్ గౌడ్, రాజేశం, ఆచార్య, సంతోష్ రెడ్డి, సందీప్ రెడ్డి, అక్షయ్ కుమార్, ప్రతాప్ భవాని ప్రసాద్, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, వెంకటేష్, బాల్ రెడ్డి, ఆనంద్, దేవేందర్, కవిత, శకుంతల నాయుడు, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు



**అల్వాల్, మే 3 (నినాదం న్యూస్) :** అల్వాల్ పట్టణ పరిధి, సాయి సూర్య ఎన్క్లేవ్ ఫేస్ 2, మురళీకృష్ణ కాలనీలో (ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు లప్పం గోదాం సమీపంలో) ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబడిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి సమేత నాగరేశ్వర స్వామి దేవస్థాన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ పరిది సాయి సూర్య ఎంక్లేవ్ ఫేస్ 2, మురళీకృష్ణ కాలనీలో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత నాగరేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం అంకురార్పణ కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఈ నెల 4వ తేదీ ఆదివారం నుంచి 8వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించ తలపెట్టినామని తెలిపారు. ఆదివారం 4వ తేదీ, గణపతి పూజ, వైదిక పుణ్యాహ వచనం, శత చండీయాగం ప్రారంభం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 5వ తేదీ సోమవారం జలాధివాస ఉత్తపన, ప్రాతకాల పూజ, విగ్రహ శోభాయాత్ర, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. 6వ తేదీ మంగళవారం దాన్యాదివాస ఉత్తపన ప్రాతకాల పూజ, స్థాపిత దేవత మూలమంత్ర ఆహ్వానములు, చండీ హెూమములు తదితర కార్యక్రమాలు జరుగుతాయని, 7వ తేదీ బుధవారం నిత్య బలి ప్రధానం, విగ్రహాలకు అభిషేకం వాసవి మాత జయంతోత్సవంలో జరుగునని, 8వ తేదీ గురువారం శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీమత్ పరమాంస పరివ్రాజకాచార్య, అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి వారి దివ్య కరకమలములచే స్థిర యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట కళాన్యాసం, ప్రధాన కాలష పూజ, మహా పూర్ణహుతి, మహా కుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్ అందించాలి: కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, మే 3(నినాదం న్యూస్):** రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయనున్న యూనిఫామ్ నాణ్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యూనిఫామ్ కుట్టు మిషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనిఫామ్ కుట్టు వేస్తున్న స్వయం సహాయక సంఘాల మహిళలతో మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చే యూనిఫామ్ నాణ్యంగా కుట్టాలని అన్నారు. సౌకర్యంగా ఉండాలని, డబుల్ స్టిచ్ వేయాలని సూచించారు. నిర్ణయించిన ధర కంటే రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తామని, నాణ్యతలో రాజీ పడొద్దని అన్నారు. సకాలంలో యూనిఫామ్ కుట్టుపని పూర్తి చేయాలని పేర్కొన్నారు. కుట్టు పని పూర్తి అయిన తర్వాత మండల సమాఖ్య అధ్యక్షురాలు ప్రతి యూనిఫామ్ క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కొత్తపల్లి పరిధిలోని 13 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సంబంధించిన యూనిఫామ్ లు ఇక్కడ కుట్టిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్డిఏ పిడి వేణుమాధవ్ ఉన్నారు.

**ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన**

తిమ్మాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో రూ. 5 లక్షల వ్యయంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. మండల కేంద్రాల్లో నిర్మిస్తున్న మోడల్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ఇండ్ల నిర్మాణం ద్వారా లబ్ధిదారులు రూ. 5 లక్షల వ్యయంలో ఇండ్లను ఎలా నిర్మించుకోవాలో ఒక ఆలోచనకు వస్తారని అన్నారు. ఈ మోడల్ ఇంటి నిర్మాణంతో లబ్ధిదారులు ఖర్చు విషయంలో నిర్దిష్ట అంచనాకు వస్తారని తెలిపారు.



అనంతరం తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని గ్రంథాలయాన్ని పరిశీలించారు. ఇక్కడ ఉన్న ఖాళీ భవనాల్లో అంగన్వాడీలు, క్యాంటీన్ వంటి ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో పచ్చదనం ఉట్టిపడేలా మొక్కలు పెంచాలని అన్నారు. కలెక్టర్ వెంట అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, గృహ నిర్మాణ సంస్థ పిడి గంగాధర్, తహసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పరిశీలకులకు ఘన సన్మానం



**జమ్మికుంట, మే 3 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ లో శనివారం నిర్వహించిన పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నాహక విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలకు నమిండ్ల శ్రీనివాస్ రఘునాథరెడ్డి లను ఘనంగా సన్మానించినట్లు ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశిని కోటి తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పార్టీ సంస్థ గత నిర్మాణ సన్నగా విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన నాయకులను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి బొంగోని వీరన్న గౌడ్ సత్యనారాయణ రెడ్డి సదానందం రామ్ రెడ్డి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

**జమ్మికుంట, మే 3 (నినాదం న్యూస్) :** తెలంగాణలో ఎండలు విపరీతంగా ఉండడంతో చాలామంది అస్వస్థతకు గురై హాస్పిటల్ లో వైద్యం చేయించు కుంటున్నారు. జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన నూక మధురమ్మ (70) అనే వృద్ధురాలు వడదెబ్బతో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. మధురమ్మ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, గత మూడు రోజుల క్రితం వడదెబ్బతో అస్వస్థతకు గురికాగా తక్షణమే స్పందించిన కుటుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన జమ్మికుంటలోని ఒక ప్రైవేటు హాస్పిటల్కు తరలించి చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ఒక ప్రైవేటు హాస్పిటల్కు తరలించగా అక్కడ మృతి చెందినట్లు మృతురాలి కుమారులు నూక జగదీశ్వర్ శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.



## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- కార్యకర్తలకు ఏ కష్టం రాకుండా చూసుకుంటాం
- సన్నాహక సమావేశంలో ప్రణవ్



**జమ్మికుంట, మే 3 (నినాదం న్యూస్):** పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటామని రాబోయే రోజుల్లో ప్రతి కార్యకర్తకి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశీలకులుగా వచ్చిన నమిండ్ల శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్స్‌లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన నిర్వ హించిన పార్టీ నిర్మాణ,సంస్థాగత సమావేశానికి వారు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణప్రదేశ్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని,కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తుందని పార్టీని నిర్మాణ పరంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలి,సంస్థాగతంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కార్యకర్తలకు వివరించారు.గడచిన కాలంలో ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ కార్యకర్తల కృషి ఫలితంగా మంచి ఫలితాలు సాధిస్తుందని ఇదే విధానాన్ని కొనసాగిస్తూ కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని ప్రణవ్ కోరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,భగవాన్ రెడ్డి, అన్ని మండలాల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు,మహిళా పట్టణ, మండల అధ్యక్షురాలు,మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, ఇల్లంద కుంట, హనుమాన్ దేవాలయాల చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ చైర్మెన్లు,యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్యుఐ,బ్లాక్ కాంగ్రెస్, కాంగ్రెస్ సేవాదళ్,సోషల్ మీడియా ఇంచార్జిలు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎండల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- విస్తృతంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలి
- ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలి
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 3(నినాదం న్యూస్):** జిల్లాలో ఇటీవల ఎండ తీవ్రత బాగా పెరిగిన నేపథ్యంలో వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నేడొక ప్రకటనలో సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు, సూచనలు పాటించాలని చెప్పారు. చిన్నారులు, వృద్ధుల విషయంలో మరింత అప్రమత్తత అవసరమని అన్నారు. ఎప్పటికప్పుడు మంచి నీరు, గ్లూకోజ్, ఎలక్ట్రోరల్ పౌడర్ వంటివి అందించాలనీ అన్నారు. వీలైనంత వరకు వృద్ధులు, చిన్నారులను గాలి ఆడే ప్రదేశాల్లో ఉండేలా చూడాలనీ అన్నారు. జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బ మరణాలు అరికట్టవచ్చని, ఎండతీవ్రత వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి 104 డిగ్రీలఫారన్ హీట్ మెదడు మీద ప్రభావం చూపుతుందని, తెలిపారు. చెమట, శరీర ఉష్ణోగ్రత పెరగడం, వణుకు, మగత నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షికంగా అపస్మారక స్థితి, ఎండలో బయటకు వెళ్లినప్పుడు ఈ లక్షణాలు కనిపిస్తే సమీపంలోని వైద్యుడిని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొందాలని సూచించారు. వడదెబ్బ బారిన పడకుండా గొడుగు వాడడం, తెలుపురంగు లేదా పలుచని చేనేత వస్త్రాలు ధరించాలని చెప్పారు. తలకు టోపీ కానీ రుమాలు కానీ వాడాలన్నారు. వేడిగాలులు తగలకుండా చూసుకోవాలని, ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయవద్దని సూచించారు. దూర ప్రయాణాలు చేయవలసి వచ్చినప్పుడు ఉదయం 11 గంటలలోపు, సాయంత్రం 4 గంటల తరువాత చేయాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు ఒక గ్లాసు మంచి నీరు తాగాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి తీసుకువెళ్లాలని, చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో శరీరం తుడవాలని, శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు అలాగే చేస్తూ ఉండాలని సూచించారు. అధికారులు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని, మజ్జిగ వంటివి సరఫరా చేయాలని కోరారు. వడగాలుల ప్రభావం సామాన్య ప్రజలపై పడకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు, ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా వేడి ప్రదేశాల్లో పనిచేసే కార్మికులను రెండు బృందాలుగా విభజించి కనీసం గంట లేదా రెండు గంటల విశ్రాంతి ఇచ్చేలా రొటేషన్ పద్ధతి అవలంభించేలా చూడలి అని అన్నారు . బస్టాండ్లు, మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు, ప్రార్థనా స్థలాల వంటి పబ్లిక్ ప్రాంతాలలో అవసరమైన షెల్టర్లు, త్రాగునీరు, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

# అన్నమాచార్య కీర్తనల పోటీలు నిర్వహించడం అభినందనీయం

**సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, మే 3(నినాదం న్యూస్):** రాష్ట్ర స్థాయి అన్నమాచార్య సంకీర్తనల పోటీలు పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షణీయమని, నిర్వాహకులకు అభినందనలు తెలియజేయడం కరీంనగర్ వాసిగా గర్వపడుతున్నానని సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. సప్తగిరి కాలనీ శ్రీ కోదండ రామాలయ ప్రాగణంలో నిర్వహించిన సందర్భంగా అన్నమాచార్య కీర్తనల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, స్వర మాధురి సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఈ పోటీలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. సభాధ్యక్షత వహించిన లీడ్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షులు కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ పోటీల్లో 10 జిల్లాల నుంచి 200 మంది పాల్గొన్నారు. ఇందులో 7 ఏండ్ల నుండి 75 ఏండ్ల వయసున్న వారు కీర్తనలు పాడి ప్రేక్షకుల మన్ననలు పొందారని అన్నారు. స్వరమాధురి అధ్యక్షులు కె బి శర్మ మాట్లాడుతూ, సంగీత సాహిత్యాల కలయిక ఒక అపూర్వ అనుభూతిని కలుగజేస్తుందని అన్నారు. గౌరవ అతిథి డా: గంధ్ర లక్ష్మణ్ రావు మాట్లాడుతూ, 33 వేల సంకీర్తనలు అలవోకగా రచించిన అన్నమయ్య విష్ణుమూర్తి అంశగా జన్మించడం, సరళ భాషలో స్వామి వారిని సంకీర్తన రూపంలో కొలుచుకోవడం మనందరికీ ఆదర్శమన్నారు. అన్నమయ్య కీర్తనల పోటీలకు సౌజన్య ప్రదాతలుగా ఏ జె అనంతరావు, ఇనుగుర్తి రమేష్, వడకాపురం జగదీశ్వరాచారి, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, జాలి రవీందర్ రెడ్డి, డా: శ్రీలత మోహనరెడ్డి, సాయి వెంకటరమణ రైస్ మిల్ వారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఎస్ కె అనంతాచార్య నేతృత్వంలో పోటీలు సజావుగా జరిగాయి. నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రం, బాలాజీ కండువాలను అందజేశారు. ఈ కీర్తనల పోటీలకు న్యాయ నిర్ణేతగా కెప్టెన్ నరహరి శర్మ, గుండి జగదీశ్వర శర్మ, సుకృతి మేఘమాల, బ్రహ్మాండం శ్రీ కుమారి సేవలు అందించారు.

# ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మోడీ సర్కార్

- వక్స్ సవరణ చట్టం పై అపోహ, అనవసర ఆందోళనల వల్ల పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర



**కరీంనగర్, మే 3(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్స్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమని,అన్యాయానికిగురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్స్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తు పేద ముస్లింలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. శనివారం రోజున మానకొండూరు బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు,చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వక్స్ సవరణ చట్టంలో ఏ విషయంలో అన్యాయం జరిగిందో చెప్పకుండా, మొత్తం సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని కొందరు పనిగట్టుకుని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పేద ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్స్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్ని వ్యతిరే కిస్తున్నారన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్స్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్స్ బోర్డు , లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు వక్స్‌కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్స్ కి సర్వక్కులు దార పోయడం శాపంగా మారాయన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే , వక్స్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. చట్టం, న్యాయం, ఓకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్స్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్స్ వక్స్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్స్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్స్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యే స్థితి వక్స్‌కు అధికారం కల్పించారని, దీన్ని బట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వక్స్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్స్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశ పెట్టిందన్నారు. వక్స్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు.

# తహసిల్దార్‌ను సన్మానించిన ఏఎంసీ చైర్ పర్సన్

- అండగా ఉంటాం ప్రజలకు మెరుగైన సేవలు అందించండి
- పారదర్శకంగా ప్రజలకు సేవలు అందిస్తాం. ఎమ్మార్వో రాజు



**జమ్మికుంట, మే 3 (నినాదం న్యూస్) :** జమ్మికుంట తహసిల్దార్ గా ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం. శనివారం ఎమ్మార్వో కార్యాలయంలో తాసిల్దార్ రాజును కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎఎంసి చైర్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో ప్రతి ఒక్కరికి సుపరిపాలన అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని మండల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని తహసిల్దార్‌ను కోరినట్లు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలతో పాటు ముఖ్యంగా రైతుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి తక్షణ సహాయం అందించాలని వారిని కోరినట్లు తెలిపారు.

**ప్రజా ప్రభుత్వంలో అందరికీ సుపరిపాలన.... జమ్మికుంట ఎమ్మార్వో సిహెచ్ రాజు...**

జమ్మికుంట తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజు శనివారం మాట్లాడుతూ, ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం అందేలా సుపరిపాలన కొనసాగుతుందని జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. శనివారం పట్టణానికి చెందిన పలువురు వ్యాపారస్తులు అర్థిదారులు తనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారని వారందరికి కూడా కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆయన అన్నారు. ఎవరికి ఏ సమస్య ఉన్న ధైర్యంగా తన వద్దకు రావాలని మీ సమస్యల్లో నిజాయితీ ఉంటే పరిష్కరించడానికి మాకు ఎలాంటి ఇబ్బంది లేదు అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అర్థిదారులు తదితరులున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి జివిఆర్ హాజరు

**కనకం కుమారస్వామి, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మన్**



**కరీంనగర్, మే 3(నినాదం న్యూస్):** మాజీ సూడా చైర్ మెన్ బిఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ఉద్యమకారుడు జివి రామకృష్ణ రావు ని ఉద్యమకారుల ఫోరం రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానించిన ఉద్యమకారుల ఫోరం. కరీంనగర్ జిల్లా చైర్మన్ కుమార స్వామి, ఆదివారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని తరకా హోటల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి నిర్వహించబోయే తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథి జీవీ, రామకృష్ణ ని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఖచ్చితంగా ఉద్యమకారులు నిర్వహించబోయే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావడం జరుగుతుందని ఈ సమావేశనికి సంగిభావం తెలపడం జరుగుతుందని తెలుపడం జరిగింది ఈ కార్యక్రమం లో ఉద్యమకారులు శెంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



**జమ్మికుంట, మే 3 (నినాదం న్యూస్):** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల పెళ్లి రోజు సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శాలువ తో సత్కరించిన అర్తి దారులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు..జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం ల పెళ్ళిరోజు సందర్భంగా స్థానిక కాటన్ మార్కెట్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం. డి. షాబొద్దీన్ , మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం ,ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా, అర్తి దారులు, హమాలీ, దాడువై మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దొడ్డ శ్యామ్ కుమార్ ,కందాల తిరుపతి, అర్తి దారులు మర్రి రాంరెడ్డి, ఎగిత అశోక్ మర్రి తిరుపతి గుత్తి కుమార్ గౌడ, శ్రీనివాస్ కొడారి ,రవీందర్, సతీష్ శ్రీనివాస్ మోహన్ పాపిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ,యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ ,అర్తి దారులు, మార్కెట్ కమిటీ ఆఫీస్ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి ఘనంగా శాలువలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపే లక్ష్యం :నీలం సంపత్ కుమార్



**వెల్గటూర్,మే03(నినాదం న్యూస్):** వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యొక్క సృజనాత్మకతను, వారిలోని నైపుణ్యాలను మెరుగుపరుచుటకు తెలంగాణ ప్రభుత్వం, విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ లను ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా వేసవి క్రీడా శిబిరాలతో పాటు, డ్రాయింగ్, డాన్సింగ్ మరియు వెనుకబడిన విద్యార్థులకు చదవడం, రాయడం, అర్థమెటిక్ ( గణిత పరిక్రియలు) ఇటువంటి వాటిలో నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు ప్రతి మండలానికి నాలుగు ప్రదేశాలలో క్యాంప్ లను ఏర్పాటు చేయడం జరిగింది. వెల్గటూర్ మండలంలో చేగ్యాం,వెల్గటూర్,పాశిగామ పాఠశాలలో స్వచ్ఛంద సేవకులతో ( వాలంటీర్) నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు సంపత్ ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు వారి యొక్క భవిష్యత్ తరగతులకు ముందస్తు గా సంసిద్ధులుగా ఉండాలని, ప్రభుత్వ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చెగ్యాం పాఠశాలలో మండల విద్యాధికారి ప్రభాకర్, వెల్గటూర్ పాఠశాలలో సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు క్యాంపులను ప్రారంభించారు.

## నీట్ పరీక్ష కొరకు పటిష్ట బందోబస్తు: పోలీస్ కమిషనర్ గౌష్ఆలం



**కరీంనగర్, మే 3(నినాదం న్యూస్):** ఆదివారం రోజున కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించనున్న నీట్ యూజి పరీక్ష కొరకు పటిష్ట బందోబస్తుతో పాటు ట్రాఫిక్ బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ నీట్ యూజి ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ , కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఈ పరీక్ష క్రింద తెలిపిన 7 కేంద్రాలను నిర్వహించబడుతుందని తెలిపారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాల ఫర్ ఉమెన్, ఉజ్వల పార్క్, కరీంనగర్. గవర్నమెంట్ ఎస్సారఆర్ డిగ్రీ పీజీ కళాశాల, కరీంనగర్. గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ఫర్ ఉమెన్, కాశ్మీర్‌గడ్డ, కరీంనగర్. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్ గ్రామం. పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ, ఎదురుగా: ఈనాడు కార్యాలయం, అలుగునూర్.తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ బాలురు-1, విఐటిఎస్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్, బొమ్మకల్, కరీంనగర్. టీజీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, శాంతి నగర్.ఈ 7 పరీక్ష కేంద్రాలలో మొత్తం 2,975 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షను సజావుగా నిర్వహించడానికి కరీంనగర్ కమిషనరేట్ నుండి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయబడ్డాయని పోలీసు కమీషనర్ తెలిపారు. దాదాపు 150 మంది పోలీసు అధికారులను ఈ బందోబస్తు కొరకు కేటాయించామన్నారు. ఏసీపీ మాధవి ని ఈ పరీక్షకు నోడల్ అధికారిగా నియమించామన్నారు. ఫ్రిస్కింగ్ బృందాలు, పెట్రోలింగ్ , ప్రశ్నపత్రాలకు సాయుధ ఎస్కార్ట్, రిసెప్షన్ సెంటర్ వద్ద భద్రత, ట్రాఫిక్ నియంత్రణ మొదలగు బందోబస్తు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేశామని పోలీస్ కమీషనర్ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు శాఖ తరుపున అవసరమైన అన్ని పటిష్ట చర్యలు చేపట్టామని పోలీసు కమీషనర్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని కోరారు.



# కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే...

ఇటీవలి సంవత్సరాలలో భారతదేశంలో కిడ్నీ రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు ప్రధాన కారణాలుగా వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నాయి..శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు ఒకటి.. ఇవి ఎన్నో విధులను నిర్వహిస్తాయి.. మూత్ర పిండాలు రక్తాన్ని శుద్ధి చేయడంలో ముఖ్యమైన పనిని నిర్వహిస్తాయి. ఇవి దెబ్బతిన్నప్పుడు, అది మొత్తం శరీరంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. దురదృష్టవశాత్తు, చాలా మంది మూత్రపిండ వైఫల్యం విషయంలో.. చివరి దశలో ఉన్నప్పుడు మాత్రమే వైద్యుడిని సంప్రది స్తారు.. కిడ్నీల వైఫల్యంపై అవగాహన.. సమాచారం లేకపోవడం వల్ల, చాలా మంది ప్రారంభ లక్షణాలను విస్మరిస్తారు. అయితే, కిడ్నీ ఫెయి ల్యూర్ కి ముందు ముఖం మీద 5 లక్షణాలు కనిపిస్తాయని.. వాటిని ఎప్పుడూ విస్మరించ వద్దని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు.

**మూత్రపిండాల వైఫల్యం లక్షణాలు ఇవే..**

ముఖం వాపు: మూత్రపిండాల వైఫల్యం ముఖం వాపునకు కారణమవుతుంది.. దీని వలన ముఖం పెద్దదిగా కనిపిస్తుంది. ఈ లక్షణాన్ని విస్మరించవద్దు, వెంటనే వైద్యుడిని సంప్రదిం చండి.కళ్ళ చుట్టూ వాపు: కళ్ళ చుట్టూ వాపు తరచుగా అలసటకు సంకేతంగా భావిస్తారు. అయితే, ఇది మూత్రపిండాల దెబ్బతినడానికి సంకేతం కావచ్చు. మూత్రపిండాలు విషాన్ని ఫిల్టర్ చేయలేనప్పుడు, ప్రోటీన్ కణాలు రక్తంలో పేరుకుపోయి, కళ్ళ చుట్టూ వాపునకు కారణమ వుతాయి. కళ్ల చుట్టూ ఉబ్బి కనిపిస్తుంది.చర్మం రంగు మారడం: చర్మం పసుపు లేదా నల్లగా మారడం మూత్రపిండాల నష్టానికి సూచిక కావచ్చు. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. పొడి చర్మం: మూత్రపిండాలు సరిగ్గా పనిచేయ నప్పుడు, శరీరం ఎలక్ట్రోలైట్ సమతుల్యత చెదిరిపోతుంది.. ఇది నిర్జలీకరణానికి దారితీ స్తుంది. దీనివల్ల చర్మం పొడిబారిపోతుంది. ఎటువంటి కారణం లేకుండా మీ చర్మం పొడిగా మారితే.. వెంటనే వైద్యుడిని సంప్రదించండి. దురద: మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల తరచుగా చర్మం పొడిబారి, దురదకు దారితీ స్తుంది. దీర్ఘకాలిక దురదను విస్మరించవద్దు.. ఈ విషయంలో వైద్య సలహా తీసుకోండి.

### వేసవిలోనే చాలా ప్రమాదం..

# ఇలాంటి లక్షణాలు కనిపిస్తే యూరిన్ ఇన్ఫెక్షనే

మూత్ర సంక్రమణ చాలా కాలం పాటు కొనసాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మూత్ర సంక్రమణ మూత్రాశయం, మూత్ర నాళం, మూత్రపిండాలకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను కూడా కలిగిస్తుంది. అందువల్ల, యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలను త్వరగా గుర్తించి, దానికి చికిత్స పొందడం, తీవ్రమైన అనారోగ్యాన్ని నివారించడం చాలా ముఖ్యం.. అయితే.. వేసవిలో మూత్ర విసర్జనలో మార్పు అనిపిస్తే, వెంటనే మీ శరీరాన్ని హైడ్రేట్ చేయడం ప్రారంభించండి. ఇది ప్రారంభ దశలోనే యూరిన్ ఇన్ఫెక్షన్ ను నయం చేస్తుందని.. వైద్య నిపుణులు చెబుతున్నారు. మూత్ర సంక్రమణ అనేది మూత్ర నాళంలో (మూత్ర పిండాలు, మూత్రాశయం, మూత్రనాళం) వచ్చే సంక్రమణం. ఇది సాధారణంగా బ్యాక్టీరియా ద్వారా జరుగుతుంది.. అయితే కొన్నిసార్లు వైరస్ లేదా శిలీంధ్రాల ద్వారా కూడా సంక్రమణ సంభవించవచ్చు. వేసవిలో, డీహైడ్రేషన్ కారణంగా మూత్ర సంక్రమణ తరచుగా సంభవిస్తుంది. వేడిలో తిరగడం వల్ల డీహైడ్రేషన్



ఏర్పడి.. దీనివల్ల యూరిన్ ఇన్ఫెక్షన్ వస్తుంది.. ఈ విషయాలను గుర్తుంచుకోవాలి.. దీనిని త్వరగా గుర్తించలేము. అయితే, మూత్ర సంక్రమణ ప్రారంభంలో కొన్ని లక్షణాలు బయటపడతాయి. కానీ ఆ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి.. రోగులు వాటిని విస్మరిస్తారు. దీని కారణంగా ఇన్ఫెక్షన్ చాలా కాలం పాటు ఉంటుంది.. దాని కారణంగా అనేక తీవ్రమైన వ్యాధులు రోగిని చుట్టుముడతాయి.

**తరచూ మూత్ర సంక్రమణ**

మూత్రపిండాల్లో రాళ్లకు కారణమవుతుంది. ఇది కాకుండా, మూత్ర నాళంలో ఇన్ఫెక్షన్ ఉండవచ్చు.. ఇది చాలా నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్ కారణంగా యూరినరీ ట్రాక్ట్ కూడా ఇరుకుగా మారుతుంది.. దీనికి చికిత్స చేయడం చాలా కష్టమవుతుంది.

**మూత్ర సంక్రమణ లక్షణాలు ఇవే..**

వేసవిలో, డీహైడ్రేషన్ వల్ల కలిగే యూరిన్ ఇన్ఫెక్షన్ లక్షణాలు చాలా తక్కువగా ఉంటాయి. వీటిలో మూత్ర విసర్జన విధానంలో మార్పు.. రోజుకు రెండు లేదా మూడు సార్లు మాత్రమే మూత్ర విసర్జన చేయడం వంటివి ఉంటాయి. మూత్ర విసర్జన చేస్తున్నప్పుడు కొంచెం మంటగా అనిపించడం. మూత్రం పసుపు లేదా ముదురు రంగులోకి మారడం.

# ఎర్ర పప్పును ఈ సమస్యలున్న వారు తింటే అనర్థాలే

ఎర్ర పప్పు, దీనిని మసూర్ దాల్ అని కూడా పిలుస్తారు, భారతీయ వంటకాల్లో విరివిగా ఉపయోగించే పోషకాలతో నిండిన ఆహారం. ఇది ఎరుపు లేదా నారింజ రంగులో ఉంటుంది, త్వరగా ఉడుకుతుంది, రుచిలో స్వల్పంగా తీపిగా, మృదువుగా ఉంటుంది.ఎర్ర పప్పులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి, ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తహీనతను నివారిస్తుంది.

ఎర్ర పప్పులో ఐరన్ ఫోలిక్ యాసిడ్ అధికంగా ఉంటాయి, ఇవి రక్త కణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను నివారిస్తాయి. 100 గ్రాముల ఎర్ర పప్పులో సుమారు 7.5 మి.గ్రా ఐరన్ ఉంటుంది, ఇది రోజువారీ ఐరన్ అవసరంలో మంచి భాగాన్ని అందిస్తుంది. ఫోలిక్ యాసిడ్ రక్త కణాల నిర్మాణంలో సహాయపడుతుంది, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఇది చాలా ఉపయోగకరం. ఎర్ర పప్పును విటమిన్ సి ఉన్న ఆహారాలతో (ఉదా: టమాటో, నిమ్మ) తీసుకోవడం వలన



ఐరన్ శోషణ మరింత మెరుగవుతుంది, రక్తహీనత సమస్యలను తగ్గిస్తుంది.

**జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది**

ఎర్ర పప్పులో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది, 100 గ్రాములలో సుమారు 10 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. ఈ ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సాఫీగా చేస్తుంది. ఎర్ర పప్పు త్వరగా జీర్ణమవుతుంది కాబట్టి, జీర్ణ సమస్యలు ఉన్నవారికి ఇది అనువైన ఆహారం. ఇందులోని ఫైబర్ పేగులో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్స హిస్తుంది, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యాన్ని కాపాడు తుంది. ఎర్ర పప్పును సూప్ లేదా కూరగా తీసుకోవడం జీర్ణ శక్తిని మెరుగుపరుస్తుంది.

**గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది**

ఎర్ర పప్పులో పొటాషియం, మెగ్నీషియం, ఫోలిక్ యాసిడ్ ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది, ఫోలిక్ యాసిడ్ హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎర్ర పప్పులో కొవ్వు తక్కువగా ఉండటం, ఫైబర్ అధికంగా ఉండటం వలన కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. రోజూ ఎర్ర పప్పు తినడం రక్తనాళాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది, గుండె సంబంధిత సమస్యలను తగ్గిస్తుంది.

**బరువు తగ్గడంలో సహాయపడుతుంది**

ఎర్ర పప్పు తక్కువ కేలరీలతో, అధిక ప్రోటీన్ మరియు ఫైబర్‌తో నిండి ఉంటుంది, ఇది బరువు తగ్గాలనుకునేవారికి అద్భుతమైన ఆహారం. 100 గ్రాముల ఎర్ర పప్పులో సుమారు 340 కేలరీలు ఉంటాయి, కానీ ఫైబర్ మరియు ప్రోటీన్ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి, ఆకలిని తగ్గిస్తాయి. ఇది అతిగా తినడాన్ని నియంత్రిస్తుంది. ఎర్ర పప్పును సలాడ్‌లలో లేదా తక్కువ మసాలాలతో కూరగా తీసుకోవడం బరువు నియంత్రణకు సహాయపడుతుంది.

**రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది**

ఎర్ర పప్పులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రణలో ఉంచడంలో సహాయపడు తుంది. ఇందులోని ఫైబర్ మరియు ప్రోటీన్ గ్లూకోస్ శోషణను నెమ్మదిస్తాయి, రక్తంలో చక్కెర ఆకస్మికంగా పెరగకుండా నిరోధిసా యి. ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఆహారంలో ఎర్ర పప్పును చేర్చడం ద్వారా రక్త చక్కెర స్థాయిలను సమతుల్యంగా ఉంచడానికి సహాయపడుతుంది, అలాగే ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది.

### చల్లని నీళ్లు తాగితే

# బరువు పెరుగుతారా?



దాహం తీరడానికి చాలా మంది చల్లని నీళ్లు తాగేందుకు ఇష్టపడతారు. కానీ ఇలా నిత్యం చల్లని నీళ్లు తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదంటు న్నారు ఆరోగ్య నిపుణులు.ముఖ్యంగా వేసవిలో చల్లటి నీరు దొరికితే, అమృతంలా అనిపిస్తుంది. వేసవిలో దాహం ఎక్కువగా ఉంటుంది. దాహం తీర్చుకోవడానికి చల్లటి నీరు లేదా శీతల పానీయాలు తాగాలని కోరుకోవడం సహజం. కానీ వేసవిలో చల్లటి నీరు తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు ఏమైనా వస్తాయా? చల్లటి నీరు తాగడం వల్ల బరువు పెరుగుతారా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం..చల్లని నీళ్లు తాగితే బరువు తగ్గడం లేదా బరువు పెరగడం సంగతి పక్కన పెడితే.. నీళ్లలో కేలరీలు సున్నా ఉంటాయి. కాబట్టి చల్లటి నీరు తాగడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోతుందని అనుకోవడం అపోహ. చల్లటి నీరు తాగడం వల్ల కొవ్వు కణాలు స్తంభింపజేయవు. అలాగని గోరువెచ్చని నీరు తాగడం వల్ల అవి కరిగిపోవు. శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడానికి నీరు అవసరం. శరీరంలో నీరు లేకపోతే నీరసం వస్తుంది. ఇది జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది. కాబట్టి ఎక్కువ నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. అయితే చల్లటి నీళ్లు తాగడం జీర్ణవ్యవస్థకు అంత మంచిది కాదు. ఫలితంగా జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. జీర్ణక్రియ సజావుగా సాగడానికి, గోరువెచ్చని నీరు త్రాగడం మంచిది.

## మార్కెట్

# ఐటీఆర్ ఫైలింగ్‌లో మార్పులు

### గమనించకుంటే నష్టపోతారంతే..!




2024-25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన ఆదాయ వివరాలను ఆదాయపు పన్ను శాఖకు తెలియజేస్తూ ఐటీఆర్ అందజేయాలి. ఈ నేపథ్యంలో వచ్చే వారం నుంచి ఐటీఆర్ దాఖలు చేయడం మొదలవుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.ఈ ప్రక్రియలో ప్రభుత్వం కొన్ని మార్పులు చేసింది. ఆ వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఆడిట్ అవసరం లేని ఐటీఆర్ లను జూలై 31వ తేదీలోపు సమర్పించాలి. దీనిలో భాగంలో మే మొదటివారం నుంచి పన్ను చెల్లింపుదారులు వాటిని అందజేయడం మొదలు పెడతారు. సాధారణంగా అసెస్మెంట్ సంవత్సరం ప్రారంభానికి ముందే అంటే ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఐటీఆర్ ఫారాలను ప్రభుత్వం తెలియజేస్తుంది. వాటి ఫైలింగ్ ఏప్రిల్ నుంచి మొదలవుతుంది. కానీ ఈ ఏడాది ప్రభుత్వం పలు మార్పులు తీసుకురావడంతో నోటిఫికేషన్ కు సమయం పట్టింది. ఆదాయపు పన్ను శాఖ ఏప్రిల్ 29వ తేదీన ఏవై 2025-26 కోసం ఐటీఆర్-1, ఐటీఆర్-4 ఫారాలను నోటిఫై చేసింది. అలాగే లిస్టెట్ ఈక్విటీల నుంచి రూ.1.25 లక్షల వరకూ ధీర్ఘకాలిక మూలధన లాభాలు (ఎల్టీసీజీ) పొందే వారు తమ ఐటీఆర్ రిటర్న్ దాఖలు చేయడాన్ని సులభతరం చేసింది. ఆ ప్రకారం లిస్టెట్ సెక్యూరిటీలపై (సెక్షన్ 112%ూ%) ఎల్టీసీజీ ఉన్న వారందరూ రూ.1.25 లక్షల పరిమితిలోపు ఐటీఆర్-1ను సమర్పించవచ్చు. అంతకు మించి ఆదాయం ఉంటే ఇది వర్తించదు. లిస్టెడ్ ఈక్విటీ షేర్లు, ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్, బిజినెస్ ట్రస్టు అమ్మకాలపై ఎల్టీసీజీ పన్ను విధిస్తారు. ఇది 2024-25 ఆర్థిక సంవత్సరానికి 12.5 శాతంగా ఉంది. అయితే రూ.1.25 లక్షల వరకూ మినహాయింపు ఇస్తారు. ఐటీఆర్-4 ఫారంలో కూడా మార్పు చేశారు. వ్యాపార ఆదాయంపై ఊహాజనిత పన్నును ఆశ్రయించే చెల్లింపుదారులకు ఇది వర్తిస్తుంది. ఏవై 2025-26 కోసం ఐటీఆర్-4 ఫారంలో సెక్షన్ 112%ూ% కింద పన్నుకు లోబడి రూ.1.25 లక్షల పరిమితిలోపు ఎల్టీసీజీ రిపోర్టింగ్ చేసుకోవచ్చు. కాగా.. ఏడాదికి రూ.50 లక్షల ఆదాయం పొందే వ్యక్తులు, సంస్థలు ఐటీఆర్-1, ఐటీఆర్-4 పత్రాలను సమర్పించాలి. ఇప్పుడు ఆర్థిక సంవత్సరంలో రూ.1.25 లక్షల వరకూ ధీర్ఘకాలిక మూలధన లాభాలు ఉన్న వ్యక్తులు కూడా ఐటీఆర్-1ను అందజేయవచ్చు. వీరు గతంలో ఐటీఆర్ -2ను దాఖలు చేయాల్సి ఉండేది. ఆదాయపు పన్ను శాఖ తీసుకువచ్చిన కొత్త మార్పు ద్వారా ఐటీఆర్ దాఖలు ప్రక్రియ క్రమబద్ధీకరణ జరుగుతుంది. చిన్న పెట్టుబడిదారులు, జీతం పొందే వ్యక్తులకు సులభంగా ఉంటుంది. తద్వారా సకాలంలో, కచ్చితమైన ఐటీఆర్ సమర్పించడానికి వీలు కలుగుతుంది.

### ఏ కారణాల వల్ల

# ఆరోగ్య బీమా క్లెయిమ్ తిరస్కరిస్తారు?

తరచుగా ప్రజలు ఆరోగ్య బీమాను కొనుగోలు చేసిన తర్వాత బీమా కంపెనీ వారి చికిత్స ఖర్చు మొత్తాన్ని భరిస్తుందని అనుకుంటారు. కానీ ఆ వాదన తిరస్కరించబడినప్పుడు, ఇబ్బంది, కోపం రెండూ పెరుగుతాయి.బీమా కంపెనీలు ఉద్దేశపూర్వకంగా క్లెయిమ్‌లను తిరస్కరిస్తాయా అనే ప్రశ్న తలెత్తుతుంది? అయితే ఇది ప్రతిసారీ జరగదు. నిజానికి చాలా సందర్భాలలో కొంచెం జాగ్రత్తగా ఉంటే క్లెయిమ్ తిరస్కరణను నివారించవచ్చు. అందుకే ఆరోగ్య బీమా క్లెయిమ్‌లు తిరస్కరించడానికి గల కారణాలు, మీరు దానిని ఎలా నివారించవచ్చో తెలుసుకుందాం.

**ముందుగా ఉన్న వ్యాధులను బహిర్గతం చేయకపోవడం:**

'అత్యంత మంచి విశ్వాసం' సూత్రం ఆరోగ్య బీమా ప్రపంచంలో వర్తిస్తుంది. దీని అర్థం బీమాను కొనుగోలు చేసేటప్పుడు పాలసీదారుడు, బీమా కంపెనీ ఇద్దరూ పూర్తి నిజాయితీతో సమాచారాన్ని పంచుకోవాలి. కానీ చాలా మంది మధుమేహం, అధిక రక్తపోటు లేదా గుండె సమస్యలు వంటి ముందుగా ఉన్న పరిస్థితులను వెల్లడించరు. ఇలా చేయడం ద్వారా బీమా కంపెనీ మీ క్లెయిమ్‌ను తిరస్కరించవచ్చు. దీన్ని నివారించడానికి మార్గం చాలా సులభం. పాలసీని కొనుగోలు చేసేటప్పుడు ఏదైనా అనారోగ్య సమస్య మీకు చిన్నదిగా అనిపించినా, మీ పూర్తి వైద్య చరిత్రను వెల్లడించండి. ఇది మీ క్లెయిమ్‌ను సురక్షితంగా ఉంచుతుంది.

**పాలసీ నిబంధనలను సరిగ్గా చదవకపోవడం:**

తరచుగా ప్రజలు పాలసీని కొనుగోలు చేసేటప్పుడు దాని నిబంధనలు, షరతులను జాగ్రత్తగా చదవరు. మీరు తరువాత క్లెయిమ్ చేసినప్పుడు చికిత్స బీమా పరిధిలోకి రాలేదని లేదా దానిపై వర్తించే వెయిటింగ్ పీరియడ్ ఉందని మీరు కనుగొంటారు. చాలా పాలసీలలో శస్త్రచికిత్సలకు (హెర్నియా, కంటిశుక్లం వంటివి) 2-3 సంవత్సరాలు వేచి ఉండే సమయం ఉంటుంది. దీన్ని నివారించడానికి పాలసీ అన్ని నిబంధనలు, షరతులను జాగ్రత్తగా . మీకు ఏమీ అర్థం కాకపోతే, ఏజెంట్‌ను లేదా బీమా కంపెనీని




అడగండి.

**సకాలంలో బీమా పాలసీని పునరుద్ధరించకపోవడం:**

మీ పాలసీ ల్యాప్స్ అయితే బీమా కంపెనీ మీ క్లెయిమ్‌ను తిరస్కరించవచ్చు. కొన్నిసార్లు ప్రీమియం చెల్లించడానికి చివరి తేదీ ఎప్పుడు అనేది ప్రజలు మర్చిపోతారు. దీని వలన వారి కవరేజ్ గడువు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ పాలసీని ఆటో-పే మోడ్‌లో ఉంచాలి. చెల్లింపులు సకాలంలో జరిగేలా మీరు రిమైండర్‌లను కూడా సెట్ చేయవచ్చు.

**తప్పు లేదా అసంపూర్ణ పత్రాలను అందించడం:**

క్లెయిమ్ ప్రక్రియ సమయంలో అవసరమైన పత్రాలు లేకపోవడం వల్ల మీ క్లెయిమ్ నిలిపివేయవచ్చు లేదా తిరస్కరించబడవచ్చు. చాలా సార్లు ప్రజలు ఆసుపత్రి బిల్లులు, వైద్య నివేదికలు లేదా డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌ను సురక్షితంగా ఉంచుకోరు. దీని కారణంగా క్లెయిమ్ ఆమోదించరు. దీన్ని నివారించడానికి కొన్ని విషయాలను పాటించాలి.

అన్ని మెడికల్ రిపోర్ట్‌లను సురక్షితంగా ఉంచండి.

ఆసుపత్రి బిల్లు, డిశ్చార్జ్ కాపీని తీసుకోండి.

బీమా కంపెనీకి అవసరమైన అన్ని పత్రాలను సకాలంలో సమర్పించండి.

**పాలసీ కింద కవర్ కాని చికిత్స**

ప్రతి ఆరోగ్య బీమా పాలసీ కొన్ని అనారోగ్యాలు, చికిత్సలను కవర్ చేస్తుంది. మరికొన్నింటిని కాదు. ఉదాహరణకు, కాస్మెటిక్ సర్జరీ, దంత చికిత్స, సంతానోత్పత్తి చికిత్సలు మొదలైనవి సాధారణంగా కవర్ చేయవు. మీరు అలాంటి చికిత్స కోసం క్లెయిమ్ చేస్తే, అది తిరస్కరించవచ్చు.ఈ సమస్యను నివారించడానికి మీ పాలసీలోని 'చేర్పులు' 'మినహాయింపులు' జాబితాను జాగ్రత్తగా . ఇది మీ పాలసీలో ఏ చికిత్సలు కవర్ అయ్యాయి..? ఏవి కవర్ కానివి మీకు తెలియజేస్తుంది. నగదు రహిత క్లెయిమ్‌లకు ముందస్తు అనుమతి లేదు. మీరు ప్రణాళికాబద్ధమైన శస్త్రచికిత్స కోసం ఆసుపత్రిలో చేరుతుంటే, మీరు బీమా కంపెనీకి ముందుగానే తెలియజేయకపోతే, మీ నగదు రహిత క్లెయిమ్ తిరస్కరించవచ్చు. చికిత్సకు ముందు బీమా కంపెనీకి తెలియజేయడం, దాని నుండి అవసరమైన అనుమతి పొందడం ముఖ్యం.

**మీ ఆరోగ్య బీమా క్లెయిమ్ తిరస్కరిస్తే ఏం చేయాలి?**

ఆరోగ్య బీమా మీకు ఆర్థిక భద్రత కల్పించడానికి రూపొందించారు. కానీ దీని కోసం మీరు కొన్ని జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. సరైన సమాచారాన్ని అందించడం, పాలసీ నిబంధనలు, షరతులను జాగ్రత్తగా చదవడం, సకాలంలో పునరుద్ధరించడం, అన్ని పత్రాలను సరైన స్థితిలో ఉంచడం మీ బాధ్యత. మీ క్లెయిమ్ ఇప్పటికీ తిరస్కరించబడితే, మీరు బీమా కంపెనీ నుండి వివరణ పొందవచ్చు. అయినప్పటికీ అవసరమైతే, మీరు బీమా అంబుడ్స్‌మన్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చు.

### ఐసిఐసిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా

# 4 బ్యాంకులపై ఆర్‌బీఐ భారీ జరిమానా!

దేశంలోని నాలుగు బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంది. నియంత్రణ నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను ఐసిఐసిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా నాలుగు బ్యాంకులపై జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం తెలిపింది. ఈ బ్యాంకులు కొన్ని బ్యాంకింగ్ మార్గదర్శకాలను ఉల్లంఘించాయి. దీని కారణంగా ఆ బ్యాంకులపై చర్యలు తీసుకుంది. 'బ్యాంకుల్లో సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్', 'మీ కస్టమర్‌ను తెలుసుకోండి, 'క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల జారీ, ప్రవర్తన'పై జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్‌కు రూ. 97.80 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా:** 'బ్యాంకులు అందించే ఆర్థిక సేవలు' 'బ్యాంకుల్లో కస్టమర్ సేవ'పై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ. 61.40 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ మరో ప్రకటనలో తెలిపింది.

**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు జరిమానా:**

కేవైసీ సంబంధిత సూచనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఆర్బీఐ రూ. 31.80 లక్షల జరిమానా విధించింది.

### ఎలక్ట్రిక్ వాహనాలకూ

# బీమా పాలసీలు



ఎలక్ట్రిక్ వాహనాలకు బీమా ఉంటుందా? వాటిని ఎలా తీసుకోవాలి? పెట్రోలుతో నడిచే వాహనాలకు, వీటికి మధ్య తేడా ఉంటుందా అనే ప్రశ్నలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల బీమా గురించి ఇప్పుడు తెలుసుకుందాం.పెట్రోలు వాహనమైనా, ఎలక్ట్రిక్ వెహికల్ అయినా బీమాను తప్పనిసరిగా తీసుకోవాలి. వాహనదారుడు ఆర్థికంగా నష్టపోకుండా బీమా కాపాడుతుంది. వాహనాన్ని ఎవ్వరైనా దొంగిలించినా, ప్రమాదం బారిన పడినా రక్షణ కల్పిస్తుంది. సంప్రదాయ వాహనాల బీమ్లా (పెట్రోలు వాహనాలు) వాటి ఇంజిన్, మెకానికల్ భాగాలను కవర్ చేస్తుంది. ఎలక్ట్రిక్ బైక్ ల బీమా అయితే, వాటిలోని మోటారు, బ్యాటరీ ప్యాక్, అనుబంధ ఎలక్ట్రిక్ సర్క్యూట్ కు వర్తిస్తుంది.ప్రస్తుతం అనేక కంపెనీలు ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానంలో బైక్ ఇన్స్యూరెన్సులు అందజేస్తున్నాయి. వాటిని తీసుకునే ముందు బీమా కవరేజీపై అవగాహన పెంచుకోవాలి. ఈ కింద తెలిపిన అంశాలకు పూర్తి కవరేజీ ఉంటేనే మీకు లాభదాయకంగా ఉంటుంది.

**థర్డ్ పార్టీ కవరేజీ**

బీమా పాలసీలో థర్డ్ పార్టీ కవరేజీ తప్పనిసరిగా ఉండాలి. ఇది అన్ని వాహనాలకు ఎంతో అవసరం. మీ ఈవీ వల్ల థర్డ్ పార్టీ వ్యక్తులు, వాహనాలు, ఆస్తులకు జరిగిన నష్టాన్ని కవర్ చేస్తుంది.

**సమగ్ర కవరేజీ**

సమగ్ర కవరేజీ బీమా పాలసీలు మీ బైక్ కు పూర్తి రక్షణ కల్పిస్తాయి. ప్రమాదాలు, దొంగతనం, వైఫరీత్యాలు తదితర వాటి కారణంగా బైక్ కు కలిగే నష్టాలను భర్తీ చేస్తుంది. మీరు బైక్ నడుపుతూ ఎదుటి వారికి కలిగించే నష్టాన్ని కూడా భరిస్తుంది.ఎలక్ట్రిక్ వెహికల్స్ కు అందించే బీమా పాలసీలలో వివిధ యాడ్ ఆన్ కవరేజీలు ఉంటాయి. ఇవి మీ వాహనానికి మరింత రక్షణ కల్పించడానికి ఉపయోగపడతాయి. కాబట్టి పాలసీ తీసుకునేముందు యాడ్ ఆన్ కవరేజీలను పరిశీలించాలి. వాటిలో కొన్నింటిని ఇప్పుడు తెలుసుకుందాం.

**బ్యాటరీ రక్షణ**

ఎలక్ట్రిక్ వాహనంలో బ్యాటరీ అత్యంత ముఖ్యమైన భాగం. అలాగే దాని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి ఈ యాడ్ ఆన్ కవరేజీ ఉంటే బ్యాటరీ మరమ్మతు ఖర్చులను భర్తీ చేస్తుంది.

రోడ్డు పక్కన సాయం

కొన్నిసార్లు సాంకేతిక లోపం, మరమ్మతుల కారణంగా మీ వాహనం రోడ్డు పక్కన నిలిచిపోవచ్చు. ఈ యాడ్ ఆన్ ఫీచర్ ఉంటే టోయింగ్, ఫ్లాట్ టైర్ మార్పులు, ఆన్ సైట్ మైనర్ మరమ్మతులను కవర్ చేస్తుంది.

**జీరో డిప్రిసియేషన్**

ప్రమాదం తర్వాత భర్తీ చేయబడిన భాగాలకు తరుగుదలను పరిగణనలోకి తీసుకోకుండా, పూర్తి క్లెయిమ్ సెటిల్ మెంట్ పొందటానికి ఉపయోగపడుతుంది. ఈవీలోని ఖరీదైన భాగాలకు చాలా ఉపయోగంగా ఉంటుంది.

**గమనించాల్సిన అంశాలు**

ఎలక్ట్రిక్ వాహనాలకు బీమా తీసుకునేముందు ఈ కింద తెలిపిన అంశాలను తప్పకుండా గమనించాలి.

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, మే 03( నినాదం న్యూస్ ):** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్య మంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజేన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు.నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. . జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామన్నారు.

## కార్మిక సంఘాల బంద్... సంపూర్ణం



**మంచిర్యాల ప్రతినిధి, మే 3(నినాదం న్యూస్ ):** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా హిందూ ఐక్యవేదిక, చాంబర్ ఆఫ్ కామర్స్, కుల సంఘాలు, కార్మిక సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు ఇచ్చిన మంచిర్యాల కార్పొరేషన్ బంద్ శనివారం సంపూర్ణంగా, ప్రశాంతంగా జరిగింది. మంచిర్యాల హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన బందులో భాగంగా నిర్వహించిన బైక్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహాల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో పలువురు మృతి చెందడం అత్యంత బాధాకరం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులకు క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

- వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ప్రారంభం
- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్ ఏప్రిల్ 3(నినాదం న్యూస్):**
క్రీడలతో శారీరక అభివృద్ధి తోపాటు, మానసిక ప్రశాంతత ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అ న్నారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో సుల్తానాబా ద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏ ర్పాటుచేసిన వేసవి కోకో, వాలీబాల్ శిక్షణ శిబిరా లను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలకు పెద్దపీట వేస్తూ అధిక ప్రాధాన్యతనిస్తుందని అన్నా రు. సీఎం కప్పేట రాష్ట్రవ్యాప్తంగా పోటీల నిర్వ హించి యువతను ప్రోత్సహించింది అన్నారు. చ దువుతోపాటు క్రీడలను భాగంగా ఎంచుకోవాల న్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకొని క్రీడల్లో రాటుదేలాలని తెలిపా రు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు సుల్తానాబాద్ లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణించాలని సూచిం చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, నాయకులు గాజుల రాజ మల్లు సాయిరి మహేందర్, ముత్యాల రవీందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య గౌడ్, ఆమిరిశెట్టి తిరుపతి, దున్నపోతుల రాజయ్య, అమీరి శెట్టి రాజలింగం, అంతర్జాతీయ క్రీడాకారుడు కోకో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, వాలీబాల్ కోచ్ ప్రవీణ్ తదితరులున్నారు.

## 5న మెగా వైద్య శిబిరం

**మంథని మే 3( నినాదం న్యూస్):**



మంథని పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ కవర్ హాస్పటల్ సౌజన్యంతో మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఉదయం 7 గంటల నుండి ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని, ఈ సందర్భంగా బీపీ, షుగర్, ఈసీజీ, గుండె (టు డి ఎకో) వైద్య పరీక్షలు నిర్వహించి ప్రముఖ వైద్యులచే ఆరోగ్యపరమైన సలహాలు అందించడం జరుగుతున్నారు. మంథని పట్టణవాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చేతి పంపు మరమ్మతు చేయించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని మే 3( నినాదం న్యూస్):**



మంథని మండలం చల్లపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా చేతి పంపు చెడిపోయి మరమ్మత్తుకు నోచుకోకపోవడంతో గ్రామస్తులు మంచినీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో చల్లపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద గల చేతి పంపుకు మరమ్మత్తు చేయించాలని గ్రామస్తులు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ కు విన్నవించగా, స్పందించిన ఆయన తన సొంత ఖర్చులతో శనివారం మరమ్మత్తులు చేయించినారు. అసలే ఎండాకాలం కావడంతో గ్రామస్తులు మంచినీటికి ఇబ్బందులు పడుతున్న క్రమంలో సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ స్పందించి చేతి పంపుకు మరమ్మత్తులు చేయించడం పట్ల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్ సందర్శన వేళలో మార్పు

**పెద్దపల్లి, మే03(నినాదం న్యూస్):**



సమీకృత జిల్లా కలెక్టరేట్లో వివిధ సమస్యల పై ప్రజలు కలెక్టర్ ను నేరుగా కలిసే సందర్శిన వేళల్లో స్వల్ప మార్పు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు కార్యాలయ పని దినాలలో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తాను అందుబాటులో ఉంటానని, వివిధ సమస్యలు, పనులు ఉన్న సందర్శకులు, ఫిర్యాదుదారులు, ప్రజలు ఆ సమయంలో నేరుగా తనను కలవోచ్చని కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ కు వివిధ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలనుకునే వారు విజిటింగ్ సమయంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు రావాలని, మిగిలిన సమయాల్లో వచ్చి, వేచి ఉండి తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నీట్ పరీక్షకు బందోబస్తు

- పరీక్ష కేంద్ర్రాలను పరిశీలించిన సీపీ



**మంచిర్యాల ప్రతినిధి, మే 3 (నినాదం న్యూస్ ):** మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న నీట్ పరీక్ష కు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నామని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన 04 పరీక్ష కేంద్రాలు తెలంగాణ ఆదర్శ పాఠశాల రాజీవ్ నగర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, డిగ్రీ కాలేజ్ లోని పరీక్షా కేంద్రాలను మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారితో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. నీట్ పరీక్ష ను ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహించడం లో భాగంగా సెంటర్లను విజిట్ చేయడానికి రావడం జరిగిందని అన్నారు. నాలుగు సెంటర్లలో 1224 మంది స్టూడెంట్స్ ఉన్నారు వాళ్ళకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల చుట్టుపక్కల ఏరియాలలో 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకుండా చూస్తమని పేర్కొన్నారు. సెక్టార్ సూపర్డెంట్ తో మాట్లాడడం జరిగిందని తెలిపారు. లోపల ఉన్న అన్ని సిస్టమ్స్ ఇన్విజి లెటర్స్ అందరికీ కూడా ప్రత్యేకంగా ఇన్స్ట్రక్షన్స్ లను కమిటీ ద్వారా ఇస్తారని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బంది జాగ్రత్తగా బయట వారిని తనిఖీ చేసి లోపలికి పంపడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్త్ పటిష్టంగా ఏర్పాటు చేస్తామని సీపీ తెలిపారు. విద్యార్థులు సెంటర్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లొద్దని, విద్యార్థులకు తల్లితండ్రులు పరీక్ష కేంద్రాలకు అనుమతి సమయం కన్నా ముందుగా వచ్చి పోలీస్ వారికీ సహకరించగలరు అని సూచించారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఇన్స్పెక్టర్ పూరషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములపై కన్నేసిన భూ బకాసురులు

### చెన్నూరులో జోరుగా భూముల కబ్జా ప్రయత్నం



**చెన్నూర్ మే 3 (నినాదం న్యూస్):**
చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడంతోనే భూ బకాసురులు రాజ్యమేలుతున్నారు.. స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కఠినంగా వ్యవహరించకపోవడం, అందరితో సానుకూలంగా వ్యవహరించడంతో ఇదే అదనుగా భావించిన కొంతమంది నాయకులు గతంలో బి ఆర్ఎస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించి ఎన్నికల ముందే బాల్క సుమన్ ఓటమిని అంచనా వేసి పార్టీలు మారిన నాయకులు ప్రభుత్వ భూములను కబ్జా చేసుకుని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని పట్టణ ప్రజల విమర్శిస్తున్నారు. కొంతమంది నాయకులు పట్టణంలోని నడిబొడ్డున గల కుమ్మరి కుంట చెరువును కబ్జా చేసుకుని వెంచర్లు చేసి ప్లాట్లు అమ్ముకొని కోట్లు సంపాదించినారు. వెంచర్లలో నీళ్లు రావడంతో కొనుగోలు చేసిన వ్యక్తులు వెంచర్ యజమానులను నిలదీయగా కుంటకు సంబంధించిన మత్తడిని డిటోనేటర్లతో పేల్చివేయడంతో అస్సలు విషయం బయటకు పొక్కింది. మత్తడి పేల్చి వేయకపోతే కుమ్మరి కుంట కబ్జా భూముల వ్యవహారం ఆ బ్రహ్మ దేవుడికి కూడా తెలియక పోతుండేనని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ విషయంలో వెంచర్ యజమానులు జైలు శిక్ష కూడా అనుభవించారు. కిష్టంపేట గ్రామ పరిధిలో గల పట్టు పరిశ్రమ శాఖ కు సంబంధించిన భూములు కూడా కొంతమంది నాయకులు తమ ఆధీనంలో ఉంచుకుని రాజభోగాలు అనుభవిస్తున్నారని గ్రామ ప్రజలు ఆక్రోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా శివలింగాపూర్ పరిధిలో గల సింగరేణికి సంబంధించిన భూములు కూడా ఒక బడా నాయకుడు కబ్జా చేసుకుని కోట్లకు పరిగెడుతున్నాడు. ఈ నాయకుడు గతంలో బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేకు కుడి భుజం గా ఉంటూ అన్ని తానై వ్యవహరించాడు. ఇటీవల శివలింగాపూర్ గ్రామ పరిధిలోగల అటవీ శాఖకు సంబంధించిన భూములను కొంతమంది నాయకులు కబ్జా చేయడానికి పథకం వేసినారు. ఈ విషయం బయటకు పొక్కడంతో సదర్ నాయకులు యూటర్న్ తీసుకున్నట్లు తెలిసింది. పట్టణ అభివృద్ధిని ప్రజల సమస్యలను పట్టించుకోకుండా తమ స్వార్థం కోసం పార్టీలు మారుతూ అధికార పార్టీ నాయకులకు సలాములు కొడుతూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్న నాయకులపై స్థానిక ఎమ్మెల్యే సరియైన చర్యలు తీసుకోవడానికి కృషి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.ఈ భూ బకాసురులు సిండికేట్ గా ఏర్పడి ప్రజలను తప్పు తోవ పట్టిస్తూ వేరువేరు పార్టీలలో చేరి రాత్రి వేళలో ఒక ఫంక్షన్ హాల్ లో రహస్య సమావేశాలు ,మందు పార్టీలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ భూములను కబ్జా చేసే ప్లాన్లు వేస్తున్నారని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ నాయకులు రాబోయే ఎన్నికలలో కూడా తమ స్వార్థం కోసం ఏ పార్టీలో చేరుతారో కూడా ఎవరికి అందుపట్టిన విషయమని పట్టణ ప్రజలకు గుసగుసలాడుతున్నారు.

# సృజనాత్మకతను పెంపొందించుకోవాలి




**మంచిర్యాల ప్రతినిధి, మే 3 (నినాదం న్యూస్):** వేసవి సెలవులలో విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందిస్తూ పాఠ్య, పాఠ్యేతర అంశాలను అందిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి బాలికల వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మాథ్స్, డాన్స్, మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్ కోడింగ్, పెయింటింగ్ మొదలైన అంశాలలో శిక్షణ అందించేందుకు శిబిరం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. శారీరక, మానసిక ఎదుగుదలకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని, ఈ నెల 17వ తేదీ వరకు 15 రోజుల పాటు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ అందించడం జరుగుతుం దని తెలిపారు. ఒక బృందం, వ్యవస్థను సమర్థవం తంగా నడిపించే వ్యక్తి నాయకుడని, విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను అలవర్చుకో వాలని అన్నారు. క్రీడలు, ఇతర రంగాలలో జట్టులో ఉన్న సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేస్తేనే విజయం సాధించవచ్చని అన్నారు. ప్రతి రోజు కొత్త విషయాల ను నేర్చుకోవాలని, వేసవి శిక్షణ శిబిరాలలో విద్యార్థు లకు కొత్త విషయాలపై అవగాహన కల్పిం చడం జరుగుతుందని తెలిపారు. మనం నేర్చుకునే అంశా లను నిశితంగా పరిశీలిస్తే విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని, ప్రజా ప్రయోజనకరంగా వినూత్న ఆవిష్కరణలు రూపొందించేందుకు దోహద పడుతుందని అన్నారు. ఒక సమస్యను అనేక దారు లలో పరిష్కరించవచ్చని, చివరగా పూర్తి స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యమని అన్నారు. క్రీడలు, సంగీతం, చిత్రలేఖనం ఇతర రంగాలలో ప్రయత్నించడమే తొలి విజయమని, ఏకాగ్రత, ఇష్టంతో నేర్చుకుంటే నైపుణ్యత సాధించవచ్చు అని అన్నారు.

# కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి



**పెద్దపల్లి, మే03(నినాదం న్యూస్):**
కృత్రిమ మేధా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కృత్రిమ మేధ వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.కృత్రిమ మీద వినియోగిస్తూ ఆవుల ఆరోగ్య పరిరక్షణ అంశం పై తీసుకునే చర్యల గురించి నీర్ ఇంటరాక్టివ్ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని కమాన్ పూర్, రామగిరి, మంథని ,ముత్తారం మండలాల్లో ఉన్న ఆవుల ఆరోగ్య పరిరక్షణకు ప్రయోగాత్మకంగా కృత్రిమ మేధ ను వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 4 మండలాల్లో ఉన్న ఆవుల వివరాలు, వాటి యజమాన్య రైతుల వివరాలు సేకరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఆవులను పరిశీలించి కృత్రిమ మేధను వినియోగిస్తూ ఆవులకు వచ్చే గాలికుంట, లంగ్ ఇన్ఫెక్షన్ మొదలగు రోగాలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందజేయడం ద్వారా ఆవుల సంరక్షణకు బాటిల్ వేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, మీరు ఇంటరాక్టివ్ సంస్థ సీఈఓ జయశంకర్, అధికారులు పాల్గొన్నారు.

## మూడో రోజు దివాకరన్న పెరుగన్నం



**మంచిర్యాల ప్రతినిధి, మే 3(నినాదం న్యూస్ ):** వేసవిలో పేదల ఆకలి తీర్చడానికి దివాకర న్న పెరుగన్నం కార్యక్రమం ప్రారంభించామని నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు విజిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మూడవ రోజు దివాకరన్న పెరుగన్నం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## అన్నమాచార్య సంకీర్తన పోటీలో అభిరామ్‌కు మొదటి బహుమతి



**సుల్తానాబాద్, మే 03 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి అభిరామ్ కు రాష్ట్ర స్థాయి అన్నమయ్య సంకీర్తన పోటీలో ప్రథమ బ హుమతి పొందారు. శనివారం కరీంనగర్ సప్తగిరి కాలనీలోని కోదండ రామాల యంలో జరిగిన పోటీ లో జూనియర్ విభాగంలోమొదటి బహుమతి సా ధించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి చే తుల మీదుగా బహుమతి పొందారు. ఈ కార్య క్రమంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు బుర్ర మధుసూదన్ రెడ్డి స్వరమాధురి అధ్యక్షులు కేబి శర్మ గారు అనంత చారి రమేష్ రెడ్డి డాక్టర్ శ్రీలత భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు తోపాటు తది తరులు పాల్గొన్నారు.

## మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 03 (నినాదం న్యూస్):**
జిల్లాలోని మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురి అయినట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు, చిన్నపిల్లల రక్షణ కోసం షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీ టిజింగ్, ఫోక్సో, షీటీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ పై షీ టీం , భరోసా టీం మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారుల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఏదైనా హింసకు గురి అయినట్లయితే షీ టీం ని సంప్రదించాలని తెలిపారు. చిన్న పిల్లలు, మహిళల రక్షణ విషయంలో పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా మహిళలు ,పిల్లలు హరాస్మెంట్ గురి అయినట్లు గమనిస్తే, పోలీసులను నేరుగా సంప్రదించలేని వారు షీ టీం ని సంప్రదించాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు షి టీమ్ లు పనిచేస్తున్నాయని, అసిఫాబాద్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670564, కాగజ్నగర్ డివిజన్ షీ టీం నెంబర్ 8712670565 లేదా డయల్ 100కు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

# రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల వెల్లువ

- అర్హుల ఎంపికకు దరఖాస్తుల వడపోత
- కమిటీల పర్యవేక్షణలోనే ఎంపిక ప్రక్రియ
- జిల్లాలో మొత్తం దరఖాస్తులు 39.921
- అదృష్టం ఎవరికో... నిరీక్షణలో యువత




**కోదాడ (నినాదం) :**
నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద రూ.50 వేల నుంచి రూ.4లక్షల వరకు రుణసాయం అందించనుంది. ఇందుకు యూనిట్ ఆధారంగా ధర నిర్ణయించారు. సొంతంగా వ్యాపారం చేసుకునేలా ఎయిర్ కూలర్లు, బేకరీలు, స్టీల్ సామగ్రి, బట్టలు, గాజుల దుకాణం, ఎలక్ట్రిక్ దుకాణం, మగ్గం టైలరింగ్, చెప్పుల షాపు, జ్యూస్ షాపు, కిరాణా, టెంట్ హౌజ్, పేపర్ ప్లేట్ల తయారీ, మెడికల్ అండ్ జనరల్ స్టోర్, చీరలు, సెల్‌ఫోన్, టీవీల రిపేరింగ్, చికెన్ సెంటర్, క్రీ పాయింట్, కూరగాయల షాపు ఇలా దాదాపు 75 రకాల యూనిట్లకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. అలాగే వీటితో పాటు వ్యవసాయ రంగంలో ఎడ్ల బండ్లు, వేరుసెనగ యంత్రం, ఆయిల్ ఇంజిన్, ఎయిర్ కంప్రెషర్, పంప్ సెట్ ఇలా 8 రకాలను యూనిట్‌గా చేర్చింది. పశు పోషణలో గేదెలు, ఆవులు, కోడిగుడ్ల వ్యాపారం, మేకలు, ఫౌల్ట్రీ వంటి 9 రకాల యూనిట్లు కేటాయించారు. వీటన్నింటిలో ఏదైనా ఒక రకమైన వ్యాపారాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీల రుణాలు వర్తింపజేశారు. ఇందులో జిల్లావ్యాప్తంగా అన్ని వర్గాలు కలిపి 39,921 వేలకు పైగా నిరుద్యోగులు ఈ ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకున్నారు. ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకానికి జిల్లాలో భారీ స్పందన వచ్చింది. నిరుద్యోగులు ఆన్లైన్లో భారీగా దరఖాస్తు చేసుకున్నారు.

### అర్హుల ఎంపికకు దరఖాస్తుల వడపోత..

రాజీవ్ యువ వికాసం పథకం మంజూరుకు దరఖాస్తులు చేసుకున్న వారిలో జిల్లాలో లబ్ధిదారుల ఎంపికకు అధికారులు దరఖాస్తుల వడబోత కార్యక్రమాన్ని అధికారులు వేగవంతం చేశారు. ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు అర్హుల జాబితాను తయారుచేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో మండల, జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. తొలుత ఆన్లైన్?లో చేసుకున్న దరఖాస్తులను వార్డులు, గ్రామాల వారీగా విభజించారు. ఆ దరఖాస్తులను సంబంధిత అధికారుల పర్యవేక్షణలో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి అర్హులను ఎంపిక చేయాల్సిందిగా జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు సంబంధించి ఉద్యోగులు వార్డుల్లో, గ్రామాల్లో పర్యటిస్తూ దరఖాస్తు దారులకు ఫోన్లు చేసి వర్జినల్ సర్టిఫికెట్ ను పరిశీలిస్తున్నారు.

### కమిటీల పర్యవేక్షణలోనే దరఖాస్తుల ఎంపిక..

మండల, పట్టణ స్థాయిలో పురపాలక కమిషనర్, ఎంపీడీవో కన్వీనర్గా మండల ప్రత్యేక అధికారి, సంబంధిత కార్పొరేషన్కు చెందిన ఒక అధికారి, డీఆర్డీవో నుంచి ఒకరిని, బ్యాంక్ మేనేజర్, సభ్యులుగా నియమించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ కన్వీనర్గా ఎనిమిది మంది వివిధ శాఖల అధికారులతో పాటు బ్యాంక్ అధికారి సభ్యులుగా ఉంటారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తులను పరిశీలిస్తారు. దరఖాస్తుదారుల్లో గతంలో ఐదు సంవత్సరాలుగా కార్పొరేషన్ల నుంచి రుణాలు పొందారా? ఆ కుటుంబంలో గవర్నమెంట్ ఉద్యోగులు ఉన్నారా? వారి ఆర్థిక స్థితిని పరిశీలించి మండల కమిటీకి ఇస్తారు. అక్కడి నుంచి జిల్లా కమిటీకి పంపిస్తారు. లబ్ధిదారుడు ఎంచుకున్న యూనిట్లను అనుసరించి రాయితీలు అందనున్నాయి. రూ.50,000 నుంచి రూ.4,00,000 లక్షల వరకు రుణాలను అంది స్తుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందని, కమిటీల పర్యవేక్షణలోనే పారదర్శకంగా లబ్ధిదారులఎంపిక చేపట్టనున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు.

### జిల్లాలో మొత్తం దరఖాస్తులు: 39,921..

జిల్లాలోని వివిధ మండలాలు, పట్టణాలు వారీగా ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనారిటీ, క్రిస్టియన్ కార్పొరేషన్లకు 39,921 దరఖాస్తులు వచ్చాయి.ఇందులో ఎస్సి కార్పొరేషన్ కు 11,151 దరఖాస్తులు రాగా ఎస్టీ కార్పొరేషన్‌కు 5,666, బిసి కార్పొరేషన్ కు 19,758, ఈబిసి కు 1,173, మైనార్టీ కార్పొరేషన్ కు 2,118, క్రిస్టియన్ ల నుంచి 55 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం గా 39,921 దరఖాస్తులు రావడం జరిగింది. కాగా సూర్యాపేట అర్బన్ నుండి 4,066 దరఖాస్తులు వచ్చాయి.ఇందులో ఎస్సి 889, ఎస్టీ 291, బిసి 2277, ఈబిసి 156, మైనార్టీ 449, క్రిస్టియన్ 4 దరఖాస్తులు వచ్చాయి.

### అదృష్టం ఎవరికో...

రాజీవ్ యువ వికాసం పథకానికి భారీగా దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో అదృష్టం ఎవరిని వరిస్తుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యువతతో పాటు పలువురు రైతులు మండల కేంద్రాలతో పాటు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవాకేంద్రాల్లో కూడా దరఖాస్తులు సమర్పించారు. మున్సిపల్, మండల కమిటీలు దరఖాస్తులను పరిశీలించి జిల్లా కమిటీకి సమర్పించనున్నారు. జిల్లా కమిటీలోని సభ్యులు జాబితాను మే నెల చివరి వరకు పరిశీలించి జూన్ రెండో తేదీన అర్హులకు రుణాలు మంజూరు చేయనున్నారు.



# నిబంధలు పాటించని డీ-అడిక్షన్, రిహాబిలిటేషన్ సెంటర్స్

- సెంటర్ సీజ్, నిర్వాహకుడిపై క్రిమినల్ కేసు నమోదు
- నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు
- మేడ్చల్ జిల్లా వైద్య అధికారి డాక్టర్ ఉమాగౌరీ

**మేడ్చల్ మల్కాజిగిరి, మే 3, (నినాదం న్యూస్) :**
నల్గొండ జిల్లాకు చెందిన 33 సంవత్సరాల పాండు నాయక్ అనే రోగి మరణించిన సంఘటన నేపథ్యంలో వచ్చిన వార్తల ఆధారంగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. ఉమా గౌరి, జిల్లా మహిళా అభివృద్ధి బాలల సంక్షేమ శాఖలకు చెందిన అధికారుల బృందం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని పర్వతాపూర్, మేడిపల్లి (విఎం), మల్లికార్జున నగర్‌లోని డోర్ నం. 1-83 వద్ద ఉన్న శ్రద్ధా డీ-అడిక్షన్ సెంటర్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను తనిఖీ చేసింది. ఈ కేంద్రాన్ని అనుమతులు లేకుండా మధు కుమార్ కొర్లపాటి నిర్వహిస్తున్నట్లు తేలింది. ఇతనికి ఎటువంటి వైద్య అర్హతలు లేవని తనిఖీలో ఈ కేంద్రం అవసరమైన అనుమతులు లేకుండా నడుస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. తనిఖీ సమయంలో కేంద్రంలో మొత్తం 17 మంది రోగులకు అనధికార వ్యక్తులచే చికిత్స జరుగుతున్నట్లు గుర్తించారు. వెంటనే వారి తల్లిదండ్రులు/సంరక్షకులను సంప్రదించి, రోగులను వారికి అప్పగించారు. అందులో ఇద్దరిని వారి కుటుంబ సభ్యుల సమ్మతితో ఇతర అనుమతిప్రాప్త కేంద్రాలకు తరలించారు. అర్హత కలిగిన వైద్యులు ఉన్నారని తప్పుడు ప్రచారం చేస్తూ, వ్యసనం, మానసిక ఆరోగ్య సమస్యలు లేదా శారీరక గాయాల నుండి కోలుకోవడానికి పేషెంట్లకు మందులు, ఇంజెక్షన్లు ఇవ్వడం ద్వారా బెడ్‌లతో కూడిన సౌకర్యంలో చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. ఇది అనధికారికంగా క్లినిక్ ఆసుపత్రిగా నడుస్తోంది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ రూల్స్, 2013లోని రూల్ 8(2)(9) (G.O.M.S. నం.129, తేదీ 08.08.2013) క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టంలోని సెక్షన్లు 9, 11, 12(2) ఉల్లంఘించి, రిజిస్ట్రేషన్ లేకుండా డీ-అడిక్షన్ సెంటర్ నడపడం, అర్హత కలిగిన వైద్య నిపుణులు లేకపోవడం, అలాగే శిక్షణ పొందిన డాక్టర్లు లేదా నర్సింగ్/పారామెడికల్ సిబ్బంది లేకుండానే ఈ కేంద్రం నిర్వహించడం జరిగింది. పై వాస్తవాల ఆధారంగా, అనధికార చట్టవిరుద్ధ వైద్య పద్ధతుల వల్ల ప్రజా ఆరోగ్యానికి ముప్పు వాటిల్లకుండా ఉండేందుకు, శ్రద్ధా డీ-అడిక్షన్ సెంటర్ & రిహాబిలిటేషన్ సెంటర్‌ను, మధు కుమార్ కొర్లపాటి నిర్వహణలో ఉన్న ప్రాంగణాన్ని తక్షణమే సీజ్ చేయడం జరిగింది. ప్రజలు ఇలాంటి అనధికారిక కేంద్రాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అర్హత కలిగిన వైద్యులు మరియు రిజిస్టర్డ్ సంస్థలను మాత్రమే ఆశ్రయించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (కీసర డివిజన్) డాక్టర్ సత్యవతి, జిల్లా మహిళా అభివృద్ధి బాలల సంక్షేమ శాఖ సీడీపిఓ స్వాతి, సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యవర్ధనికి గణితంలో పీహెచ్‌డీ



**జిన్నారం/పటాన్ చెరు, మే 03 (నినాదం న్యూస్)**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎ.సూర్యవర్ధని డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'పారాడిస్ట్రిబ్యూటివ్ లాటికాయిడ్స్' అనే అంశంపై అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని ఆమె సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె. రామకోటేశ్వరరావు, సహ మార్గదర్శి వీఐటీ ఏపీ వర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రవికుమార్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ సూర్యవర్ధని పరిశోధన లాటిస్ సిద్ధాంతం యొక్క లోతులను అన్వేషించడంతో పాటు గణితం, కంప్యూటర్ సైన్స్, లాజిక్, ఇంజనీరింగులో సుదూర అనువర్తనాలు కలిగినదని తెలిపారు. ఆమె అధ్యయనం డిస్ట్రిబ్యూటివ్ లాటిస్లు, బిర్కాఫ్ వ్యవస్థలను సాధారణీకరించే ఒక నూతన బీజగణిత నిర్మాణాన్ని పరిచయం చేస్తుందన్నారు. గణిత క్రమం, సోపాన క్రమం, ఆప్టిమైజేషన్ నమూనాలను బాగా అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా, ఆమె బిర్కాఫ్ సిద్ధాంతాన్ని ఉపయోగించి అసోసియేటివ్ పారాడిస్ట్రిబ్యూటివ్ లాటికాయిడ్ల కోసం సబ్ డైరెక్ట్ ప్రాతినిధ్య సిద్ధాంతంతో పాటు సంక్లిష్టమైన గణిత విశ్లేషణ కోసం సరళీకృత విధానాలను అందించిందని వివరించారు. డాక్టర్ సూర్యవర్ధని సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పరిశోధనా నైపుణ్యాన్ని పెంపొందించడానికి, అధునాతన విద్యా కార్యకలాపాల ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి గీతం కట్టుబడి ఉందన్నారు.

NINADAM CINEMA



# చిరు సరసన నయనతార

### అనిల్ రావిపూడి చిత్రం కోసం ప్రయత్నాలు


చిరంజీవి, అనిల్ రావిపూడి కలయికలో వస్తున్న చిత్రంపై అనేకానేక ఊహాగానాలు వస్తున్నాయి. ఇందులో చిరుకు సరసన నయనతారను తీసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో చిత్రబృందం పడింది. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు- ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను తీసుకునేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు- జరిగితే ఇది చిరు - నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.





# మరోమారు జోడీ కట్టబోతున్న రష్మిక, విజయ్

ఆన్‌స్క్రీన్‌పై కొన్ని జోడీలకు ప్రత్యేకమైన ఫ్యాన్స్ ఉంటారు. అలాంటి ఓ జోడీనే విజయ్ దేవరకొండ- రష్మికలదని చెప్పవచ్చు. వీరిద్దరూ కలిసి వెండితెరపై రెండుసార్లు సందడి చేశారు. వీరిద్దరూ కలిసి 'గీత గోవిందం'లో నటించి మంచి ఆన్‌స్క్రీన్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. దీని తర్వాత 'డియర్ కామ్రేడ్'తో అలరించారు. ఈ చిత్రం కమర్షియల్‌గా హిట్ కాకపోయినప్పటికీ యూత్‌కు బాగా కనెక్ట్ అయింది. కెరీర్‌లో ఎన్ని సినిమాలు చేసినా ఈ చిత్రం వారికెంతో ప్రత్యేకమని గతంలో విజయ్, రష్మిక ఇద్దరూ వెల్లడించారు.ఇప్పుడు ఈ జోడీ మరోసారి ప్రేక్షకులను పలకరించనున్నట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.



తాజాగా మైత్రీ మూవీస్ పెట్టిన ఓ పోస్ట్‌కు రష్మిక రిప్లై ఇవ్వడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'కింగ్‌డమ్'తో బిజీగా ఉన్నారు. దీనితో పాటు ఆయన మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో రూపొందనున్న ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్ వచ్చే నెల నుంచి హైదరాబాద్‌లో చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇప్పుడీ చిత్రంలో విజయ్ సరసన రష్మిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై నిర్మాణసంస్థ ఓ పోస్ట్ పెట్టింది. వేచి చూద్దాం అని అర్థం వచ్చేలా ఉంది. దీనికి రష్మిక ఒకే..' అంటూ నవ్వుతున్న ఎమోజీలను పోస్ట్ చేశారు. దీంతో వీరిద్దరి జోడీ ఖరారైందని అభిమానులు భావిస్తున్నారు. ఇదే నిజమైతే ముచ్చటగా మూడోసారి ఈ జోడీని చూడొచ్చని సంబరపడుతున్నారు.

# ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభం

### నాని లేకుండానే చిన్ననాటి ఘటనలపై షూట్



నాని హీరోగా నటించిన హిట్ థర్డ్ కేస్ అద్భుతమైన వసూళ్లు సాధిస్తూ దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. మొదటి రోజు 43 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం, రెండో రోజు 29 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ సంగతి పక్కన పెడితే, ది ప్యారడైజ్ షూటింగ్ ప్రారంభమైంది. అయితే, ఇంకా హిట్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉండడంతో నాని షూట్‌లో పాల్గొనడం లేదు. ఈ నేపథ్యంలోనే నాని చిన్ననాటి ఎపిసోడ్ షూట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నాని అమెరికా ప్రమోషన్స్ కోసం వెళ్లారు. ఆయన అమెరికా నుంచి తిరిగి వచ్చి కొంత రెస్ట్ తీసుకోబోతున్నాడు. ఆ తర్వాత నాని కూడా ఈ షూట్‌లో జాయిన్ కాబోతున్నాడని, 18 నుంచి జరగబోయే షూట్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ముందుగా టాకీ పార్ట్ కొంత షూట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం మీద భారీ అంచనాలు ఉన్నాయి. రిలీజ్ చేసిన గ్లింప్స్‌తోనే ఒక్కసారిగా ఈ సినిమా మీద అన్ని వర్గాల్లో చర్చ మొదలైంది. సికిందరాబాద్ ప్యారడైజ్ ప్రాంతం నేపథ్యంలో ఈ కథ సాగుతున్నట్లు- ప్రచారం జరుగుతోంది. ఒక రకంగా రియల్ ఇన్సిడెంట్స్‌ని బేస్ చేసుకుని కథ రాసుకున్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది, కానీ దీనికి సంబంధించిన అధికారిక క్లారిటీ- ఇంకా లేదు. ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను సహనిర్మాణం చేసేందుకు సరిగమ సంస్థ కూడా రంగంలోకి దిగినట్లు చెబుతున్నారు.

# శ్రీలీలకు మరో లక్కీ ఛాన్స్



ఒక్కప్పుడు ఐటమ్ సాంగ్స్ కోసం సెపరేట్ గా కొంత మంది హాట్ బ్యూటీలు ఉండే వారు. లేదంటే సెపరేట్‌గా కొంత మోడల్స్ అని ఐటెం గర్ల్స్ అని విదేశాల నుంచి తెల్ల తోలు బ్యూటీలని దింపే వారు. ఎందుకంటే హీరోయిన్‌లు ఇలాంటి పాటలు చేయడానికి నిరకరించేవారు. కానీ ప్రజంట్ స్టార్ హీరోయిన్స్ మాత్రం ఐటెం సాంగ్స్ చేసేందుకు ఏ మాత్రం వెనకాడడం లేదు. క్రేజ్‌కి క్రేజ్, రెమ్యునరేషన్‌కి రెమ్యునరేషన్ వస్తుండడంతో అసలు వదులుకోవడం లేదు. ఇందులో భాగంగా తాజాగా టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల.. మరో స్టార్ హీరోతో ఐటెం సాంగ్ చేసే ఛాన్స్ దక్కిందట. మెగా హీరో రామ్ చరణ్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్లు సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్ గా నటిస్తుండగా, ఇందులో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఇందులో ఓ మాస్ స్పెషల్ సాంగ్ ప్లాన్ చేస్తున్నాడట బుచ్చిబాబు. దీని కోసం రామ్ చరణ్ సరసన శ్రీ లీల స్టెప్పులు చేయబోతోందట. ఈ ఫుల్ ఎనర్జిటిక్ మాస్ సాంగ్‌తో థియేటర్ దద్దరిల్లేలా చేయనుందట శ్రీలీల. ఈ వార్తల్లో ఎంత వరకు నిజం ఉందో తేలినప్పటికీ ప్రజంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

# చిక్కుల్లో గాయకుడు సోనూ నిగమ్



ప్రముఖ గాయకుడు సోనూ నిగమ్ (చిక్కుల్లో పడ్డారు. ఇటీవల బెంగుళూర్‌లో జరిగిన ఓ ప్రదర్శనలో పలహల్గామ్ ఘటనపై అనుచితంగా నోరు పారేసుకున్నాడు. దీంతో ఇప్పుడు అతనిపై అంతా మండిపడుతున్నారు. అక్కడ ఓ అభిమాని తనతో దురుసుగా ప్రవర్తించాడని ఆయన వెల్లడించారు. సోనూ నిగమ్ వేదికపై పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు. దీంతో సహనం కోల్పోయిన సోనూ పాటలు పాడడం ఆపేసి కన్నడ ప్రేక్షకులను ఉద్దేశించి మాట్లాడారు. పహల్గాం విషాదాన్ని ప్రస్తావించారు. 'పహల్గాంలో ఏం జరిగిందో దానికి ఇదే కారణం. కచ్చితంగా ఇదే.. ఇప్పుడు మీరు ఏం చేశారో అలాంటి కారణంగా ఆ దాడి జరిగింది. డిమాండ్ చేసే ముందు కనీసం మీ ముందు ఎవరున్నారో చూడండి' అని ఘాటుగా స్పందించారు. సోనూ భాషను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినప్పటికీ కొందరి మనోభావాలు దెబ్బతిన్నాయి. దీంతో ఆయన భాషా విద్వేషాన్ని రెచ్చగొట్టారని కన్నడ ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సింగర్‌పై కొంతమంది ఆడియన్స్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741